జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం 15 ఆగస్టు 2026 | సంపుటి: 19 | సంచిక: 161 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , శ్రావణ మాసము , తిథి: తదియ - 17:30:46 వరకు నక్షత్రంఉత్తరఫల్గుణి - 27:26:18 వరకు కరణంతైతిల - 06:04:51 వరకు, గర - 17:30:46 వరకు పక్షంశుక్ల యోగంశివ - 07:08:55 వరకు, సిద్ధ - 29:21:11 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## జనగణన-2027'పై కేంద్ర హోంశాఖ కీలక నోటిఫికేషన్

### 40 ప్రశ్నలతో కూడిన జాబితాను నోటిపై చేసిన కేంద్రం

న్యూఢిల్లీ,ఆగస్టు 14(ప్రజాజ్యోతి): దేశవ్యాప్తంగా చేపట్టనున్న 'జనగణన-2027'పై కేంద్ర హోంశాఖ కీలక నోటిఫికేషన్ విడుదల చేసింది. స్వాతంత్ర్యం అనంతరం తొలిసారిగా సమగ్ర కుల గణన చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది.

మిగతా 2లో..

## టీడీఆర్ జారీ, వినియోగ నిబంధనల్లో మార్పులు

### ప్రభుత్వం కీలక నిర్ణయం.. ఉత్తర్వులు జారీ

హైదరాబాద్,ఆగస్ట్14(ప్రజాజ్యోతి): ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్స్ టిడిఆర్‌పై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. టీడీఆర్ జారీ, వినియోగ నిబంధనల్లో మార్పులు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జివో 218 ద్వారా తెలంగాణ బిల్డింగ్ రూల్స్-2012లో సవరణలు

మిగతా 2లో..

# ఇన్వెస్ట్ తెలంగాణ

## ఇన్వెస్ట్ తెలంగాణ' థీమ్‌తో సమ్మిట్‌కు ప్లాన్

### డిసెంబర్‌లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

- క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు భూకేటాయింపులు
- ఘనంగా నేటి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం
- క్యూర్ పరిధిలో ఆటోలను ఇవిలుగా మార్చేందుకు పథకం
- స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి ఐటిఐలు, పాలిటెక్నిక్‌లు
- ఏడు రకాల సన్నాల సాగుకు ప్రోత్సాహం.. ప్రచారం
- తెలంగాణ కేబినేట్ కీలక నిర్ణయాలకు ఆమోదం



తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0 నిర్వహణకు రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. డిసెంబర్ 7,8,9 తేదీల్లో ఈ సదస్సు నిర్వహించనున్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి అధ్వర్యంలో సబ్ కమిటీతో పాటు సదస్సు నిర్వహణకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసింది. గత ఏడాది తెలంగాణ రైజింగ్ -2047 విజన్ ఆవిష్కరించినట్లే ఈసారీ ఇన్వెస్ట్ థీమ్‌తో తెలంగాణ సదస్సు నిర్వహణను మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా ఫ్యూచర్ సిటీ ప్లాన్‌ను ఆవిష్కరించింది. ప్రధానంగా మన రాష్ట్రంలో డిఫెన్స్, ఏరో స్పేస్, ఫార్మా రంగాల్లో పరిశ్రమలు, పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాలను ప్రపంచానికి చాటిచెప్పేలా ఈసారి సదస్సు జరుగుతుందని మంత్రులు వివరించారు.

హైదరాబాద్,ఆగస్ట్14(ప్రజాజ్యోతి): రాష్ట్రానికి భారీగా పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0' నిర్వహణకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాబోయే డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ఈ ప్రతిష్టాత్మక సమ్మిట్‌ను గతేడాది కంటే మరింత ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈసారి ప్రత్యేకంగా 'ఇన్వెస్ట్ తెలంగాణ' అనే థీమ్‌తో ఈ సమ్మిట్‌ను ప్లాన్ చేస్తున్నారు. అంతేకాకుండా, తెలంగాణలో ఇప్పటివరకు స్టార్టప్‌లు సాధించిన విజయాలు, సాధించిన పురోగతిని ప్రపంచానికి చాటిచెప్పేలా సమ్మిట్ ప్రాంగణంలో ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేయాలని మంత్రివర్గం తీర్మానించింది. తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ముగిసింది. ఈ కేబినెట్ భేటీలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించి పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపారు.

మిగతా 2 లో..

## రాజ్యాంగాన్ని గౌరవించుకోవాలి

- వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు సాగాలి
- జాతిని ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం



న్యూఢిల్లీ,ఆగస్ట్14(ప్రజాజ్యోతి): భారత రాజ్యాంగాన్ని మనం గౌరవించాలని, వికసిత్ భారత్ లక్ష్యంగా అందరూ పని చేయాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సందేశమిచ్చారు. అభివృద్ధి ఫలాలు దేశంలోని ప్రతి ఒక్కరికీ అందాలని ఆమె ఆకాంక్షించారు. అంతేకాదు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను మనం గుర్తుంచుకోవాలని రాష్ట్రపతి తన సందేశంలో పేర్కొన్నారు. తెల్లారితే ఎనభయో స్వాతంత్య దినోత్సవ వేడుకలతో యవాత్ భారతావని పులకించనుంది. ఈ చరిత్రాత్మక రోజును పునస్కరించుకొని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతినుద్దేశించి ప్రసంగించారు. రాజ్యాంగాన్ని గౌరవించాలని సూచించిన ఆమె.. న్యాయ వ్యవస్థను, చట్టసభలను మనం గౌరవించాలని ప్రజలకు సందేశమిచ్చారు. తాజాగా లోక్‌సభ్‌లో

మిగతా 12 లో..

## చదువుతోనే ఆత్మగౌరవం, గుర్తింపు

- విద్యా వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన
- నర్సరీ నుంచి బ్రేక్‌ఫాస్ట్‌తో పాటు అన్ని సదుపాయాలు
- కులరహితంగా అందరికీ ఒకే విద్యకోసం కృషి
- గత ప్రభుత్వం కుల విద్యల పేరుతో విద్యకు దూరం చేసింది
- పూలే దంపతుల విగ్రహావిష్కరణ సభలో సీఎం రేవంత్



హైదరాబాద్,ఆగస్ట్14(ప్రజాజ్యోతి): చదువుతోనే ఆత్మగౌరవం, గుర్తింపు లభిస్తాయని, విద్య ఒక్కటే తలరాతలను మార్చే మార్గమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. 150 ఏళ్ల క్రితమే జ్యోతిబా ఫూలే చదువే ఏకైక మార్గమని చాటిచెప్పారని, తాను చదువుకోవడంతో పాటు తన సతీమణి సావిత్రిబాయి ఫూలేను చదివించి ఆదర్శంగా నిలిచారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. శుక్రవారం నెక్లెస్ రోడ్డులో మహాత్మా జ్యోతిబా ఫూలే, సావిత్రిబాయి ఫూలే దంపతుల విగ్రహాలను సీఎం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఒకవైపు

మిగతా 2 లో..

## ఎర్రకోట వద్ద బాంబు పేలుళ్ల హెచ్చరికలు

### అప్రమత్తం అయిన భద్రతా బలగాలు

న్యూఢిల్లీ,ఆగస్ట్14(ప్రజాజ్యోతి): దేశ రాజధాని రేపటి స్వాతంత్య దినోత్సవ వేడుకలకు సిద్ధమవుతోన్న వేళ, ఢిల్లీలో తీవ్ర కలకలం రేగింది. ఢిల్లీ హైకోర్టుకు వచ్చిన ఒక బెదిరింపు ఈ-మెయిల్ భద్రతా దళాలను, పోలీసులను ఉలిక్కిపడేలా చేసింది. ఎర్రకోట వద్ద ప్రధాని నరేంద్ర మోదీ జాతిని ఉద్దేశించి

మిగతా 12 లో..



### నిరసన తెలిపే హక్కు


## విద్యార్థులకు ఉంది

### నల్సార్ ఘటనపై బిసిఐ జోక్యం సరికాదు

### సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్

న్యూఢిల్లీ,ఆగస్ట్14(ప్రజాజ్యోతి): నిరసన తెలిపే హక్కు విద్యార్థులకు ఉందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. నల్సార్ నుంచి 2026లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన విద్యార్థులపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని

మిగతా 12 లో..




## ఇకనుంచి స్మార్ట్ రేషన్ కార్డులు

### ట్యాంపరింగ్‌కు అవకాశం లేకుండా ఏర్పాటు

### నేడు సంగారెడ్డిలో సీఎం చేతుల మీదుగా విడుదల



సంగారెడ్డి,ఆగస్ట్14(ప్రజాజ్యోతి): ప్రజా పంపిణీ వ్యవస్థ మరింత స్మార్ట్‌గా మారు తోంది. తెలంగాణ ఆవిర్భావం తర్వాత రేషన్ కార్డులను పంపిణీ చేస్తామంటూ ఊరిస్తూ వచ్చారు. సంగారెడ్డిలో శనివారం పంద్రాగస్ట్ పురస్కరించుకుని సిఎం రేవంత్ రెడ్డి స్మార్ట్ కార్డును పంపిణీ చేయనున్నారు. అదేరోజు రాష్ట్రవ్యాప్తంగా మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు కార్డులు అందచేయనున్నారు. సంగారెడ్డిలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నారు. స్తాని కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి దగ్గరుండి ఏర్పాట్లు పరిశీలించారు.

మిగతా 12 లో..

## యాదగిరిగుట్టలో నిత్యాన్నదానం

### 26 అంశాలకు పాలకమండలి ఆమోదం

యాదగిరిగుట్ట,ఆగస్ట్14(ప్రజాజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యాలే లక్ష్యంగా పాలక మండలి పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. మొత్తం 26 అంశాలకు ఆమోదం తెలిపింది. కొండపై దీక్షాపరుల, నిత్యకల్యాణ మండపాల ఏర్పాటు, మెట్ల మార్గంలో షెడ్లు, వేద పాఠశాల, గోశాల, రాయగిరి వద్ద భారీ కమాన్ నిర్మాణాలు చేపట్టాలని నిర్ణయించింది.

మిగతా 12 లో..

## సీఎం రేవంత్ రెడ్డి భూ కుంభకోణం

### సోదరుడి కంపెనీకి ఐదెకరాలు కేటాయింపు

### లోకాయుక్తలో బిఆర్ఎస్ నేతల ఫిర్యాదు



హైదరాబాద్,ఆగస్ట్14(ప్రజాజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబ భూ కుంభకోణం పై బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు లోకాయుక్తకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ , ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ఎమ్మెల్యే ముఠాగోపాల్ , ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ , ఎమ్మెల్సీ కోటి రెడ్డి ,

మిగతా 12 లో..

## నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలకు అన్యాయం

- అదే విషయం చెప్పాను తప్ప ఎవ్వరినీ నొప్పించలే
- మరోమారు స్పష్టం చేసిన ఎమ్మెల్యే రాజగోపాల్
- కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలు సరికాదు
- ఎవ్వరైనా పార్టీ వేదికల్లో మాత్రమే చెప్పాలి
- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ వెల్లడి

2 లో






# సంపాదకీయం

## దేశవిభజన ఒక చీకటి అధ్యాయం!

స్వాతంత్ర్యం తెచ్చామని కాంగ్రెస్ నేతలు ఇప్పటికీ చంకలు గుద్దుకుంటుంటారు. స్వాతంత్ర్య పోరాటంలో తామే పాల్గొన్నామన్న భావన వ్యాప్తి చేయడం ద్వారా రాజకీయ లబ్ధి పొందాలనుకుంటారు. నిజానికి ఎందరో మహానుభావులు ఉద్యమించారు. లక్షల మంది అసువులు బాసారు. అన్నింటికి మించి కాంగ్రెస్ చేసిన దుర్మార్గం కారణంగా దేశం రెండు ముక్కలయ్యింది. లక్షలాది మంది శవాల మీద జెండా ఎగరేశారు. ఓ రకంగా ఆగస్ట్ 14 , 1947 కాళరాత్రి అని చెప్పకతప్పదు. 1947 ఆగస్టు 14 ఉదయం. ఒకవైపు కరాచీలో పాక్ అనే కొత్త దేశం పురుడుపోసుకుంటోందన్న సంబరాలు, మరోవైపు ఢిల్లీలో దశాబ్దాల పారతంత్రం వీడి స్వాతంత్ర్యపు వెలుగులు విరజిమ్మబోతున్నాయన్న సంబరం..కానీ, పంజాబ్, బెంగాల్‌లలోని లక్షలాది ఇళ్లలో మాత్రం హర్షాతిరేకాలు లేవు.. కేవలం కంటిమీద కునుకు లేని భయం, గుండెల్ని పిండేసే అనిశ్చితి మాత్రమే అక్కడి ప్రజల్లో కనిపించింది. దానికి కారణం తెల్లారితే తమ ఊరు, తమ ఇల్లు ఏ దేశంలో ఉంటాయో అక్కడ ఎవరికీ తెలియని దుర్భరమైన పరిస్థితి. సరిహద్దులను నిర్ణయించే బాధ్యతను బ్రిటీష్ న్యాయవాది జాన్ రెడ్‌క్లిఫ్‌కు అప్పగించినప్పటికీ, ఆయన గీసిన ఆ వినాశకరమైన గీత ఆగస్టు 14న బయటకు రాలేదు. ఆ తుది నిర్ణయాన్ని ఆగస్టు 17 వరకు దాచిపెట్టారు. అంటే అర్ధరాత్రి రెండు దేశాలు స్వతంత్రంగా మారినప్పటికీ, వేలాది కుటుంబాలకు తమ సొంత ఇల్లు భారత్‌లో ఉందో, పాకిస్థాన్‌లో ఉందో తెలియని ఒక విచిత్రమైన, విషాదకరమైన పరిస్థితిలో7 ఉండిపోయారు. విభజన ప్రకటన ఇరు ప్రాంతాల ప్రజల్లో తీవ్ర ఆవేదన, ఆందోళన నింపింది. అందుకే ఆగస్టు 14 భారత దేశానికి ఒక చీకటి రోజుగా పరిగణిస్తారు. ఇది స్వాతంత్ర్యం తీసుకుని వచ్చిన దానికన్నా పెను విషాదాన్ని నింపింది. ఒక రకంగా చెప్పాలంటే 1947 ఆగస్టు 14 రాత్రి కేవలం భారత్‌ను చీల్చడానికి ఉద్దేశించిన రోజుగానే చూడాలి. దేశాలను విభజించడానికి గీసిన గీతకు ఆనాటి పెద్దలు అంగీకారం తెలపడం నేటికీ జీర్ణించుకోలేని చరిత్రగా మిగిపోతుంది. విభజనకు గీసిన ఒక గీత మధ్య అసలు మనిషి ఎక్కడ నిలబడ్డాడనేది అంతుచిక్కని ప్రశ్నగా మిగిలి పోయింది. ఈ చారిత్రక ఘట్టాన్ని అర్థం చేసుకోవాలంటే ముందుగా ఆగస్టు 14న కరాచీలో ఏం జరిగిందో చూడాలి. ఆ రోజు ఉదయం 9 గంటలకు సింధ్ అసెంబ్లీ భవనం బయట ఉత్సాహంతో జనం కిక్కిరిసిపోయారు. మహమ్మద్ అలీ జిన్నా, లార్డ్ మౌంట్‌బాటన్ ఒకే రాచరికపు బగ్గీలో అక్కడికి చేరుకున్నారు. కరాచీలోని రాజ్యాంగ పరిషత్ ప్రత్యేక సమావేశంలో అధికార మార్పిడి పక్రియ అధికారికంగా ముగిసింది. అయితే, మౌంట్‌బాటన్‌కు అక్కడ ఎక్కువ సేపు గడిపే వ్యవధి లేదు. మధ్యాహ్నం 2 గంటలకే ఆయన ఢిల్లీకి పయనమయ్యారు. ఎందుకంటే అదే రోజు అర్ధరాత్రి భారత్ స్వాతంత్య వేడుకల్లో ఆయన పాల్గొనాల్సి ఉంది. ఇక, కరాచీలో సంబరాలు ముగిసి ఢిల్లీలో అర్ధరాత్రి వేడుకలకు వేదిక సిద్ధమవుతుంటే, పంజాబ్‌లో మాత్రం సరిహద్దు రక్తసిక్తమయ్యింది. విభజన వార్త కేవలం పత్రికలకే పరిమితం కాకుండా ప్రజల గుమ్మాల ముందుకు వచ్చింది. హిందువులు, ముస్లింలు, సిక్కులు తమ ఇళ్లను వదిలి వెళ్లాలో వద్దో తెలియక కొట్టుమిట్టాడారు. పంజాబ్‌లో రైళ్లు నడుస్తున్నాయి, కానీ అవి కేవలం ప్రయాణికులను మాత్రమే కాక, ముక్కలైన జీవితాలను మోసుకెళ్తున్నాయి. ఆగస్టు 15 నుంచి సెప్టెంబర్ 8 మధ్య దాదాపు ఏడు లక్షల మంది శరణార్థులు రైళ్ల ద్వారా సరిహద్దులు దాటారని అంచనా. కానీ, అసలు భయానక దృశ్యం ఆగస్టు 17 తర్వాత మొదలైంది. రెడ్‌క్లిఫ్ లైన్ బహిర్గతమయ్యాక, తమ ఊరు పరాయి దేశంలోకి వెళ్లిపోయిందని తెలిసిన దాదాపు 1.5 కోట్ల మంది ప్రజలు కాలినడకన, బస్సుల్లో, రైళ్లలో ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని సరిహద్దులు దాటడం ప్రారంభించారు. మార్గమధ్యంలో శరణార్థుల కాఫిలాలు, రైళ్లపై దాడులు జరిగాయి. దహనమైన, నిశ్శబ్దంగా శవాల దిబ్బగా మారిన రైళ్లు స్టేషన్లకు చేరుకున్నాయి. ఈ హింసలో 5 నుంచి 10 లక్షల మంది లేదా కొన్ని అంచనాల ప్రకారం 15 నుంచి 20 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 75 వేల మంది మహిళలు కిడ్నాప్‌లు, లైంగిక హింసకు గురయ్యారు. దేశమంతా ఒకవైపు పండుగ వాతావరణం, మరోవైపు రక్తపాతంతో అల్లకల్లోలంగా ఉంటే, మహాత్మా గాంధీ మాత్రం ఈ వేడుకలకు చాలా దూరంగా కలకత్తాలోని బెలియాఘాటాలో ఉన్న హైదరీ మంజిల్‌లో ఉన్నారు. కలకత్తాలో ఆగస్టు 16–18 మధ్య జరిగిన హింసలో 4,000 మందికి పైగా చనిపోయిన వేళ, గాంధీ అక్కడే ఉండి శాంతి కోసం నిరాహార దీక్షలు చేపట్టారు. బ్రిటిష్ పాలన అధికారికంగా అంతమై, కొత్త పతాకం ఎగిరింది. కానీ, ఆ వెలుగుల వెనుక దట్టమైన చీకటి దాగి ఉంది. ఒకవైపు అధికార మార్పిడి, మరోవైపు కోట్ల మంది నిరాశ్రయుల కాళ్ల నడకలు..శాల దిబ్బలు వంటివన్నీ కళ్లముందు కదలాడాయి. జిన్నా ఎత్తులకు లొంగిపోవడంతో దేశం భారీ మూల్యం చెల్లించుకుంది. గాంధీ, నెహ్రూలు ప్రేక్షకపాత్ర వహించారు. మారణహోమాన్ని ఆపలేక పోయారు. ప్రజలను నడివీధుల్లో నిరాశ్రయులను చేశారు. ఇప్పటికీ అనేక కుటుంబాలు ఆ క్షోభ నుంచి కోలుకోలేదు. స్వాతంత్ర్యం తెచ్చామని ప్రగల్భాలు పలుకుతున్న నేటి కాంగ్రెస్ నేతలు ఆనాటి మారణహోమానికి సమాధానం చెప్పగలరా? ఈ విభజన కేవలం కాంగ్రెస్ లొంగుబాటు తీరు వల్లే అని ప్రపంచానికి తెలియదా? దేశాన్ని ఐక్యంగా ఉంచడంలో విఫలమైన ఆనాటి కాంగ్రెస్ నాయకత్వాన్ని ఏమనాలి? ఇవన్నీ సమాధానం లేని ప్రశ్నలుగానే ఉన్నాయి.

## యాదగిరిగుట్టలో నిత్యాన్నదానం

మొదటిపేజీ తరువాయి..

మెట్ల మార్గంలో షెడ్లు, వేద పాఠశాల, గోశాల, రాయగిరి వద్ద భారీ కమాన్ నిర్మాణాలు చేపట్టాలని నిర్ణయించింది. రోజూ 2వేల మంది భక్తులకు అన్నదానం అందించేందుకు నిర్ణయం తీసుకుంది. ఆర్జిత సేవలు, నిత్య కైంకర్యాలకు టీసీఎస్ ఆధ్వర్యంలో ఆన్‌లైన్ సౌకర్యం కల్పించేందుకు పాలకమండలి ఆమోదం తెలిపింది. భక్తుల కోసం ప్రత్యేక సబ్ కమిటీల ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది. కొండ చుట్టూ ప్రధాన కూడళ్ల వద్ద రాతి విగ్రహాల ఏర్పాటు, తులసి కాటేజీలో రెండు కల్యాణ కట్టల నిర్మాణానికి ట్రస్ట్ బోర్డు ఆమోదం ముద్ర వేసింది. దాతల కోసం కొండపై ప్రత్యేక కార్యాలయం, గిరిప్రదక్షిణ మార్గంలో సోలార్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.

## ఇకనుంచి స్మార్ట్ రేషన్ కార్డులు

మొదటిపేజీ తరువాయి..

12 ఏళ్లకు పైగా జిరాక్స్ కాగితాలే లబ్దిదారులకు రేషన్ కార్డులుగా ఉపయోగపడుతూ వచ్చాయి. జిరాక్స్ కాగితాలు చినిగిపోతూ ఇబ్బంది పడుతున్న లబ్దిదారులు రేషన్‌కార్డులు ఎప్పుడెప్పుడాని ఎదురుచూస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం పంద్రాగస్టు రోజు నుంచి సరి కొత్త హంగులతో పీవీసీ స్మార్ట్ రేషన్ కార్డులను అందించడానికి శ్రీకారం చుట్టింది. ఇప్పటికే ముద్రణ పూర్తి చేసు కున్న స్మార్ట్ రేషన్ కార్డులు సిద్ధంగా ఉంచారు. స్వాతంత్య దినోత్సవం రోజున సంగారెడ్డిలో లాంఛనంగా ప్రారం భించిన వెంటనే లబ్దిదారులకు పంపిణీ చేసేందుకు పౌరసరఫరాల శాఖ అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. గతంలో దారిద్య రేఖకు దిగువ ఉన్నవారికి తెలుపు రంగు కార్డులు, ఎగువనున్నవారికి గులాబీ రంగు కార్డులు ఉండేవి. గులాబీ రంగు కార్డుదారులకు బియ్యం మినహా ఇతర సరుకులు పంపిణీ చేసేవారు. రేషన్ దుకాణాల ద్వారా బియ్యం పంపిణీకి పరిమితం కావడంతో గత ప్రభుత్వం గులాబీ కార్డులను రద్దు చేసింది.ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పారదర్శకంగా, ఆధునికంగా మార్చే దిశగా ఎలాంటి ట్యాంపరింగ్ చేయడానికి వీలులేని విధంగా ఏటీఎం, పాన్‌కార్డు మాదిరిగా డిజిటలైజేషన్, స్మార్ట్ టెక్నాలజీ ఆధారితంగా పంపిణీ చేసే పీవీసీ కార్డు, చిప్, బార్‌కోడ్, డిజిటల్ వెరిఫికేషన్ వంటి టెక్నాల జీతో స్మార్ట్ రేషన్‌కార్డులు ముద్రించారు. కార్డు స్కాన్ చేయడంతో అందులో ఉన్న కుటుంబ సభ్యులకు పూర్తి సమాచారం వస్తుంది. ఆధునిక భద్రతా ఫీచ ర్లను పొందుపరచి స్మార్డ్ కార్డులు లబ్దిదారులను ఆగస్టు 15 స్వాతంత్య దినోత్సవం రోజు నుంచి లబ్దిదా రులకు చేరనున్నాయి. ప్రభుత్వం ఇప్పటికే రేషన్ సరుకులు బయోమెట్రిక్ ద్వారా రేషన్ దుకాణాల్లో ఎక్కడైనా సరుకులు పొందే అవకాశం ఉంది. అయితే కొన్ని ప్రాంతాల్లో లబ్దిదా రులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని

## నిరసన తెలిపే హక్కు విద్యార్థులకు ఉంది

మొదటిపేజీ తరువాయి..

బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను ఆదేశించారు. అది తనకు, విద్యార్థులకు మధ్య సమస్య అని, బీసీఐ జోక్యం ఎందుకు చేసుకుందని అసహనం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని నల్సార్ లా యూనివర్సిటీ స్నాతకోత్సవానికి సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ (ఏబీబబితిఇ౹ ÷ాబీసాజీ ఐజీనిబి)ను పిలవొద్దంటూ అక్కడి విద్యార్థులు లేఖ రాసినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. వారిపై బీసీఐ ఆగ్రహం వ్యక్తంచేసింది. తాము తదుపరి ఉత్తర్వులు జారీ చేసేంతవరకూ నల్సార్ యూనివర్సిటీ 2026 బ్యాచ్ న్యాయశాస్త్ర విద్యార్థులెవరినీ న్యాయవాదులుగా నమోదు చేసుకోవద్దంటూ బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) ఛైర్మన్ మనన్‌కుమార్ మిశ్ర దేశవ్యాప్తంగా ఉన్న బార్ కౌన్సిళ్లకు గురువారం లేఖ రాశారు. ఆ ఉత్తర్వులపై విమర్శలు వ్యక్తమయ్యాయి. సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ (÷ూఅ:ం) అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది వికాస్ సింగ్ స్పందిస్తూ.. 'రాజ్యాంగబద్ధమైన సంస్థతో విభేదించిన ఒక్కకారణంతో.. న్యాయవాద వృత్తిలో ప్రవేశించే హక్కును నిరాకరిస్తామని విద్యార్థులను బెదిరించకూడదు' అని వ్యాఖ్యానించారు. బీసీఐ స్పందించిన తీరును సీజేఐ సీరియస్‌గా తీసుకున్నారు. 'ఇదంతా పూర్తిగా అనవసరమైన పక్రియ. నేను విద్యార్థిగా ఉన్నప్పుడు నిరసనల్లో చురుగ్గా పాల్గొనేవాడిని. ఇది నాకు, విద్యార్థులకు మధ్య జరిగిన విషయం. జోక్యం చేసుకోవడానికి వా÷–లెవరు..?' అని సీజేఐ ఒకింత ఆగ్రహం వ్యక్తంచేశారు. బీసీఐ ఇచ్చిన సర్క్యులర్లపై వివరణ ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. నల్సార్ విద్యార్థులు, అధ్యాపకులపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని సూచించింది. ఈ నేపథ్యంలో బీసీఐ ఇప్పటికే తన ఉత్తర్వులను వెనక్కి తీసుకుంది.

## తెలంగాణ పోలీసు శాఖకు అరుదైన గౌరవం

హైదరాబాద్,ఆగస్ట్14(ప్రజాజ్యోతి): తెలంగాణ పోలీసు శాఖకు అరుదైన గౌరవం దక్కింది. 2026 స్వాతంత్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర పోలీసు శాఖకు మొత్తం 15 రాష్ట్రపతి పతకాలు ప్రకటించారు. విధి నిర్వహణలో చూపిన ధైర్యసాహసాలు, అంకితభావం, విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ పతకాలను ప్రకటించారు. ఇందులో 3 గ్యాలంట్రీ మెడల్స్, 2 విశిష్ట సేవా పతకాలు, 10 ప్రతిభావంతమైన సేవా పతకాలు ఉన్నాయి. వీరత్వానికి ప్రతీకగా అందించే గ్యాలంట్రీ మెడల్స్‌కు తెలంగాణకు చెందిన ముగ్గురు జూనియర్ కమాండోలు ఎంపికయ్యారు. బి. సత్యా రావు, కే. సందీప్ కుమార్, జే. వంశీకృష్ణ ఈ పతకాలను అందుకోనున్నారు. విధి నిర్వహణలో ప్రదర్శించిన ధైర్యసాహసాలు, అసాధారణ తెగువకు గుర్తింపుగా వీరికి ఈ పురస్కారం దక్కింది. దీర్ఘకాలంగా అత్యుత్తమ సేవలు అందించిన పోలీసు సిబ్బందికి ఇచ్చే విశిష్ట సేవా పతకాల విభాగంలో తెలంగాణ నుంచి ఇద్దరిని ఎంపిక చేశారు. విధి నిర్వహణలో నిబద్ధత, సమర్థత, సేవా ప్రస్థానాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. ఇక పోలీసు విధుల్లో ప్రతిభ, అంకితభావం, నిరంతర సేవలను గుర్తిస్తూ మరో 10 మందికి మెరిటోరియస్ సర్వీస్ మెడల్స్ ప్రకటించారు.

## జనగణన-2027'పై కేంద్ర హోంశాఖ కీలక నోటిఫికేషన్

మొదటిపేజీ తరువాయి..

జనగణనలో పౌరులను అడిగే 40 ప్రశ్నలతో కూడిన జాబితాను రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా నోటిఫై చేసింది. జనగణన ప్రశ్నావళిలోని 10వ ప్రశ్నగా ఎస్సీ, ఎస్టీ, కులానికి సంబంధించిన వివరాలను నమోదు చేసేందుకు ప్రత్యేక అవకాశం కల్పించారు. దేశంలోనే తొలిసారిగా యాప్‌లు, డిజిటల్ సాధనాల ద్వారా జనాభా లెక్కల సేకరణ చేపట్టనున్నారు. 15 రోజుల పాటు స్వయంగా వివరాలను నమోదు చేసుకునే అవకాశాన్ని కల్పించనున్నారు. రూ.11,718.24 కోట్ల అంచనా వ్యయంతో జనగణన–2027ను రెండు దశల్లో నిర్వహించనున్నారు. తొలి దశలో 2026 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ మధ్య గృహాల నమోదు, వసతులకు సంబంధించిన వివరాల సేకరణ చేపట్టనున్నారు. రెండో దశలో 2027 ఫిబ్రవరిలో జనాభా, విద్య, ఉపాధి, కులానికి సంబంధించిన వివరాల సేకరణ పక్రియను పూర్తి చేయనున్నారు. జనగణనలో పౌరులు అందించే వ్యక్తిగత వివరాలకు చట్టపరమైన రక్షణ కల్పించారు.

## నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలకు అన్యాయం

- అదే విషయం చెప్పాను తప్ప ఎవ్వరినీ నొప్పించలే
- మరోమారు స్పష్టం చేసిన ఎమ్మెల్యే రాజగోపాల్
- కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలు సరికాదు
- ఎవ్వరైనా పార్టీ వేదికల్లో మాత్రమే చెప్పాలి
- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ వెల్లడి

యాదాద్రి,ఆగస్ట్14(ప్రజాజ్యోతి): కాంగ్రెస్‌లో బయట నుంచి వచ్చిన నాయకుల పెత్తనం ఎక్కువైందని మాత్రమే తాను చెప్పానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు. నిన్న చేసిన ఈ వ్యాఖ్యలపై మరోసారి మీడియాకు ఆయన క్లారిటీ ఇచ్చారు. శుక్రవారం యాదాద్రి జిల్లాలోని చౌటుప్పల్ సీతారామచంద్రస్వామి ఆలయ పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో రాజ్‌గోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్‌లోనే ఉంటానని స్పష్టం చేశారు. తానెక్కడా కాంగ్రెస్ నాయకులను విమర్శించలేదని, విమర్శించనని రాజ్‌గోపాల్ రెడ్డి తేల్చిచెప్పారు. నిజమైన కాంగ్రెస్ నాయకులను అణిచివేస్తున్నారనే విషయాన్ని తాను గుర్తు చేశానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనలో భాగంగా ఉద్యమకారులకు గుర్తింపు ఉండాలని సూచించారు. సీమాంధ్ర పాలకులు, సీమాంధ్ర మీడియా చెప్పుచేతల్లో తెలంగాణ కాంగ్రెస్, ప్రభుత్వం నడపవద్దని కోరారు. ప్రజాపాలన అంటే పేదల కోసం పని చేయాలని సూచించారు. పెట్టుబడిదారులు, కాంట్రాక్టర్లకు సీమాంధ్ర నాయకుల కోసం కాదని తెలిపారు. తెలంగాణ ఇచ్చింది, తెచ్చింది కాంగ్రెస్ పార్టీనే అని ప్రస్తావించారు. తెలంగాణ అభివృద్ధి కూడా కాంగ్రెస్‌తోనే సాధ్యమని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో సీఎం సహా ఎవరికైనా ఒకటే గౌరవం ఉంటుందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి కూడా అదే గౌరవం ఇస్తున్నామని చెప్పారు. రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో రాజగోపాల్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మహేశ్‌కుమార్‌గౌడ్ స్పందించారు. హైదరాబాద్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. 'కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆవేదన, ఆందోళనను అర్థం చేసుకుంటాం. పార్టీకి సంబంధించి నాలుగు గోడల మధ్య చర్చించాల్సిన అంశాలను బహిరంగంగా మాట్లాడకూడదని హితవు పలికారు. రాజగోపాల్‌రెడ్డి ప్రజా నాయకుడు.. నాకు మంచి మిత్రుడు. గీత దాటి మాట్లాడకూడదు.. ఆయన అలా మాట్లాడటం సరికాదు. సమయం వచ్చినప్పుడు అవకాశాలు ఉంటాయి. ఏం మాట్లాడినా అధిష్ఠానం దృష్టికి వెళ్తుంది. బిల్లుల విషయంలో ఒక క్రమపద్ధతిలో ముందుకెళ్తున్నాం. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో గత ప్రభుత్వం మాదిరిగా మేం చేయట్లేదని మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. తెలంగాణ ఉద్యమానికి, కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేనివాళ్లు ప్రభుత్వంలో అధికారాన్ని అనుభవిస్తున్నారంటూ రాజగోపాల్‌రెడ్డి చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో మహేశ్‌కుమార్ గౌడ్ స్పందించారు.

## టీడీఆర్ జారీ, వినియోగ నిబంధనల్లో మార్పులు

మొదటిపేజీ తరువాయి..

చేసింది. దీని ద్వారా హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ పరిధిలో టీడీఆర్ వినియోగానికి మరింత వెసులుబాటు కల్పించినట్లైంది. నూతన జీవో ప్రకారం.. ఇకపై, హెచ్ఎండీఏ చేపట్టే ప్రాజెక్టుల కోసం అవసరమైన/స్వాధీనం చేసుకున్న భూములకు ఆ సంస్థే టీడీఆర్ సర్టిఫికెట్లు జారీ చేయనుంది. జిహెచ్ఎంసి పరిధి సహా సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలో ప్రజా ప్రయోజన/ప్రాజెక్టుల కోసం ఇచ్చే భూములకూ ఈ నియమం వర్తించనుంది. హెచ్ఎండీఏ జారీ చేసే టీడీఆర్ సర్టిఫికెట్‌ను ఆ సంస్థ పరిధిలో ఎక్కడైనా వినియోగించుకోవచ్చు/డిస్పోజ్ చేసుకోవచ్చు. అలాగే టీడీఆర్ జారీ పక్రియను పూర్తిగా ఆన్‌లైన్‌లోనే నిర్వహించనున్నారు.అదేవిధంగా టీడీఆర్‌కు సంబంధించిన వివరాలు, లెక్కలు, వినియోగంపై ఏకరీతి విధానాన్ని ప్రభుత్వం అమలు చేయనుంది. ఈ మేరకు సంబంధిత మున్సిపల్ కార్పొరేషన్లకు టీడీఆర్ సర్టిఫికెట్ కాపీ అందజేయాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. బిల్డ్ నౌ వ్యవస్థలో టీడీఆర్ ప్రాసెసింగ్, జారీ, అకౌంటింగ్, వినియోగానికి అవసరమైన మార్పులూ చేసింది. గెజిట్‌లో ప్రచురించిన తేదీ నుంచి ఈ కొత్త నిబంధనలు అమల్లోకి వస్తాయని ప్రభుత్వం తెలిపింది.

## రాజ్యాంగాన్ని గౌరవించుకోవాలి

మొదటిపేజీ తరువాయి..

మొట్టమొదటిసారిగా ఆలపించిన వందేమాతరం గీతాన్ని పౌరులంతా గౌరవించాలని ఈ సందర్భంగా రాష్ట్రపతి కోరారు. వికసిత్ భారత్–2047 లక్ష్యంగా అందరూ పనిచేయాలని రాష్ట్రపతి ద్రౌపదీముర్మ పిలుపునిచ్చారు. క్లిష్ట పరిస్థితుల్లోనూ భారత్ బలమైన ఆర్థిక వ్యవస్థగా నిలిచిందని చెప్పారు. స్వాతంత్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతినుద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించారు. దేశానికి రాజ్యాంగమే దిక్సూచి అని.. దాన్ని గౌరవించాలని కోరారు. 'జన్‌ధన్ ద్వారా దేశవ్యాప్తంగా 59 కోట్ల మందికి బ్యాంకు ఖాతాలు అందించాం. 80 కోట్ల మందికి రేషన్ సరుకులు అందజేస్తున్నాం. ఆయుష్మాన్ భారత్ ద్వారా 60 కోట్ల మందికి వైద్యసేవలు అందుతున్నాయి. కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా వ్యవసాయం, అనుబంధ రంగాలు బలోపేతమయ్యాయి. సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తూ ముందుకు సాగాలి. ప్రపంచంలోనే అతిపెద్ద డిజిటల్ మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసుకున్నాం. కుగ్రామాల్లోనూ డిజిటల్ చెల్లింపులు చేస్తున్నారు. ప్రపంచంలోనే అత్యధిక డిజిటల్ లావాదేవీలు మనదేశంలోనే జరుగుతున్నాయి' అని రాష్ట్రపతి పేర్కొన్నారు.

## ఎర్రకోట వద్ద బాంబు పేలుళ్ల హెచ్చరికలు

మొదటిపేజీ తరువాయి..

ప్రసంగించే సమయంలోనే దాడులకు పాల్పడతామని ఆగంతకులు ఆ మెయిల్‌లో హెచ్చరించడం సంచలనంగా మారింది. ఆగస్టు 15న ఎర్రకోట లక్ష్యంగా బాంబు పేలుళ్లకు పాల్పడతామని మెయిల్‌లో పేర్కొన్నారు. ఉగ్రవాదులు లేదా అసాంఘిక శక్తులు పోలీసు యూనిఫామ్‌లో ఎర్రకోట ప్రాంగణంలోకి ప్రవేశించి ఈ దాడులకు పాల్పడే అవకాశం ఉందని వెల్లడించారు.


తెలంగాణ ప్రభుత్వం
ఫారం-VII

ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము (భూసేకరణ), యూనిట్-I, నాగర్‌కర్నూల్ జిల్లా

(Declaration) రూఢీ ప్రకటన

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 19(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 25 ప్రకారము

NO. G2/182/2026 తేది: 23.06.2026.
Gaz. No. 127/2026

నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలములోని వసంతపూర్ గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన ఎ.3.19 గుంటలు భూమి మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం క్రింద ప్రజా ప్రయోజనార్థం అనగా డిస్ట్రిబ్యూటరీ కెనాల్-24 (MINOR-2R) నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్‌గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ॥లు॥ 3.19గుం॥ భూమి డిస్ట్రిబ్యూటరీ కెనాల్-24 (MINOR-2R) నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకుగాను రూఢీ ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్

గ్రామము : వసంతపూర్ మండలం : బిజినపల్లి జిల్లా : నాగర్‌కర్నూల్

| క్ర. సం. | సర్వే నెం./ ఎస్. డి. నెం. | పట్టా/ ఇనాం etc. | భూవర్గీకరణ మెట్ట /ఆయకట్టు /తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ.గుంటలు | పట్టాదారు పేరు అనుభవదారు పేరు మరియు ఏవైనా హక్కులు గల ఇతర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు చెట్ల పేర్లు | చెట్ల సంఖ్య | నిర్మాణములు వర్గము | విస్తీర్ణము |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 14 | పట్టా | మెట్ట | 1.05 | కావలి మామాళ్ళ బాలయ్య తండ్రి లక్ష్మయ్య (0.15) మామిళ్ళ మల్లేష్ తండ్రి హన్మంతు (0.11) మామిళ్ళ రమేష్ తండ్రి హన్మంతు (0.19) బద్దిపల్లి భార్గవి భర్త నర్సింహ్మారెడ్డి | VB | 16 | VB | 13 | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 16 | పట్టా | మెట్ట | 1.14 | [illegible] | 13 | 17 | 15 | 18 | లేవు | లేవు | లేవు | లేవు |
| 3 | 18 | పట్టా | మెట్ట | 1.00 | [illegible] మామిళ్ళ అంజనేయులు తండ్రి లక్ష్మయ్య | 12 | 26 | 17 | 19 | లేవు | లేవు | లేవు | లేవు |
| | మొత్తం | | | ఎ.3.19గుం | | | | | | | | | |

భూసేకరణ చట్టం 30/2013లోని సెక్షన్ 15 అనుసరించి పైన కనబరిచిన భూములకు సంబంధించినటువంటి రైతుల నుండి ఎటువంటి అభ్యంతరములు/ ఆక్షేపణలు లేనందున ఇట్టి రూఢీ ప్రకటన చేయడమైనది.

భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్‌కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

సామాజిక ఆర్థిక సర్వే నివేదిక ప్రకారము పైన చూపిన భూసేకరణ పిమ్మట ఏ ఒక్కరునూ వారి జీవనోపాధి కోల్పోవడం గానీ, భూమి లేని వారిగా గాని జరగడము లేనందున ఇట్టి భూసేకరణ ప్రక్రియనందు పునరుపాధి మరియు పునరావాస కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు.

సం/-. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే), యూనిట్-I, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్
సం/- అదనపు కలెక్టర్, నాగర్‌కర్నూల్
సం/-. జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్

DIPR RO.NO:693/LA/PP/Advt/Pub/2026-27



తెలంగాణ ప్రభుత్వం
ఫారం-VII

ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము (భూసేకరణ), యూనిట్-I, నాగర్‌కర్నూల్ జిల్లా

(Declaration) రూఢీ ప్రకటన

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 19(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 25 ప్రకారము

NO. G2/422/2026 తేది: 06.07.2026.
Gaz. No. 131/2026

నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలములోని బెక్కర గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన ఎ.1.01½ గుంటలు భూమి మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం క్రింద ప్రజా ప్రయోజనార్థం అనగా డిస్ట్రిబ్యూటరీ కెనాల్-64 (Major-1/Minor-R4) నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్‌గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ॥లు॥ 1.01½గుం॥ భూమి డిస్ట్రిబ్యూటరీ కెనాల్-64 (Major-1/Minor-R4) నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకుగాను రూఢీ ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్

గ్రామము : బెక్కర మండలం : కల్వకుర్తి జిల్లా : నాగర్‌కర్నూల్

| క్ర. సం. | సర్వే నెం./ ఎస్. డి. నెం. | పట్టా/ ఇనాం etc. | భూవర్గీకరణ మెట్ట /ఆయకట్టు /తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ.గుంటలు | పట్టాదారు పేరు అనుభవదారు పేరు మరియు ఏవైనా హక్కులు గల ఇతర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు చెట్ల పేర్లు | చెట్ల సంఖ్య | నిర్మాణములు వర్గము | విస్తీర్ణము |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 58 | పట్టా | మెట్ట | 0.05 | దారెడ్డి విమలమ్మ భర్త బాల్ రెడ్డి (0.03) దారెడ్డి వెంకటమ్మ భర్త పాటిరెడ్డి (0.02) పోతుల నిఖిలేష్ రెడ్డి తండ్రి శ్యామల్ రెడ్డి దారెడ్డి వెంకట్ రెడ్డి తండ్రి జంగారెడ్డి దారెడ్డి [illegible] | 52 | 6 | 57 | 13 | లేవు | లేవు | పైపు లైన్ | 0.03 |
| 2 | 13 | పట్టా | మెట్ట | 0.08 | [illegible] | 14 | 7 | 58 | 12 | లేవు | లేవు | లేవు | లేవు |
| 3 | 7 | పట్టా | మెట్ట | 0.14½ | [illegible] | 13 | Road | 6 | 8 | లేవు | లేవు | లేవు | లేవు |
| 4 | 8 | పట్టా | మెట్ట | 0.13 | [illegible] | 12 | Road | 7 | 9 | లేవు | లేవు | లేవు | లేవు |
| 5 | 119 | పట్టా | మెట్ట | 0.01 | [illegible] కొత్తపల్లి జయసింహారెడ్డి గార్డియాన్ తల్లి శ్వేత భర్త దామోదర్‌రెడ్డి | Road | 20 | 2 | 117 | లేవు | లేవు | పైప్ లైన్ | 0.01 |
| | మొత్తం | | | ఎ.1.01½గుం | | | | | | | | | |

భూసేకరణ చట్టం 30/2013లోని సెక్షన్ 15 అనుసరించి పైన కనబరిచిన భూములకు సంబంధించినటువంటి రైతుల నుండి ఎటువంటి అభ్యంతరములు/ ఆక్షేపణలు లేనందున ఇట్టి రూఢీ ప్రకటన చేయడమైనది.

భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్‌కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

సామాజిక ఆర్థిక సర్వే నివేదిక ప్రకారము పైన చూపిన భూసేకరణ పిమ్మట ఏ ఒక్కరునూ వారి జీవనోపాధి కోల్పోవడం గానీ, భూమి లేని వారిగా గాని జరగడము లేనందున ఇట్టి భూసేకరణ ప్రక్రియనందు పునరుపాధి మరియు పునరావాస కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు.

సం/-. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే), యూనిట్-I, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్
సం/- అదనపు కలెక్టర్, నాగర్‌కర్నూల్
సం/-. జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్

DIPR RO.NO:695/LA/PP/Advt/Pub/2026-27

# సంస్కృతి సాంప్రదాయాలకు నిలయాలు శిశుమందిరాలు.....

### బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి






**మామడ ఆగస్టు 15 (ప్రజా జ్యోతి) :** శిశుమందిర్ పాఠశాలలు సంస్కృతి సాంప్రదాయాలకు నిలయాలని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బాగులవాడ శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలను సందర్శించారు. నూతన ఇన్ఫ్రాస్ట్రక్చర్ తో శిశుమందిర్ పాఠశాల పునఃప్రారంభించుకోవడం అభినందనీయమన్నారు. అనంతరం పాఠశాల ఆవరణాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, చిన్నయ్య, కౌన్సిలర్‌లు గంజి రాజు, కూన శశాంక్, జింక సూరి, విఠల్, నరేష్, ఒడిసెల అర్జున్, సాత్విక్, ఈశ్వర్, మాజీ కౌన్సిలర్ భూపతి రెడ్డి, నాయకులు అల్లం భాస్కర్, జుట్టు దినేష్,తో పాటు పాఠశాల యాజమాన్యం పాల్గొన్నారు.

# మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం





**మంచిర్యాలరూరల్ ఆగష్టు 14 (ప్రజాజ్యోతి) :** ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలనే లక్ష్యంతో మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని 15వ డివిజన్‌లో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. 15వ డివిజన్ కార్పొరేటర్ చింతపండు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వాటర్ ప్లాంట్‌ను కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్ ప్రారం భించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రజలకు స్వచ్ఛమైన, సురక్షితమైన తాగు నీరు అందుబాటులో ఉండటం ఎంతో ముఖ్యమన్నారు. స్థానిక అవసరాలను గుర్తించి మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని తెలిపారు. 15 వ డివిజన్ ప్రజలకు తాగునీటి విషయంలో ఇబ్బందులు లేకుండా చూడాలనే ఉద్దేశంతో ఈప్లాంట్‌ను ఏర్పాటు చేసినట్లు కార్పొరేటర్ చింతపండు శ్రీనివాస్ తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సల్ల మహేష్,మాజీ సర్పంచులు గోనె సంజయ్, ఓలపు శారద--రమేష్,వార్డ్ ఆఫీసర్ మహేష్, 15వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నార్ల మహేందర్, కాంగ్రెస్ పార్టీ నగర కార్యదర్శి మాదినేని రమేష్, మాజీ ఉప సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# మండల స్థాయి ప్రజావాణిని సమర్థవంతంగా నిర్వహించాలి

### జిల్లా రెవెన్యూ అధికారి మోతీరామ్





**మంచిర్యాల, 14, ఆగస్టు (ప్రజాజ్యోతి):** ఈనెల 17వ తేదీ నుంచి ప్రారంభం కానున్న మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి మోతీరామ్ అధికారులను ఆదేశించారు.
శుక్రవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవనంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి పర్యవేక్షకులు శ్రావణ్, ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ సునీల్, హెచ్‌హెచ్‌ఆర్‌పీ సుమన్‌లతో కలిసి జూనియర్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ.. మండల స్థాయిలో ప్రజల నుంచి సమస్యలు, ఫిర్యాదులను స్వీకరించి, వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేసి సంబంధిత శాఖలకు పంపించాలని సూచించారు. ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజావాణిలో డేటా ఎంట్రీ, ఫిర్యాదుల నమోదు, రసీదు జారీ, వివరాల నమోదు తదితర సాంకేతిక అంశాలపై సిబ్బందికి శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు పారదర్శకమైన, వేగవంతమైన సేవలు అందించడమే ప్రజావాణి కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్






**నేరడిగొండ, ఆగస్టు 14 (ప్రజాజ్యోతి):** మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన పలువురి కుటుంబాలను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ శుక్రవారం పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తమ గాఢ సానుభూతిని తెలియజేశారు.
మండల కేంద్రంలోని బొందడి గ్రామానికి చెందిన ఆడే రమేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, వారి నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే రమేష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా వాంకిడి గ్రామానికి చెందిన డ్రైవర్ రఫిక్ మరణించడంతో వారి కుటుంబాన్ని ఓదార్చి, ఆ కుటుంబానికి ?5,000 ఆర్థిక సహాయం అందజేశారు.
అలాగే గౌలిగూడ గ్రామానికి చెందిన జాదవ్ ఆనంద్ రావు, నారాయణపూర్ గ్రామానికి చెందిన జాదవ్ సతీష్ వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందడంతో వారి ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా నారాయణపూర్ మృతుడు సతీష్ కుటుంబానికి ఎమ్మెల్యే ?5,000 ఆర్థిక సాయాన్ని అందించారు. కష్టసమయంలో బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గోదా కృష్ణ ఆలయంలో ఘనంగా గోదా జయంతి వేడుకలు





- భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పంచామృత అభిషేకంలి
- తులసీ, పుష్పార్చనలతో విశేష పూజలు
- మార్మోగిన గోదా నామ స్మరణ, ద్రావిడ ప్రబంధ పారాయణం

**ఖానాపూర్ ఆగస్టు 14 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్ మండల కేంద్రంలో గల శ్రీ గోదా కృష్ణ మందిరంలోశుక్రవారం గోదా జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శ్రీ కృష్ణ పరమాత్ముని పట్ల అపారమైన భక్తిని చాటిన శ్రీ గోదాదేవి తిరునక్షత్రోత్సవ మహోత్సవాన్ని పురస్కరించుకుని మందిరంలో ఉదయం నుంచే ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఉదయం భక్తులు ఆలయంలోని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.
మందిరంలో గల గోదాదేవి విగ్రహానికి శ్రీ శ్రీ శ్రీ త్రిదండి రామచంద్ర జీయర్ స్వామి శిష్యులైన రామకన్నన్ గారి ఉభయ వేద మంత్రాలతో ఆలయ అర్చకులు వొద్దిపర్తి వెంకటరమణా చార్యులచే శాస్త్రోక్తంగా నవ కలశ స్నపనము (అభిషేకం) నిర్వహించారు. ఈ స్నపనము (అభిషేకం)లో పాలు, పెరుగు, నెయ్యి, తేనె, చక్కెరతో కూడిన పండ్లరసాలతో పంచామృత అభిషేకం లోఅమ్మవారిని భక్తులు దర్శించుకుని తన్మయులయ్యారు. అభిషేక సమయంలో ఆలయ ప్రాంగణం భక్తుల గోవింద నామస్మరణలతో ప్రతిధ్వనించింది. అనంతరం అమ్మవారికి పసుపుతో అలంకరించి పవిత్రమైన సహస్రధార జలాలతో అభిషేకం నిర్వహించి విశేష అలంకరణ చేశారు. **తులసీ, పుష్పార్చనలతో విశేష పూజలు :** అభిషేకానంతరం గోదాదేవికి అత్యంత ప్రీతికరమైన తులసీ దళాలతో ప్రత్యేక అర్చన నిర్వహించినట్లు అర్చకులు వెంకట రమణాచార్యులు తెలిపారు. అలాగే వివిధ రకాల సుగంధ పుష్పాలతో పుష్పార్చన చేసి అమ్మవారిని అత్యంత సుందరంగా అలంకరించారు.
ఈ సందర్భంగా మందిరానికి విచ్చేసిన వికాస తరంగిణి నిర్మల్ జిల్లా శాఖ అధ్యక్షులు దాస్యం విజయ్ కుమార్ మాట్లాడుతూ గోదాదేవి భక్తి వైభవానికి ప్రతీకగా నిలిచిన పుష్పమాలలు, తులసీ మాలలతో అమ్మవారిని అర్చించుకోవటం సంతోష దాయకమని తెలుపుతూ ఆ శ్రీ కృష్ణ పరమాత్మునికి అత్యంత ప్రీతి పాత్రమైన ఆండాళ్ తల్లి తాను కీర్తిని పొందడమే కాదు తన తండ్రి పెరియాళ్వార్‌కు కూడా శాశ్వతమైన కీర్తిని అందించిందని కనుక మనం కూడా మన ప్రవర్తన, సంస్కారం, భక్తి, మంచితనంతో మన తల్లిదండ్రులకు ,ఆచార్యులకు పేరు తెచ్చేలా జీవించాలని సూచించారు. మార్మోగిన ద్రావిడ ప్రబంధ పారాయణం : గోదా జయంతి వేడుకల్లో భాగంగా ద్రావిడ ప్రబంధ పారాయణం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆళ్వారుల దివ్యప్రబంధ పాశురాలను పండితులు,ఆలపించడంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ముఖ్యంగా శ్రీ గోదాదేవి రచించిన తిరుప్పావై పాశురాల పారాయణం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కోరుట్ల శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ప్రధానార్చకులు సేనాపతి ప్రవీణ్ కుమార్ ఆచార్యులు, నిర్మల్‌కు చెందిన గోవిందుల శ్రీ నివాసా చార్యులు, బెల్లంపల్లికి చెందిన కాందూరి శ్రవణ్ కుమార్ ఆచార్యులు పాల్గొని అమ్మవారిని సేవించుకున్నారు. కార్యక్రమముగింపులో అమ్మవారికి మహిళలు ఒడిబియ్యం సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# సింగరేణి బొగ్గుతోనే కాదు.. సోలార్ విద్యుత్‌లోనూ తనదైన ముద్ర

- 245.5 మెగావాట్ల సోలార్ విద్యుత్ సామర్థ్యం సాధించాం
- కార్పొరేట్ భవనాలపై 1.23 మెగావాట్ల రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్లు ప్రారంభించిన సీఎండీ డా. బుద్ధ ప్రకాశ్ జ్యోతి







**మంచిర్యాల, 14, ఆగస్టు (ప్రజాజ్యోతి):** సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తికే పరిమితం కాకుండా థర్మల్ విద్యుత్, సోలార్ విద్యుత్, ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ రంగాల్లోనూ విస్తరిస్తూ తనదైన ముద్ర వేస్తోందని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డా. బుద్ధ ప్రకాశ్ జ్యోతి అన్నారు. పర్యావరణహిత ఇంధన వనరుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ సంస్థ పరిధిలో ఇప్పటివరకు 245.5 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొత్తగూడెంలోని సింగరేణి కార్పొరేట్ పరిధిలో సంస్థకు చెందిన వివిధ భవనాలపై ఏర్పాటు చేసిన 1.23 మెగావాట్ల రూఫ్‌టాప్ సోలార్ పవర్ ప్లాంట్లను శుక్రవారం సీఎండీ డా. బుద్ధ ప్రకాశ్ జ్యోతి ప్రారంభించి గ్రిడ్‌కు అనుసంధానం చేశారు. సింగరేణి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ, సింగరేణి అంటే కేవలం బొగ్గు ఉత్పత్తి చేసే సంస్థగా ఉన్న గుర్తింపును మార్చుకుంటూ, వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా విద్యుత్ రంగంలోనూ సంస్థ తన సామర్థ్యాన్ని చాటుకుంటోందన్నారు. బొగ్గు, థర్మల్ విద్యుత్ ఉత్పత్తితో పాటు సౌర విద్యుత్ ఉత్పత్తికి కూడా ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు .సింగరేణి పరిధిలో ఖాళీగా ఉన్న ప్రదేశాలను వినియోగించుకుంటూ ఇప్పటికే 245.5 మెగావాట్ల సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేశామని, భారత ప్రభుత్వం, తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలకు అనుగుణంగా దేశ, రాష్ట్ర ఇంధన అవసరాలను తీర్చేందుకు భవిష్యత్‌లో మరిన్ని సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నట్లు సీఎండీ వెల్లడించారు. సంస్థకు చెందిన భవనాలపై రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్ల ఏర్పాటును కూడా విస్తరిస్తున్నామని, అందులో భాగంగా కార్పొరేట్ పరిధిలో 1.23 మెగావాట్ల రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్లను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ , ప్లానింగ్) కె. వెంకటేశ్వర్లు, డైరెక్టర్ (ఇుఈ అండ్ ఎం ) ఎం. తిరుమలరావు, జీఎం (కోఆర్డినేషన్) తాడబోయిన శ్రీనివాస్, జీఎం (సీపీ అండ్ పీ) ఎ. మనోహర్, జీఎం ( ఈ అండ్ ఎం) వర్క్‌షాప్ అండ్ ఎనర్జీ మేనేజ్‌మెంట్) కె. శ్రీనివాసులు, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి. రమణమూర్తి, ప్రాతినిధ్య సంఘం ఐఎన్‌టీయూసీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సి. త్యాగరాజన్, కార్పొరేట్ సీఎంఓఏఐ ఉపాధ్యక్షుడు కేశవరావు, ఇతర అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పాలనలో వైఫల్యంతోనే బీఆర్‌ఎస్‌కు మూడో స్థానం

### బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనగందుల కృష్ణమూర్తి





**మంచిర్యాల, 14, ఆగస్టు (ప్రజాజ్యోతి):** బీఆర్‌ఎస్ నాయకులు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వీరబెల్లి, జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్‌పై చేసిన ఆరోపణలను బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనగందుల కృష్ణమూర్తి తీవ్రంగా ఖండించారు. శుక్రవారం మంచిర్యాల జిల్లా బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ నాయకులు అవగాహన రాహిత్యంతో బీజేపీపై అనాలోచిత, తప్పుడు వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. బీజేపీ క్రమశిక్షణ, సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసే పార్టీ అని పేర్కొన్నారు. అభివృద్ధిపై చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని, బీఆర్‌ఎస్ హయాంలో మంచిర్యాలలో జరిగిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు తెలుసన్నారు. అభివృద్ధి చేశామని చెప్పుకుంటున్న బీఆర్‌ఎస్‌ను గత ఎన్నికల్లో ప్రజలు మూడో స్థానానికి ఎందుకు పరిమితం చేశారో ఆ పార్టీ నాయకులు ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. మాతా శిశు ఆసుపత్రి విషయంలో ఇప్పటికీ గర్భిణులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కృష్ణమూర్తి విమర్శించారు. మంచిర్యాల కూగలిలోని ఐలాండ్స్‌ను ఎందుకు తొలగించాల్సి వచ్చిందో ప్రజలకు తెలుసన్నారు. ఎన్నికల అనంతరం బీఆర్‌ఎస్ నాయకులు కొంతకాలం ప్రజలకు దూరంగా ఉన్నారని, కానీ రఘునాథ్ వీరబెల్లి గెలుపోటములను సహజంగా తీసుకుని అధికారం ఉన్నా లేకున్నా ప్రజల సమస్యలపై పోరాడుతున్నారని తెలిపారు. కార్యకర్తలకు అండగా ఉంటూ వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు .పార్టీలకతీతంగా ప్రజలకు అండగా నిలిచే రఘునాథ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. బీజేపీలో పదవులు కుటుంబ వారసత్వం ద్వారా రావని, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసిన వారికి అంచెలంచెలుగా బాధ్యతలు లభిస్తాయని అన్నారు. జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ చిన్ననాటి నుంచే బీజేపీ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తూ ఎదిగారన్నారు .బీఆర్‌ఎస్ నాయకులు ఎక్కడ చర్చకు పిలిచినా తాము సిద్ధంగా ఉన్నామని కృష్ణమూర్తి స్పష్టం చేశారు. భవిష్యత్తులో అనుచిత వ్యాఖ్యలు చేస్తే తగిన విధంగా స్పందించాల్సి వస్తుందని హెచ్చరించారు. హిందుత్వంతో పాటు దేశ ఐక్యత, సమాజంలోని అన్ని వర్గాలను ఒకతాటిపైకి తీసుకురావడమే బీజేపీ లక్ష్యమని తెలిపారు. సమావేశంలో బీజేపీ మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ వివిధ జోన్ల అధ్యక్షులు అమీరిశెట్టి రాజ్‌కుమార్, రంగ శ్రీశైలం, సత్రం రమేష్, బొట్ల సత్యం, సామి రెడ్డి, నేరడికొండ శ్రీనివాస్, బింగి సత్యనారాయణ, చిరంజీవి, నల్లపు రమేష్, శ్రీకాంత్, ఆడేపు రాజబాబు, ఠాకూర్ సింగ్, రాజబాబు, తరుణ్ సింగ్, తోటి సరస్వతి తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు దుస్తుల పంపిణీ

### చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక మహేందర్








**ఖానాపూర్ ఆగస్టు 14 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ పట్టణంలోని పురపాలక సంఘం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులకు నూతన దుస్తులను ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ అంకం మౌనిక మహేందర్ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మున్సిపాలిటీ పరిశుద్ధ సిబ్బందికి నూతన దుస్తులను అందజేశామని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముహమ్మద్ షోయబ్ హుస్సేన్ కౌన్సిలర్స్ బొప్పారపు సత్యవతి తొడసం ఇందిరా మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ నాయకులు ప్రకాష్ గౌడ్ మేష సతీష్ బొప్పరపు రాజ్ కుమార్ మున్సిపాలిటీ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 17న ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిషి మేళా



**జన్నారం, ఆగస్ట్ 14 (ప్రజా జ్యోతి) :** జన్నారం మండల కేంద్రంలోని ఐటిఐ ఎటిసి సెంటర్ లో ఈ నెల 17 సోమవారం రోజున ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిషి మేళా నిర్వహించబడునని కళాశాల ప్రిన్సిపల్ వై రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 17న నిర్వహించే మేళాలో రానే మద్రాస్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు ఎల్అండ్‌టి కన్స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలు పాల్గొంటున్నాయని తెలిపారు. ఎం.ఎన్.సి కంపెనీలో అప్రెంటిస్/ ఉద్యోగ అవకాశాలు పొందేందుకు ఇదొక అరుదైన అవకాశం అని, జిల్లా ప్రభుత్వ ఐటిఐ ఎటిసి ఉత్తీర్ణులైన విద్యార్థులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కావున అర్హులైన వారు ఈ మేళాలో పాల్గొని ఉద్యోగం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక సహాయం అందచేత



**జన్నారం, ఆగస్ట్ 14 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండలంలోని మురిమడుగు గ్రామం సత్యసాయి కాలనీకి చెందిన మంతిని రాజు గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ ఉండడంతో సత్య సాయి కాలనీ యూత్ మరియు కాలనీవాసులు రూపాయలు 11500 పోగు చేసి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం శుక్రవారం రోజున ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన మంతిని రాజు అందరితో చేదోడు వాదోడుగా ఉండేవాడని, అటువంటి వ్యక్తి నేడు అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాడని కావున దాతలు ముందుకు వచ్చి తోచినంత సహాయం చేయాలని కోరారు.

# ఆదివాసీ సంప్రదాయంలో వెదురు గుర్రాల ఆచారం



**జన్నారం, ఆగస్ట్ 14 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండలం లోతొర్రె గ్రామంలో ఆదివాసీ సంప్రదాయంలో తరతరాలుగా కొనసాగుతున్న ప్రత్యేకమైన ఆచారం ఆషాఢ అమావాస్య రోజున నిర్వహిస్తారు. ఆ రోజు అడవి నుంచి వెదురు బొంగులను తీసుకువచ్చి, వాటితో గుర్రాల ఆకారాలను తయారు చేస్తారు. ఆ వెదురు గుర్రాలకు నైవేద్యం సమర్పించి, ప్రత్యేకంగా పూజలు నిర్వహిస్తారు అనంతరం సుమారు నెల రోజుల పాటు ఆ వెదురు గుర్రాలపై నడిచే సంప్రదాయం కొనసాగుతుంది.
తిరిగి పొలాల అమావాస్య రోజున అదే అడవికి వెళ్లి ఆ వెదురు గుర్రాలను అక్కడే విడిచిపెట్టి, ప్రకృతికి తమ మొక్కును సమర్పిస్తారు. అనంతరం ఉపవాస దీక్షను పాటించడం కూడా ఈ ఆచారంలో ఒక భాగంగా కొనసాగుతోంది. పూర్వకాలంలో అంటువ్యాధులు, ఇతర అనారోగ్యాల నుంచి గ్రామ ప్రజలను కాపాడుకోవాలనే విశ్వాసంతో ఈ ఆచారాన్ని పాటించేవారని పెద్దలు చెబుతారు. ముఖ్యంగా పిల్లలు, పెద్దలు వెదురుతో తయారు చేసిన గుర్రాలపై నడవడం ద్వారా వ్యాధులు దూరంగా ఉంటాయని నమ్మేవారు
ఇది కేవలం ఒక ఆచారం మాత్రమే కాదు... ఆదివాసీల ప్రకృతి ఆరాధన, అడవితో ఉన్న అనుబంధం, పూర్వీకుల విశ్వాసాలు, తరతరాలుగా కొనసాగుతున్న సంస్కృతి--సంప్రదాయాలకు ప్రతీక.

# వనపర్తిలో హర్ ఘర్ తిరంగా జెండాల వితరణ

వనపర్తి, ఆగస్టు 14 (ప్రజాజ్యోతి):
భారత ప్రభుత్వం పిలుపు మేరకు మేరా యువ భారత్, కేంద్ర క్రీడలు, యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం వనపర్తి పట్టణంలోని పాలిటెక్నిక్ మైదానంలో హర్ ఘర్ తిరంగా జెండాల వితరణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా




యువజన అధికారి కోట నాయక్ ఆదేశాల మేరకు జరిగిన కార్యక్రమంలో అగ్నివీర్ శిక్షణ అభ్యర్థులు, వాకర్స్ పాల్గొన్నారు. జిల్లా యూత్ కోఆర్డినేటర్ గజరాజుల తిరుమలేష్ పాల్గొని జాతీయ జెండాలను వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో దేశభక్తి భావాన్ని పెంపొందించడంతో పాటు ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలనే ఉద్దేశంతో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాతీయ జెండా దేశ గౌరవం, ఐక్యతకు ప్రతీక అని పేర్కొన్నారు.

# జర్నలిస్ట్ సాయిలు సాగర్ ను పరామర్శించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్ : ఆగస్ట్ 14 : ప్రజా జ్యోతి
నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ సాయిలు సాగర్ ఇటీవల



తీవ్ర అనారో గ్యానికి గురైన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి శుక్రవారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు.సాయిలు సాగర్ తో మాట్లాడి ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని కోరుకుంటూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

# ప్రతి ఇంట జెండా ఎగరాలి దేశ గౌరవాన్ని కాపాడాలి రాష్ట్ర బిజెపి నాయకులు కురువ మల్లయ్య

**చిన్నంబావిలో ఘనంగా భారీ తిరంగా ట్రాక్టర్ ర్యాలీ**

**జాతీయ జెండాలతో కదం తొక్కిన విద్యార్థులు, యువత, రైతులు**

**దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటిన బీజేపీ తిరంగా ర్యాలీ**

చిన్నంబావి, ఆగస్టు 14 (ప్రజా జ్యోతి):
భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ వనపర్తి జిల్లా చిన్నంబావి మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం చిన్నంబావి మండల కేంద్రంలోని భారీ తిరంగా ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీ వివేకానంద పాఠశాల విద్యార్థుల మరియు ట్రాక్టర్ల ర్యాలీ చిన్నంబావి చౌరస్తా నుండి ప్రారంభమై పుర వీధుల



గుండా స్థానిక పోలీస్ స్టేషన్ వరకు సాగింది. అక్కడి నుంచి తిరిగి చిన్నంబావి చౌరస్తా చేరుకుంది. ర్యాలీలో విద్యార్థులు, బీజేపీ కార్యకర్తలు,యువత, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జాతీయ జెండాలను చేతబట్టి "భారత్ మాతాకీ జై", "వందేమాతరం" వంటి నినాదాలతో చిన్నంబావి పుర వీధులను మార్మోగించారు. జాతీయ జెండాలతో అలంకరించిన ట్రాక్టర్లతో రైతులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో రైతులు తమ ట్రాక్టర్లను తీసుకొచ్చి వాటికి జాతీయ జెండాలను కట్టి ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు.ర్యాలీని ప్రారంభించిన రాష్ట్ర బిజెపి నాయకులు కురువ చిన్న మల్లయ్య నాగర్ కర్నూల్ జిల్లా జనరల్ సెక్రెటరీ జగ్గారి శ్రీధర్ రెడ్డి చిన్నంబావి మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య. ముఖ్య అతిథిగా హాజరై ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. దేశం పట్ల ప్రతి ఒక్కరిలో బాధ్యతా భావం పెంపొందాలని చెప్పారు. యువత



దేశ అభివృద్ధిలో క్రియాశీలకంగా భాగస్వాములు కావాలని ఆయన కోరారు. దేశం కోసం, ధర్మం కోసం బీజేపీ నిరంతరం పనిచేస్తుందని తెలిపారు.యువతలో దేశభక్తి పెంపొందించాలి వందేమాతరం గీతానికి ప్రాధాన్యత కల్పిస్తూ పార్లమెంటులో చట్టబద్ధత కల్పించడం గొప్ప విషయమని జగ్గారి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు.యువతలో దేశభక్తి, సామాజిక బాధ్యత, జాతీయ భావాలను మరింత పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం కేవలం ఒక పండుగగా కాకుండా, దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకునే సందర్భంగా ప్రతి ఒక్కరూ భావించాలని ఆయన సూచించారు. జాతీయ సమైక్యత, దేశభక్తి, సామాజిక బాధ్యత వంటి విలువలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో తిరంగా ర్యాలీలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.భారీగా పాల్గొన్న బీజేపీ నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య, జిల్లా జనరల్ సెక్రెటరీ జగ్గారి శ్రీధర్ రెడ్డి, చిన్నంబావి మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య, ఓబీసీ మోర్చా కార్యదర్శి మేకల చెన్నయ్య యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి సంపత్‌కుమార్, మండల ప్రధాన కార్యదర్శి గణేష్ రెడ్డి, ఎం. లింగస్వామి, కిరణ్, వెంకటస్వామి, మండ్ల గోపాల్, ఎన్. బాలయ్య నాయుడు తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తిరంగా యాత్రను విజయవంతం చేశారు.

# ప్రభుత్వ విద్యను కార్పొరేట్ స్థాయికి తీసుకెళ్తాం..

- నాణ్యమైన విద్యే విద్యార్థులకు అందించే గొప్ప ఆస్తి
- వనపర్తి ప్రభుత్వ ఇంటర్ కళాశాలలో నోటు పుస్తకాల పంపిణీలో ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 14 (ప్రజాజ్యోతి): ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేసి ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్య అందించడమే



కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. శుక్రవారం వనపర్తి ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేసి వారితో మాట్లాడారు. విద్యార్థులకు ఆస్తులు కూడబెట్టడం కంటే నాణ్యమైన విద్యను అందించడమే తల్లిదండ్రులు, ప్రభుత్వం చేయగలిగే గొప్ప మేలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. తెలంగాణలో విద్యాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక వసతులు, విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు భారీగా నిధులు కేటాయిస్తూ చర్యలు చేపడుతోంద న్నారు. విద్యారంగంలో ముందున్న దేశాల్లోని ఉత్తమ విధానాలను తెలంగాణలో అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందని చెప్పారు. విద్యార్థులకు ఆధునిక విద్యతో పాటు నైపుణ్యాలు, సాంకేతిక పరిజ్ఞానం అందించడమే లక్ష్యమన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులు సైతం కార్పొరేట్ విద్యార్థులతో సమానంగా పోటీపడేలా ప్రభుత్వ విద్యా వ్యవస్థను తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల భవిష్యత్తే రాష్ట్ర భవిష్యత్తని, వారిని రేపటి బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వినోద్‌కుమార్, మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్‌గౌడ్, జిల్లా నాయకులు బ్రహ్మంచారి, పట్టణ అధ్యక్షుడు కదిరే రాములు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జ్వరంతో వస్తే మలేరియా, డెంగ్యూ పరీక్షలు తప్పనిసరి

వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 14 (ప్రజాజ్యోతి): ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన వైద్య సేవలను సకాలంలో అందించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించి వైద్య సేవలు, మౌలిక వసతులు, రోగులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాలను సందర్శించిన కలెక్టర్ స్ట్రెచర్లు, వీల్‌చైర్ల వినియోగంపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. డ్యూటీ డాక్టర్ల గది నిర్వహణను పరిశీలించారు. అనంతరం దివ్యాంగుల ప్రత్యేక గుర్తింపు కార్డుల (యూడీఐడీ) కేంద్రాన్ని సందర్శించి వైద్య పరీక్షల ప్రక్రియను పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న యూడీఐడీ దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సీటీ స్కాన్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్..

రోగులు, వారి సహాయకులు వేచి ఉండేందుకు కేంద్రం వద్ద షెడ్డు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆసుపత్రిలోని వైద్య సేవలు, మౌలిక వసతులు, అదనపు సౌకర్యాలపై ఆరోగ్యశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జ్వరంతో వచ్చే ప్రతి రోగికి మలేరియా, డెంగ్యూ పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలని, టీబీ పరీక్షలను కూడా పెంచాలని ఆదేశించారు. ఆసుపత్రిలో చేపట్టాల్సిన మరమ్మతులు, అదనపు సౌకర్యాలు, అవసరమైన వైద్య పరికరాలపై పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని సూచించారు. రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన చర్యలను వెంటనే చేపట్టాలని ఆదేశించారు.

పాముకాటు ఘటనపై సీరియస్

మదనాపురం మండలంలో ఇటీవల పాముకాటుతో బాలుడు మృతిచెందిన ఘటనపై కలెక్టర్ తీవ్రంగా స్పందించారు. ఘటనపై పూర్తి నివేదిక సమర్పించాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. జిల్లాలో పాముకాటుతో ఒక్క మరణం కూడా సంభవించకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.
పాముకాటుతో అత్యవసరంగా ఆసుపత్రికి వచ్చే వారికి వెంటనే చికిత్స అందించి అవసరమైన ఇంజక్షన్లు వేసి ప్రాణాపాయం నుంచి కాపాడాలని ఆదేశించారు. కార్యక్రమంలో జీహెచ్ సూపరింటెండెంట్ చంద్రమోహన్, వైద్య అధికారులు జావేద్ తదితరులు పాల్గొన్నారు.

# భూ సేకరణ ను అడ్డుకుంటాం

-బిఆర్ఎస్ నాయకుడు నాగం శశిధర్ రెడ్డి

నాగర్ కర్నూల్ : ఆగస్ట్ 14 (ప్రజా జ్యోతి)
డిండి ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా మండల పరిధిలోని మంతటి గ్రామంలో పంట పొలాలను ధ్వంసం చేసి భూ సేకరణ చేసేందుకు



ప్రయత్నిస్తే అడ్డుకొని తీరుతామని బి.ఆర్.ఎస్ నాయకుడు నాగం శశిధర్ రెడ్డి హెచ్చరించారు.శుక్రవారం మం తటి గ్రామంలోని పంట పొలాలను పరిశీలించి ఈ సందర్భంగా మాట్లాడుతూ అనేక మంది రైతులు డంపింగ్ యార్డ్ కోసం సుమారు 125 ఎకరాల భూమిని తీసుకుంటామని బెదిరిస్తున్నారని ఎట్టి పరిస్థితుల్లో భూమిని ఇచ్చేది లేదని డిండి ప్రాజె క్టుకు నీటి తరలించేందుకు ఎస్ఎల్బీసీతో పాటు అనేక ప్రత్యామ్నాయ మార్గాలు ఉన్నప్పటికీ ఇక్క డి నుండి నీటిని తరలించి రైతుల నోట్లో మట్టి కొ ట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తు న్నారని జిల్లా ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు ఏం చేస్తు న్నారని నిలదీశారు.రైతులు తమ



వ్యవసాయ పొ లంలో రెండు పంటలు వేస్తూ జీవనం సాగిస్తుంటే డంపింగ్ యార్డ్ కోసం భూమిని సేకరించడం దారుణమని విమర్శించారు.

# పార్టీ విధేయులకు సముచిత గౌరవం: డీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి

వనపర్తి, ఆగస్టు 14 (ప్రజాజ్యోతి):
పార్టీ కోసం క్షేత్రస్థాయిలో పనిచేసిన విధేయులకు కాంగ్రెస్‌లో సముచిత గౌరవం ఉంటుందని డీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు. శుక్రవారం వనపర్తిలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన జిల్లా ఎగ్జిక్యూటివ్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సమావేశానికి హాజరయ్యారు. పార్టీ



సంస్థాగత బలోపేతం, క్షేత్రస్థాయిలో కార్యక్రమాల అమలు, కమిటీల పనితీరు, కార్యకర్తల సమన్వయంతో ముందుకు సాగాలని శివసేన రెడ్డి సూచించారు. రాష్ట్ర అధిష్ఠానం ఇచ్చిన ఆదేశాలను పరిగణనలోకి తీసుకుని క్షేత్రస్థాయిలో పనిచేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ నూతన జిల్లా కార్యాలయానికి భూమిపూజతో పాటు పలు అంశాలపై సమావేశంలో చర్చించారు. పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ చురుగ్గా పనిచేయాలని సూచించిన ఆయన.. ఎస్ఐఆర్ ప్రక్రియలో పనిచేసిన మండల అధ్యక్షులు, ఇన్‌చార్జిలను అభినందించారు. వారం రోజుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళా, యువజన కాంగ్రెస్, విద్యార్థి విభాగాలకు సంబంధించిన పూర్తి కమిటీలను ప్రకటిస్తామని తెలిపారు. సమావేశంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తిరుపతయ్య, సాయి చరణ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బ్రహ్మం, మున్సిపల్ చైర్‌పర్సన్లు మాధవి, శ్రీనివాస్‌గౌడ్, అధికార ప్రతినిధి వెంకటేష్, జిల్లా కమిటీ సభ్యులు చీర్ల జనార్దన్, బి.కృష్ణ, పట్టణ అధ్యక్షుడు రాములు, మండల అధ్యక్షులు రవికిరణ్, రామిరెడ్డి, దయాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాలకు డ్రమ్ సెట్ వితరణ

నాగర్ కర్నూల్ : ఆగస్ట్ 14(ప్రజా జ్యోతి):
నాగర్‌కర్నూల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ మున్సిపల్ పరిధిలోని దేశిటిక్యాల గ్రామ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ అధ్యక్షులు అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ గవర్నర్ రాధాకృష్ణ చేతుల మీదుగా డ్రమ్ సెట్ అందజేశారు.ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడు తూ



గతంలో నిర్వహించిన నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని డ్రమ్ సెట్ కావాలని కోరడం జరిగిందని ఆ మేరకు డ్రమ్ సెట్ అంద జేశామని ప్రభుత్వం పేద విద్యార్థులకు అనేక సౌకర్యాలు కల్పిస్తున్న దని,వాటిని ఉపయో గించుకొని విద్యార్థులు మంచిగా చదువుకొని భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని అన్నారు.కార్యక్ర మంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి పరమేశ్వర్ రెడ్డి, కోశాధికారి ప్రేమ్ కుమార్ రెడ్డి,కాబినెట్ సభ్యులు దొడ్ల రాజవర్ధన్ రెడ్డి,డాక్టర్.తెప్ప శ్రీనివాస్,మాజీ అధ్యక్షులు చంద్ర శేఖర్ రెడ్డి,రామకృష్ణారెడ్డి ప్రధా నోపాధ్యాయిని మంజుల,పాఠశాల ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్ ఫార్మార్!

నాగర్ కర్నూల్ : ఆగస్ట్ 14(ప్రజా జ్యోతి)
నాగర్ కర్నూల్ పట్టణంలోని సంత బజార్ రీడింగ్ రూమ్ సమీపంలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టు విపరీతంగా పెరిగి ప్రజలకు ఇబ్బందికరంగా,ప్రమా దకరంగా మారాయని,ప్రమాదాలు జరగక ముందే మున్సిపల్



అధికారులు,విద్యుత్ సిబ్బంది వెంటనే స్పందించి ట్రాన్స్ ఫార్మర్ చుట్టూఉన్న కంపచెట్లను తొలగించడమే కాకుండా,ప్రజల భద్రత దృష్ట్యా ట్రా న్స్‌ఫార్మర్ చుట్టూ రక్షణ కంచె (ఫెన్సింగ్) ఏర్పాటు చేయాలని మున్సిపల్ పాలకులను కాలనీ ప్రజలు విజ్ఞప్తి చేశారు.

# బీఆర్ఎస్ నేతలు హద్దులు దాటితే ఊరుకోం..!

- **ఓటమి బాధలో పిచ్చిపిచ్చి వ్యాఖ్యలు చేస్తే సహించం**
- **సంయమనం పాటిస్తున్నాం.. బలహీనులం కాదు**
- **పోతిరెడ్డిపాడుపై ఇప్పుడు ప్రేమ ఎందుకు?**
- **వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి హెచ్చరిక**

వనపర్తి, ఆగస్టు 14 (ప్రజాజ్యోతి):
బీఆర్ఎస్ మాజీ నాయకులు పనీపాట లేకుండా విహారయాత్రలు చేస్తూ ఇష్టారీతిన వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హెచ్చరించారు. ఎన్నికల ఓటమి నుంచి బయట పడలేక తప్పుడు సమాచారంతో కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. శుక్రవారం వనపర్తి జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పోతిరెడ్డిపాడు



ప్రాజెక్టుపై బీఆర్ఎస్ నేతలకు ఇప్పుడు ప్రేమ ఎందుకొచ్చిందని ప్రశ్నించారు. 2014–23 మధ్య బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు నిబంధనలకు మించి నీరు తరలిపోతుంటే ఎందుకు స్పందించలేదన్నారు. జూరాల ఎల్ఎంసీ, రాజీవ్ భీమా ఫేజ్–2, కేఎల్ఐ ద్వారా వనపర్తి నియోజకవర్గంలో 90,741 ఎకరాలకు సాగునీరు అందుతోందని, ఈ ప్రాజెక్టుల్లో ఎక్కువ భాగం గత కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో నిర్మించినవేనని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో వనపర్తి నియోజకవర్గానికి ఒక్క ఎకరా అదనంగా సాగునీరు అందించారా? అని సవాల్ చేశారు. పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం వదిలేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పాలమూరు ప్రాజెక్టుకు రూ.5 వేల కోట్లు, ఇతర పెండింగ్ బిల్లులకు రూ.4 వేల కోట్లు చెల్లించిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును తొందరపడి పూర్తి చేసి చివరకు సమస్యాత్మకంగా మార్చారని విమర్శించారు. కేటీఆర్ సిరిసిల్ల ఎమ్మెల్యే అని, తాను వనపర్తి ఎమ్మెల్యేనని మేఘారెడ్డి అన్నారు. ముఖ్యమంత్రిని ప్రతి విషయంలో విమర్శిస్తే చూస్తూ ఊరుకునేది లేదని, కేటీఆర్ ఏం తిస్మార్‌ఖాన్ కాదనీ హెచ్చరించారు. ముందుగా కవిత చేసిన వ్యాఖ్యలకు బీఆర్ఎస్ నేతలు సమాధానం చెప్పాలని, ఆ తర్వాతే కాంగ్రెస్ ప్రభుత్వంపై మాట్లాడాలని సూచించారు. ఆగస్టు 1న ఎల్లూరు, 2న సింగోటం–జొన్నలబొగుడ, 3న గుడిపల్లి రిజర్వాయర్ల నుంచి నీటిని విడుదల చేశామని తెలిపారు. ఒక్క రోజులో నాలుగు టీఎంసీల నీరు ఎలా పారుతుందో అవగాహన ఉన్నవారు చెప్పాలని, ప్రాజెక్టుల నిర్వహణపై అవగాహన లేకుండా మాట్లాడటం సరికాదన్నారు. ఓటర్ల జాబితా సవరణలో కాంగ్రెస్ బీఎల్ఏలు సమర్థంగా పనిచేశారని ఎమ్మెల్యే తెలిపారు.
డబుల్ ఓట్ల తొలగింపుతో వనపర్తి, పెబ్బేరు పట్టణాల్లో ఓట్ల సంఖ్య తగ్గిందన్నారు. వనపర్తి సెగ్మెంట్‌లో 86 శాతం ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయిందని చెప్పారు. ఈ నెలాఖరులో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ వనపర్తికి రానున్నారని వెల్లడించారు. అధికారంలో ఉన్నందున తాము సంయమనం పాటిస్తున్నామని, బలహీనులమని భావించవద్దని మేఘారెడ్డి అన్నారు. వ్యక్తిగత విమర్శలకు దిగితే కాంగ్రెస్ కార్యకర్తలు అదే స్థాయిలో స్పందిస్తారని హెచ్చరించారు. విమర్శకు ప్రతి విమర్శ ప్రజాస్వామ్యంలో సహజమేనని, హద్దులు దాటితే మాత్రం గట్టి సమాధానం తప్పదన్నారు. సమావేశంలో డీసీసీ అధ్యక్షుడు శివసేనారెడ్డి, మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్‌గౌడ్, పట్టణ అధ్యక్షుడు కదిరి రాములు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామప్పను సందర్శించిన జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్

### రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు





**వెంకటాపూర్/ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 14 ప్రజాజ్యోతి :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో ఉన్న ప్రపంచ ప్రసిద్ధిగాంచిన యూనెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్ శ్రావణమాసం శుక్రవారం పురస్కరించుకొని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ లు సాధారంగా ఆహ్వానించగా ఆయన రామలింగేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతేకాకుండా ఆయన పంచామృతాలతో రామ లింగేశ్వరస్వామికి అభిషేకం నిర్వహించారు. అనంతరం అర్చకులు శాలువాతో సన్మానించి వారికి స్వామి వారి ఆశీర్వచనాలు,తీర్థ ప్రసాదాలను అందజేశారు . ఈ కార్యక్రమంలో బాదం ప్రవీణ్ వెంట రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కోశాధికారి ఎలగందుల మోహన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమురవెల్లి హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రియా శిష్యుడు సాయి గౌడ్ జన్మదిన వేడుకలు



**రాయపర్తి ఆగస్టు 14 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మొరిపిరాల గ్రామానికి చెందిన మండల పార్టీ నాయకులు రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రియ శిష్యులు చిలువేరు సాయి గౌడ్ జన్మదినం సందర్భంగా శుక్రవారం బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో యూత్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, శాలువతో సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, రాయపర్తి మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, జయరాం తండా (కే) సర్పంచ్ లావుడ్యా నరేష్, మండల పార్టీ నాయకులు అశ్రఫ్ పాషా, పోగులకొండ వేణు, ఐత కుమార్, కుక్కల భాస్కర్, సంకినేని ఎల్లస్వామి, బల్లెం యాదగిరి, ఐత రవి, ఉబ్బని మధు, గారే నరేష్, ఐత జంపి, దేదావత్ వినోద్, గుండె రాకేష్, ఐత రాకేష్, సతీష్, రమాకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కమిటీలకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ కిట్‌లను పంపిణి

### ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి ఆగస్టు 14 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం పోతురెడ్డిపల్లె గ్రామంలో శుక్రవారం సీనియర్ నాయకురాలు చెంగల ఇంద్ర కుమారుడు రాజేష్ల కుమార్తె పుట్టినరోజు సందర్భంగా చిన్నారి ఆశీర్వదించి స్థానిక యూత్ అసోసియేషన్ సభ్యుల వినతి మేరకు,ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్'ఆధ్వర్యంలో క్రికెట్ కిట్ల ను పంపిణి చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు

పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, చందు రామ్, సంకినేని ఎల్లస్వామి, మచ్చ శ్రవణ్ పెండోట శివ, ఐత జంపి, గారే నరేష్, పీరని రాజు స్థానిక పార్టీ ముఖ్య నాయకులు మందపురి సతీష్ చెంగల ఇంద్ర రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి ఇందిరమ్మ కుట్టు మిషన్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### - సుగుణమ్మ సర్పంచ్ జగన్నాథ పెల్లి

**రాయపర్తి ఆగస్టు 14 ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగాప్రవేశపెడుతున్న ఇంటింటికి ఇందిరమ్మ కుట్టు మిషన్ పథకం(బిసి కార్పొరేషన్ -2026-27) ను ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ బద్దం సుగుణమ్మ తెలిపారు. జిల్లా రాయపర్తి మండలము జగన్నాథపల్లి గ్రామంలో ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఉపాది లేని బి సి మహిళల కోసం ఆర్థిక స్వావలంబన, స్వయం ఉపాధి, మహిళా సాధికారత ఇంటింటికీ ఇందిరమ్మ కుట్టు యంత్రం పథకం ప్రవేశ పెట్టిందని మిషన్ ను పొందేందుకు మహిళలు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవా లని కోరారు.చివరి తేది: 13/సెప్టెంబర్ /2026 కావున అర్హులైన మహిళలు దరఖాస్తు చేయవసుకోవాలని కోరారు. మహిళ సాధికారత కోసం ప్రభుత్వం పనిచేస్తున్నదని అన్నారు.

## రైతులు వర్మికంపోస్ట్ ఎరువులు వాడడం లాభాదాయకం, ఏవో ప్రియదర్శిని,



**శాయంపేట ఆగస్టు 14 ప్రజా జ్యోతి :** రైతులు ఇప్పుడున్న ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకొని వర్మీ కంపోస్టు ఎరువులు వాడడం లాభదా యకమని ఏవో ప్రియ దర్శిని అన్నారు. శుక్రవారం మండలం లోని ప్రగతి సింగారం గ్రామంలో బీసీఐ రైతులతో వావిలాకు కాషాయం తయారీ చేసి గ్రామంలోని బీసీఐ రైతులకు100 లీటర్లు ను పంపిణి చేశారు.

ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం వల్ల రసంపీల్చు పురుగుల బెడద ఎక్కువగా ఉన్న కారణంగా రైతులకు దిగుబడి తగ్గే ప్రమాదం ఉన్నందున రైతులు ఖర్చులు తగ్గించు కోవడం తో పాటు వాతావరణం మార్పులకు కారణమైయ్యే ఫర్టిలైజర్ మరియు పేస్టిసైడ్స్ తగ్గించుకోవాలని వాటి బదులుగా వావిలాకు కాషాయం వేపకషాయం వర్మీకంపోస్ట్ లాంటివి వాడుకొని లాభాలను పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీఐ ప్రజ్వల్ ప్రతినిధి షేక్ గౌస్ గ్రామ సర్పంచ్ మాదారపు సరోజన ఉపసర్పంచ్ దాసరి లక్ష్మారెడ్డి, మానస ఏ ఈ ఓ సానియా నవయుగ సొసైటీ డైరెక్టర్ కర్రు ఆదిరెడ్డి రైతులు సుధాకర్ రెడ్డి ఆదిరెడ్డి తిరుపతిరెడ్డి సమ్మిరెడ్డి కుమార్ రాజక్క రగోతం రెడ్డి ప్రజ్వల్ క్షేత్ర సిబ్బంది డి రవిచందర్ పోతు సునీల్ తరాల తిరుపతి బైకని ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి





### డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య..

**పరకాల, ఆగస్టు 14 ప్రజాజ్యోతి :** హనుమకొండ జిల్లా డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య శుక్రవారం పరకాల ఏరియా పరిధిలోని రాయపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించి వాటిని ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. పీహెచ్‌సీ పరిసరాల్లో పరిశుభ్రత, పారిశుద్ధ్యాన్ని కచ్చితంగా పాటించాలని, మందుల స్టాక్‌ను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఒకే రకమైన మందులకు వేర్వేరు ఎక్స్‌పైరీ తేదీలు ఉన్నప్పుడు ముందుగా గడువు ముగిసే మందులను ముందుగా వినియోగించేలా పాటించాలని సూచించారు. గడువు ముగిసిన మందులను నిబంధనల ప్రకారం సురక్షితంగా డిస్పోజ్ చేయాలని తెలిపారు. అనంతరం ఆపరేషన్ థియేటర్‌ను పరిశీలించిన డీఎంహెచ్ఓ పరికరాల పనితీరు, నిర్వహణ, పరిశుభ్రతను తనిఖీ చేశారు. ఆపరేషన్ థియేటర్‌లో ఎల్లప్పుడూ పరిశుభ్రమైన వాతావరణాన్ని కొనసాగిస్తూ, పరికరాలను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని డాక్టర్ అప్పయ్య ఆదేశించారు. ప్రతిరోజూ ఫీవర్ సర్వే నిర్వహించి జ్వర లక్షణాలు ఉన్న వారిని గుర్తించి అవసరమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. దోమల వృద్ధిని అరికట్టేందుకు క్రమం తప్ప కుండా డ్రై డే కార్యక్రమాలు నిర్వహించాలని, నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి లార్వాను తొలగించాలని, అవసరమైన ప్రాంతాల్లో టెమిఫాస్‌ను వినియోగించాలని తెలిపారు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పాలకవర్గాలు, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఫీల్డ్ సిబ్బంది, ఫీల్డ్ సూపర్‌వైజర్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కన్వర్జెన్స్ సమావేశాలు నిర్వహిస్తూ సీజనల్ వ్యాధులపై ప్రజలకు ముందస్తు అవగాహన కల్పించి, వ్యాధుల నివారణకు సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని తెలిపారు.

సిబ్బంది సమయపాలన పాటిస్తూ సమన్వయంతో ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని డీఎంహెచ్ఓ ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం లేదా అసమర్థతకు పాల్పడే వారిపై నిబంధనల ప్రకారం క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఈ తనిఖీలో స్థానిక మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వి. శ్రీనాథ్, హెచ్ఈఓ శిలగాని రాజ్‌కుమార్, ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ మాధవి, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఆసుపత్రి ఉంది.. వైద్యం లేదు!





### - పరకాల అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించాలి..
### - సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి బీజేపీ డిమాండ్లు..

**పరకాల ఆగస్టు 14 (ప్రజాజ్యోతి) :** పరకాల నియోజకవర్గ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు డిమాండ్ చేశారు. ఈనెల 16న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరకాల పర్యటనకు రానున్న నేపథ్యంలో బీజేపీ పరకాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశానికి పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ అధ్యక్షత వహించారు. పరకాలను విద్యా కేంద్రంగా అభివృద్ధి చేయాలని, మెడికల్, ఇంజనీరింగ్, నర్సింగ్ కళాశాలలు ఏర్పాటు చేయాలని కాళీ ప్రసాద్‌రావు కోరారు. ప్రస్తుతం ఉన్న పాలిటెక్నిక్ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాలగా అప్‌గ్రేడ్ చేయాలని సూచించారు.

100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తిస్థాయి వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని, అవసరమైన వైద్య పరికరాలు, మౌలిక వసతులు, రక్త పరీక్షలకు అవసరమైన రీఏజెంట్లు సమకూర్చాలని డిమాండ్ చేశారు.నడికూడ మండలానికి ప్రభుత్వ ఆసుపత్రి, పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని, ప్రొఫెసర్ జయశంకర్ సార్ స్వగ్రామమైన అక్కంపేటను రెవెన్యూ గ్రామంగా ఏర్పాటు చేయాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన జిల్లాల విభజనలో పరకాలకు అన్యాయం జరిగిందని, పరకాలను జిల్లాగా ఏర్పాటు చేయాలని అన్నారు. పరకాల అభివృద్ధిపై రాజకీయాలకు అతీతంగా మేధావులు, వైద్యులు, వ్యాపారులు, విద్యావేత్తలు, ప్రజా సంఘాలు, విలేకరులతో సమావేశం నిర్వహించి సూచనలు తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని కోరారు. బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ సిరంగి సంతోష్‌కుమార్ మాట్లాడుతూ.. పరకాల చారిత్రక ప్రాధాన్యత, అమరవీరుల త్యాగాలను గుర్తించి పరకాలను అమరవీరుల జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. గతంలో రేవంత్‌రెడ్డి టీడీపీలో ఉన్న సమయంలో పరకాల జిల్లా సాధన కోసం జేఏసీ నాయకులు వినతిపత్రం అందజేసిన విషయాన్ని గుర్తుచేశారు.

ప్రస్తుతం ముఖ్యమంత్రి హోదాలో పరకాల ప్రజల చిరకాల కోరికను నెరవేర్చాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు ఆర్.పి. జయంత్ లాల్, దేవునూరి మేఘనాథ్, పరకాల కౌన్సిలర్లు కుక్కల విజయ్, పూర్ణాచారి, ఆకుల శ్రీధర్, జిల్లా కోశాధికారి ఎర్ర రామన్న, రాష్ట్ర నాయకులు కాచం గురు ప్రసాద్, మండల అధ్యక్షులు ఎరుకల దివాకర్, కాసగాని రాజ్ కుమార్, ఉప్పుల శ్రీకాంత్ రెడ్డి, జాగీరపు రాంప్రసాద్, దేవరుప్పుల చంద్రమోహన్, లాడెల ప్రభాకర్, కొంగ రవి, పరకాల పట్టణ ఉపాధ్యక్షులు మిడిదొడ్డి నరేష్, ప్రధాన కార్యదర్శులు సంగా పురుషోత్తం, పాలకుర్తి తిరుపతి, దంచనాదుల కిరణ్, జిల్లా నాయకులు ఉడుత చిరంజీవి, దుబాసి కృష్ణ ప్రసాద్, మాజీ మున్సిపల్ చైర్మన్ మార్త రాజభద్రయ్య, మాజీ కౌన్సిలర్ కొలనుపాక భద్రయ్య, బాసాని సోమరాజు, దంచనాదుల సత్యనారాయణ, మెంతుల సురేష్, వెలిశెట్టి శారద, బూత్ అధ్యక్షులు పిట్ట కిషోర్, ముత్యాల దేవేందర్, బొచ్చు నరేందర్, రంతు, ప్రదీప్ రెడ్డి, శ్రవణ్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బచ్చన్నపేట గ్రామంలో పలు కుటుంబాలను కలిసి పరామర్శించిన ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధ్యక్షులు పైస రాజశేఖర్





**బచ్చన్నపేట అగస్టు 14 (ప్రజా జ్యోతి) :** ఇటీవల గుండెపోటుతో మరణించిన మాజీ సర్పంచ్ కొండ సిద్దయ్య కుటుంబాన్ని అదే విదంగా అనారోగ్యంతో మరణించిన దాచేపల్లి కిషన్ కుటుంబ సభ్యులను ఎమ్మార్పీ ఎస్.మాజీ జిల్లా అధ్యక్షులు పైస రాజశేఖర్ కలిసి పరామర్శించారు. ఆయా కుటుంబ సభ్యులను ఓదార్చి, వారి దుఃఖంలో తాము కూడా భాగస్వాముల మని తెలిపారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ క్లిష్ట సమయంలో వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.అనంతరం గందమల్ల జంపయ్య ప్రమాదవశాత్తు కింద పడి కాలు విరగగా వారిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని మనోధైర్యాన్ని ఇచ్చి అన్ని విధాలా అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి అల్వాల రాజు, కర్రె నరేష్,మాజీ సర్పంచ్ గందమల్ల ఇస్తారి, రాగిశెట్టి అబ్బా సాయిలు, బవాండ్ల పల్లి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## దామెరలో దేశభక్తి వెల్లువ... ఘనంగా తిరంగా ర్యాలీ





**దామెర, ఆగస్టు 14 (ప్రజాజ్యోతి) :** భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి పిలుపు మేరకు "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమంలో భాగంగా దామెర మండల కేంద్రంలో ప్రజలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, నాయకులు సమిష్టిగా ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. మండల అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్ నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమం శుక్రవారం దేశభక్తి నినాదాలతో ఉత్సాహభరి తంగా సాగింది. ఈ కార్యక్రమానికి గురిజాల శ్రీరామ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తిని, జాతీయ సమైక్యతను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. త్రివర్ణ పతాకం భారతదేశ స్వాతంత్ర్య పోరాటం, త్యాగం, ఐక్యతకు ప్రతీక అని అన్నారు. "విద్యార్థులే దేశ భవిష్యత్తు. వారి శక్తి, ప్రతిభ, క్రమశిక్షణ, దేశభక్తితోనే భారత్ మరింత శక్తివంతమైన దేశంగా ఎదుగుతుంది" అని గురిజాల శ్రీరామ్ రెడ్డి అన్నారు. విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే దేశభక్తి, జాతీయ భావాలను పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దామెర పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ యాకయ్య మాట్లాడుతూ, జాతీయ జెండా పట్ల ప్రతి ఒక్కరూ గౌరవాన్ని కలిగి ఉండాలని, యువత మరియు విద్యార్థులు దేశభక్తి, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతను అలవర్చు కోవాలని పిలుపునిచ్చారు. దేశ రక్షణ కోసం సరిహద్దుల్లో సైనికులు చేస్తున్న త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని, వారి స్ఫూర్తితో దేశ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని అన్నారు. ఇలాంటి జాతీయ స్ఫూర్తిని పెంపొం దించే కార్యక్రమాల్లో ప్రజలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం అభినందనీయమని పేర్కొన్నారు. త్రివర్ణ పతాకాలను చేతబూనిన విద్యార్థులు "భారత్ మాతా కీ జై", "వందే మాతరం" అంటూ చేసిన నినాదాలతో దామెర మండల కేంద్రం మార్మోగింది. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను, దేశ సరిహద్దుల్లో ప్రాణత్యాగం చేసిన అమర జవాన్ల సేవలను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా వేల్పుల రాజ్ కుమార్ మాట్లాడుతూ..

"ప్రతి ఇంటా త్రివర్ణం... ప్రతి గుండెలో దేశభక్తి" అనే స్ఫూర్తితో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దేశం కోసం త్యాగం చేసిన మహనీయులను స్మరించుకోవడంతో పాటు దేశ ఐక్యత, సమగ్రత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దామెర పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ యాకయ్య, పోలీస్ సిబ్బంది, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రాజేష్ సార్, సుదర్శన్ సార్, పసరుగొండ సర్పంచ్ కొట్టే శ్రీవాణి రమేష్, కోగిల్వాయి సర్పంచ్ చుక్క వనిత--మహేందర్, నాయకులు మాదారపు రతన్ కుమార్, పిట్టల రమేష్, సూర చందర్, గండు ముఖేష్, పాలకుర్తి శ్రీలత, మెరుగు శ్రీనివాస్, చెక్క సతీష్, ముత్యాల రాజశేఖర్ గౌడ్, కన్నె కొమురయ్య, అన్నబోయిన రోహిత్, కాశెట్టి ప్రశాంత్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికుల నిరసన

### - మూడేళ్లుగా కొనసాగుతోన్న వరంగల్ జిల్లా కేంద్ర కొత్త బస్టాండ్ నిర్మాణ పనులు
### - తాత్కాలిక రేకుల షెడ్డుతో ప్రయాణికుల ఇబ్బందులు



**వరంగల్, ఆగస్టు 14 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ నిర్మాణం ఆలస్యంపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం సామాజిక కార్యకర్త చందర్ రెడ్డి ఆధ్వర్యంలో కొంత మంది ప్రయాణికులు వరంగల్ జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు. కొత్త బస్టాండ్ నిర్మాణం ప్రారంభమై మూడేళ్లవుతున్నా నిర్మాణ పనుల్లో 20% శాతం పనులు కూడా పూర్తి కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రయాణికుల కోసం ఏర్పాటు చేసిన తాత్కాలిక రేకుల షెడ్డుతో వర్షం వచ్చినప్పుడల్లా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. ఈ తాత్కాలిక రేకుల షెడ్డుకన్నా బర్ల, గొర్ల షెడ్డులైనా నయం అని ఎద్దేవా చేశారు. ప్రయాణికులు ఇంతలా ఇబ్బంది పడుతున్నా పాలకులకు, అధికారులకు, నాయకులకు దున్నపోతు మీద వాన పడ్డట్లుగా, చెవిటోడి ఎదుట శంకు ఊది ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై తక్షణమే స్పందించకంటే ఈ నెల 20న కూడా కార్యాలయం ఎదుట ఒక రోజు ఒంటరి నిరాహార నిరసన దీక్ష చేపట్టనున్నట్లు సామాజిక కార్యకర్త చందర్ రెడ్డి పాలకులను, అధికారులను హెచ్చరించారు.

## బాధిత కుటుంబాలకు అండగా 'చల్లా ధర్మారెడ్డి'



**ఆత్మకూరు, అగస్టు 14 (ప్రజాజ్యోతి) :** ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన సముద్రాల విజేందర్ తండ్రి మొగిళి ఇటీవల మృతి చెందగా, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శుక్రవారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మొగిళి చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతుడి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. కుటుంబంలో పెద్ద దిక్కును కోల్పోవడం బాధాకరమని, ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచించారు. మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రేవూరి సుధాకర్ రెడ్డి, పూజరి రామ్ గోపాల్, భాషబోయిన సాగర్, గండు రాము, ఎర్ర తిరుపతి రెడ్డి, నత్తి సుధాకర్, కరివేద మహేందర్ రెడ్డి, రవిందర్, భాషబోయిన పైడి, కార్యకర్తలు, యువజన నాయకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## కాజీపేట ఆర్ఓబీ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి..

### - పనుల జాప్యంలో అలసత్వాన్ని సహించేది లేదు..
### - జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి.





**హనుమకొండ జిల్లా ప్రతినిధి ఆగస్టు 14 ప్రజాజ్యోతి :** కాజీపేటలో నూతనంగా నిర్మిస్తున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబీ) పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. కాజీపేటలో కొనసాగుతున్న ఆర్ఓబీ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిర్మాణ పనులను పూర్తి చేసేందుకు ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించుకోవాలని సూచించారు. పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా, సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తూ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పనుల జాప్యంలో అలసత్వాన్ని ఎంతమాత్రం సహించేది లేదని కాంట్రాక్టర్లను హెచ్చరించారు. నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేసేలా అధికారులు నిత్యం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆర్అండ్‌బీ ఎస్ఈ సురేష్ బాబు, ఆర్ఓబీ నిర్మాణ పనుల పురోగతిని, ఇప్పటివరకు పూర్తయిన పనులు, కొనసాగుతున్న పనుల వివరాలను కలెక్టర్ కు వివరించారు. ఈఈ దేవిక, కాంట్రాక్టర్లు. తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వనం విధ్వసం చేసినవారి పై చర్యలు తీసుకోవాలి

## బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కిష్ట పాటి అంజిరెడ్డి

పాలకవీడు, ఆగష్టు 14(ప్రజా జ్యోతి ):
పాలకీడు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఉన్నపల్లె ప్రకృతి వనం ధ్వసం చేస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారు బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కె.



అంజిరెడ్డి ప్రశ్నించడం జరిగింది. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతి గ్రామానికి పార్క్ ఉండాలనే ఉద్దేశంతో కెసిఆర్ సుమారు నాలుగు లక్షలతో ప్రకృతి వనం నిర్మించడం జరిగింది, కేజీబీవీ ప్రహరీ కోసం చెట్లను ధ్వసం చేయడం దుర్మర్గమైన చర్య బాద్యుల పై కఠిన చర్యలు తీసుకొని చెట్లను తొలగించిన ప్రదేశం లో మొక్కలు నటించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిగూడెం సర్పంచ్ నాగయ్య,బిఆర్ఎస్ నాయకులు, సైదులు,హరి నాయక్, గణపతి రెడ్డి, విజయ్,లక్ష్మి నారాయణ, దాదే ఖాన్, రాజు రాథోడ్,తదితరులు పాలుగోన్నారు.

# భార్యాభర్తల జంట హత్య కేసు 24 గంటల్లో ఛేదన

## సీసీ కెమెరాలు,సాంకేతిక ఆధారాలతో నిందితుల గుర్తింపు ఇద్దరి అరెస్ట్

## నిందితుల్లో మోతే పోలీస్‌స్టేషన్ కానిస్టేబుల్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 14(ప్రజాజ్యోతి):
మోతే పోలీస్‌స్టేషన్ పరిధిలో సంచలనం సృష్టించిన భార్యాభర్తల జంట హత్య కేసును సూర్యాపేట జిల్లా పోలీసులు 24 గంటల్లోనే ఛేదించారు.సీసీ కెమెరా ఫుటేజీ,సాంకేతిక ఆధారాలు,స్థానికుల సమాచారాన్ని సమన్వయం చేసుకుని నిందితులను గుర్తించి అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు.శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్పీ కేసు దర్యాప్తు,నిందితుల అరెస్ట్,స్వాధీనం చేసుకున్న వస్తువుల వివరాలను వెల్లడించారు.

### జాతీయ రహదారి సమీపంలో మృతదేహాల గుర్తింపు

మోతే మండల కేంద్రం శివారులో జాతీయ రహదారి 365బీబీ ఫ్లైఓవర్‌కు సుమారు 200 మీటర్ల దూరంలోని వ్యవసాయ భూమిలో కాళ్లు కనిపించే విధంగా మృతదేహాలను పాక్షికంగా పాతిపెట్టినట్లు గురువారం ఉదయం స్థానికుల ద్వారా పోలీసులకు సమాచారం అందింది.సమాచారం అందుకున్న వెంటనే కోదాడ డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి,మునగాల సీఐ రామకృష్ణారెడ్డి,స్థానిక ఎస్ఐ లచ్చిరెడ్డి సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు.గ్రామ అధికారుల సమక్షంలో మృతదేహాలను వెలికితీసి పరిశీలించగా మోతే మండలం బిక్యాతండాకు చెందిన హలావత్ నాగులు,ఆయన భార్య హలావత్ బూబాగా గుర్తించారు.ఎస్పీ నరసింహ కూడా సంఘటనా స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు అధికారులకు పలు సూచనలు చేశారు.

### సీసీ కెమెరాల ఆధారంగా నిందితుల గుర్తింపు

కేసును ఛేదించేందుకు కోదాడ డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి,సూర్యాపేట డీఎస్పీ ప్రసన్నకుమార్,మునగాల సీఐ రామకృష్ణారెడ్డి,సీసీఎస్ అధికారుల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు.దర్యాప్తులో భాగంగా పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరాలను పరిశీలించగా రెండో నిందితుడు జిల్లేపల్లి సుందర్ అనుమానాస్పదంగా కదులుతున్న దృశ్యాలు పోలీసులకు లభించాయి.సీసీ కెమెరా ఫుటేజీతో పాటు సాంకేతిక ఆధారాలు,స్థానికుల సమాచారాన్ని విశ్లేషించిన పోలీసులు నిందితులను గుర్తించారు.శుక్రవారం ఉదయం సుమారు 8 గంటల సమయంలో సూర్యాపేట కొత్త బస్టాండ్ వద్ద ప్రధాన నిందితుడు ఎం.డి. షరీఫ్, మరో నిందితుడు జిల్లేపల్లి సుందర్‌ను అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు.

### డబ్బుల వ్యవహారమే హత్యలకు కారణం

పోలీసుల ప్రాథమిక దర్యాప్తు ప్రకారం మోతే గ్రామానికి చెందిన సుందర్‌కు మోతే పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న ఎం.డి.షరీఫ్‌తో పరిచయం ఉంది.సుందర్



ద్వారా నాగులు,బూబా దంపతులకు షరీఫ్‌తో పరిచయం ఏర్పడి సాన్నిహిత్యం పెరిగింది.కుటుంబ అవసరాల నిమిత్తం బూబా,నాగులు దంపతులు కోరడంతో షరీఫ్ సుమారు రూ.3 లక్షలు ఇచ్చినట్లు పోలీసులు తెలిపారు.ఆ మొత్తాన్ని తిరిగి చెల్లించే విషయంలో ఇరువర్గాల మధ్య వివాదం ఏర్పడినట్లు పేర్కొన్నారు.డబ్బులు తిరిగి ఇవ్వాలని షరీఫ్ ఒత్తిడి చేయగా,తనపై అట్రాసిటీ కేసులు పెడతామని దంపతులు బెదిరించినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది.దీంతో వారిని హత్య చేయాలని షరీఫ్ నిర్ణయించుకుని సుందర్ సహకారం కోరినట్లు పోలీసులు తెలిపారు.

### పథకం ప్రకారం హత్య

పోలీసుల వివరాల ప్రకారం గొర్రెల రుణం ఇప్పిస్తామని నమ్మించి,రుణం కోసం గొర్రెలు ఉన్నట్లు చూపించాల్సి ఉంటుందని నాగులు,బూబాలను నిందితులు నమ్మించారు.గొర్రెల కోసం నీటి వసతి,ఎరువు కోసం గుంత అవసరమని చెప్పి మోతే గ్రామ శివారులోని వ్యవసాయ భూమి వద్దకు వారిని తీసుకెళ్లేందుకు పథకం రూపొందించారు.ఈ క్రమంలో ఆగస్టు 11 రాత్రి ముందుగా నాగులను మోటార్‌సైకిల్‌పై తీసుకెళ్లి జాతీయ రహదారి 365బీబీ ఫ్లైఓవర్ సమీపంలోని వ్యవసాయ భూమి వద్దకు తీసుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు.గుంత తవ్వించే క్రమంలో వెనుక నుంచి గుదిబండతో తలపై దాడి చేయడంతో నాగులు అక్కడికక్కడే మృతి చెందినట్లు దర్యాప్తులో వెల్లడైంది.అనంతరం మృతదేహాన్ని గుంతలో పాతిపెట్టినట్లు పోలీసులు తెలిపారు.కొంత సమయం తరువాత బూబాను కూడా అదే ప్రాంతానికి తీసుకెళ్లి హత్య చేసి,ఆమె మృతదేహాన్ని గుంతలో పాతిపెట్టినట్లు పోలీసులు వెల్లడించారు.ఆమె వద్ద ఉన్న ఆభరణాలను కూడా నిందితులు తీసుకెళ్లినట్లు తెలిపారు.

### నిందితుల నుంచి కీలక వస్తువుల స్వాధీనం

నిందితులను విచారించగా నేరాన్ని అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు.వారి వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన గుదిబండ,ఏ-1 షరీఫ్‌కు చెందిన మోటార్‌సైకిల్,రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.నిందితులను కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించనున్నట్లు ఎస్పీ తెలిపారు.

### పోలీసు బృందాలకు అభినందనలు

కేసును వేగంగా ఛేదించడంలో కీలకంగా పనిచేసిన కోదాడ డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి,సూర్య ాపేట డీఎస్పీ ప్రసన్నకుమార్,మునగాల సీఐ రామకృష్ణారెడ్డి,సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్,స్థానిక ఎస్ఐ లచ్చిరెడ్డి,సీసీఎస్ ఎస్ఐలు సాయిరాం,హరికృష్ణతో పాటు సీసీఎస్ సిబ్బందిని ఎస్పీ నరసింహ అభినందించారు.ఉత్తమ పనితీరు కనబరిచిన పోలీసు సిబ్బందికి రివార్డులు అందజేసినట్లు తెలిపారు.

# కామ్రేడ్ బూరుగు అంజయ్య జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకం

కట్టంగూర్ ఆగస్టు 14 ప్రజా జ్యోతి
కట్టంగూర్: తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఉమ్మడి నల్లగొండ జిల్లా సీనియర్ నాయకుడు కామ్రేడ్ బూరుగు అంజయ్య 24వ వర్ధంతి సభ ఈదులూరు గ్రామంలోని బూరుగు అంజయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. కా. గజ్జి రవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీనియర్ కార్యకర్త చింతల అంజయ్య ఎర్రజెండాను ఆవిష్కరించారు. అనంతరం అంజయ్య విగ్రహానికి జిల్లా కార్యదర్శి సాగర్, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి అంబటి చిరంజీవి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సభలో జిల్లా కార్యదర్శి సాగర్ మాట్లాడుతూ.. కామ్రేడ్ బూరుగు అంజయ్య ప్రజా జీవితం నేటి యువతరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. నిజాం నవాబు అరాచక పాలనతో పాటు గ్రామాల్లో పటేల్, పట్వారీలు, దొరల దోపిడీ, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా అంజయ్య ధైర్యంగా పోరాటం చేశారని తెలిపారు. బానిసత్వాన్ని ఎదిరించి ప్రజలను చైతన్యపరిచి పోరాటాల వైపు నడిపించారని పేర్కొన్నారు. ఈదులూరు గ్రామానికి సుమారు 45



సంవత్సరాలు ఏకగ్రీవ సర్పంచ్‌గా ఎన్నికై గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. చుట్టుపక్కల గ్రామాల్లో భూమి సమస్యలపై రైతులు, వ్యవసాయ కూలీలను ఐక్యం చేసి అనేక పోరాటాలకు నాయకత్వం వహించారని అన్నారు. "దున్నేవానికే భూమి" అనే నినాదంతో ఎర్రజెండా నాయకత్వంలో జరిగిన పోరాటాల్లో అంజయ్య కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. అంజయ్య ఆశయాలను కొనసాగించడమే ఆయనకు నిజమైన నివాళి అని, ఆయన స్మారకార్థం నిర్మించిన విజ్ఞాన కేంద్రాన్ని మరింత అభివృద్ధి చేసి ప్రజలకు ఉపయోగపడేలా తీర్చిదిద్దాలని సాగర్ అన్నారు. అంజయ్య ఆశయాలు, ప్రజా ఉద్యమాల చరిత్రను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి అంబటి చిరంజీవి, ఉపాధ్యక్షుడు గజ్జి రవి మాట్లాడుతూ.. అంజయ్య అందించిన రాజకీయ చైతన్యంతో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రైతులు, కార్మికులు, పేదలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఐక్యంగా పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. యువత, విద్యార్థులు ప్రజా సమస్యలపై చైతన్యంతో ముందుకు రావాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ, ఏఐకేఎంఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొని కామ్రేడ్ బూరుగు అంజయ్యకు ఘనంగా నివాళులర్పించారు.

# శ్రీశైలం నీటిని తెలంగాణకు వినియోగించాలి

## తెలంగాణ రైతాంగాన్ని ఆదుకోవాలి

## క్రిస్టిపాటి అంజిరెడ్డి

పాలక వీడు, ఆగష్టు 14(ప్రజా జ్యోతి ):
పాలకీడు మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి,నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి ఆదేశానుసారం, శుక్రవారం రోజున మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గుడు గుంట్ల పాలెం మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు క్రిష్టిపాటి అంజిరెడ్డి మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. శ్రీశైలం ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేసి తెలంగాణ రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. శ్రీశైలం ప్రాజెక్టులో నీటి లభ్యత ఉన్నప్పటికీ పోతిరెడ్డిపాడు ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు నీటిని తరలించుకుపోతుంటే తెలంగాణ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. తెలంగాణ రైతుల ప్రయోజనాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, కానీ ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని ఆరోపించారు. పోతిరెడ్డిపాడు ద్వారా నీటి తరలింపుపై ఉమ్మడి నల్లగొండ జిల్లా మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పష్టమైన వైఖరి ప్రకటించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతులకు సాగునీరు అందకుండా చేసి ఆంధ్రా రైతులకు నీటిని తరలించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కృష్ణా జలాల విషయంలో తెలంగాణ హక్కులను కాపాడటంలో ప్రభుత్వం విఫలమవుతోందని విమర్శించారు. కేఆర్ఎంబీ అనుమతులు లేకుండా ఆంధ్రప్రదేశ్ నీటిని వినియోగిస్తోందని ఆరోపించారు , ఇదే అంశాన్ని బీఆర్ఎస్ మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు. ప్రస్తుతం రైతులు సాగునీటి కోసం ఎదురుచూస్తున్నారని, ప్రాజెక్టుల్లో నీటి నిల్వలను సక్రమంగా వినియోగించకపోతే భవిష్యత్‌లో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి వస్తుందని అన్నారు. రైతుల పంటలు ఎండిపోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టుల నీటి వినియోగంపై ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని, తెలంగాణకు రావాల్సిన కృష్ణా జలాలపై రాజీ



పడవద్దని సూచించారు. రైతాంగ ప్రయోజనాలను దెబ్బతీసే నిర్ణయాలను బీఆర్ఎస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని స్పష్టం చేశారు. తెలంగాణ రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని, ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే రైతులు, బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు... ఈ కార్యక్రమం లో ప్యాక్స్ చైర్మన్ యార్రెడ్ల సత్యనారాయణ రెడ్డి, పసుపులేటి సైదులు.సర్పంచ్ లు గణపతి రెడ్డి మంద నాగయ్య, ఉప సర్పంచ్ సక్రు నాయక్, హరి నాయక్ పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కుల కోసం ఐజేయూ నిరంతర పోరాటం: జిల్లా ప్రధాన కార్యదర్శి శంకరమంచి రవీందర్ శర్మ

- తుంగతుర్తి నూతన మండల కమిటీ ఎన్నిక పట్ల హర్షం.
- మండల నూతన అధ్యక్షుడిగా పూసపెల్లి యాదగిరి

తుంగతుర్తి, ఆగస్టు 14,(ప్రజా జ్యోతి): జర్నలిస్టుల సమస్యలపై టి యు డబ్ల్యు జే ఐ జేయు నిరంతర పోరాటం చేస్తుందని జిల్లా ప్రధాన కార్యదర్శి శంకరమంచి రవీందర్ శర్మ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని డిఆర్ ఫంక్షన్ హాల్లో నూతన కమిటీని, రాష్ట్ర ఐజ యు ఆదేశాల మేరకు, ఎన్నికల రిటర్నింగ్ అధికారి, సీనియర్ జర్నలిస్టు రవీందర్ శర్మ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడుగా పూసపల్లి యాదగిరి, ఉపాధ్యక్షులుగా ఓరుగంటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కోదాటి విక్రమ్, కోశాధికారిగా కొండగడుపుల ఎల్లయ్య ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రవీందర్ శర్మ మాట్లాడుతూ... ఐజేయూ సంఘం బలోపేతములో, జర్నలిస్టుల హెల్త్ కార్డు, ఇంటి



స్థలాల మంజూరి సమస్యలపై, రాజీలేని పోరాటం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు తాళ్లపల్లి సోమన్న, వడ్లకొండ శ్రీనివాస్, ఎండి నసిరుద్దీన్, ఎండి మాజిద్, అండం సైదులు, భూపతి సైదులు, వర్ధల్లి వీరమల్లు, బింగి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అక్కడికి నీళ్లు.. ఇక్కడికి కన్నీళ్లా?

- సాగర్ ఎడమ కాలువకు వెంటనే నీటిని విడుదల చేయాలి
- తెలంగాణ రైతుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలి
- వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి

గరిడేపల్లి,ఆగస్టు 14(ప్రజా జ్యోతి):
సాగర్ ఎడమ కాలువ పరిధిలోని తెలంగాణ రైతులు నీటి కోసం అల్లాడుతుంటే..రాయలసీమకు నీటి తరలింపుపై ప్రభుత్వం మౌనం వహించడం ఏమిటని హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి ప్రశ్నించారు. "అక్కడికి నీళ్లు.. ఇక్కడికి కన్నీళ్లా?" అంటూ ప్రభుత్వ తీరుపై ఆయన మండిపడ్డారు. శుక్రవారం గరిడేపల్లి మండల కేంద్రంలో విలేకరులతో కడియం వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. వర్షాభావ పరిస్థితులతో బోర్లు, బావులు ఎండిపోయి సాగర్ ఎడమ కాలువ పరిధిలోని రైతులు తీవ్ర నీటి కొరతను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇప్పటికే పంటలు సాగు చేసిన రైతులకు సకాలంలో నీరు అందకపోతే పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందన్నారు.సాగర్ ఎడమ కాలువకు తక్షణమే నీటిని విడుదల చేసి చెరువులు, కుంటలు నింపాలని ఆయన డిమాండ్ చేశారు. కాలువకు విడతల వారీగా నీటిని విడుదల చేస్తే భూగర్భ జలాలు



పెరగడం తో పాటు తాగునీరు,పశువుల నీటి సమస్యలు కూడా కొంతవరకు తీరుతాయని పేర్కొన్నారు.రైతులు అప్పులు చేసి పంటలపై పెట్టుబడులు పెట్టారని, నీటి విడుదలలో జాప్యం జరిగితే వారు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సమస్యను ప్రభుత్వం అత్యవసరంగా పరిగణించి వెంటనే సాగునీటి విడుదలపై నిర్ణయం తీసుకోవాలని కోరారు."సాగర్ ఎడమ కాలువకు నీళ్లు విడుదల చేయకపోతే రైతాంగంతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతాం" అని కడియం వెంకట్‌రెడ్డి హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ లు కడియం స్వప్న వెంకటరెడ్డి,పెండెం వీరయ్య గౌడ్,మాజీ మండల ప్రధాన కార్యదర్శి మన్సూర్ అలీ,ప పెండెం ధనయ్య గౌడ్, వెంకటరాముడు గౌడ్, అమరగాని వెంకటేశ్వర్లు గౌడ్, ప్రధాని సైదులు ముదిరాజ్, శేషిరెడ్డి,రాజ్ మహమ్మద్, గోపాల్, మామిడి కాశయ్య, అంజయ్య,రెబ్బ శివ,వేణు,పిట్ట నర్సయ్య, చిట్యాల లింగయ్య, పెండెం శ్రీను, పెండెం వినోద్, పెండెం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడులకు యూనిఫామ్లు పంపిణీ కార్యక్రమం

చింతపల్లి ఆగస్టు 14(ప్రజాజ్యోతి) ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులకు ఆగస్టు 15 నాటికి యూనిఫాములు అందేలా చూడాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించిన విషయం తెలిసిందే.అదే తరహాల్లో చింతపల్లి మండలానికి సంబంధించిన 13 ప్రాథమికి పాఠశాలకు పంద్రాగస్టు సందర్భంగా కుట్టు పూర్తయిన యూనిఫాములను ఎంఈఓ అంజయ్య పంపిణీ చేశారు.మిగిలిన పాఠశాలలకు సంబంధించిన యూనిఫామ్స్ వస్త్రాన్ని కుట్టుమిషన్ల దగ్గర వర్కు నడుస్తుందన్నారు.మిగిలిన దుస్తువులకు కుట్టు పూర్తికాగానే పాటశాలలకు త్వరలో పూర్తిస్థాయిలో అందిస్తామని తెలిపారు.



# నీట్ లాంగ్‌టర్మ్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం.

## 22లోపు అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి.

నడిగూడెం,ఆగస్టు 14, ప్రజా జ్యోతి:



2026–27 విద్యా సంవత్సరానికి సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నీట్ లాంగ్‌టర్మ్ శిక్షణ ఇవ్వనున్నట్లు సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ జిల్లా సమన్వయ అధికారి (డీసీఓ) సిహెచ్. పద్మ తెలిపారు.హైదరాబాద్‌లోని టీజీ ఎస్‌డబ్ల్యూఆర్ఎస్ ఫౌండేషన్ సీవోఈ, చిలుకూరులో బాలురకు 100 సీట్లు, మహేంద్రహిల్స్ ఫౌండేషన్ సీవోఈలో బాలికలకు 100 సీట్లు కేటాయించి నీట్ శిక్షణ అందించనున్నట్లు పేర్కొన్నారు. 2025–26 విద్యా సంవత్సరంలో బైపీసీ ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ శిక్షణకు అర్హులని తెలిపారు.అర్హులైన విద్యార్థినీ, విద్యార్థులు ఈ నెల 22వ తేదీలోపు సొసైటీ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తుకు ఎలాంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. వెబ్‌సైట్‌లో దరఖాస్తును పూర్తి చేసిన అనంతరం అవసరమైన అన్ని ధ్రువపత్రాలను జతచేసి, నిర్దేశించిన సమయంలో డీసీఓలకు అందజేయాలని సూచించారు.అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీసీఓ సిహెచ్. పద్మ కోరారు.

# విద్యార్థులకు యూనిఫామ్ అందజేసిన సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి

భువనగిరి,రూరల్ ఆగస్ట్ 14 (ప్రజాజ్యోతి)
భువనగిరి మండలం,బిఎన్ తిమ్మాపురం గ్రామంలోని జిల్లా పరిషత్



ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాలలో గ్రామ సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రధానో పాధ్యాయులు రచ్చ మల్లికార్జున్,సమక్షంలో తెలంగాణ,ప్రభుత్వం పంపిణీ చేసిన స్కూల్ యూనిఫారం లను విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ప్రభుత్వం అనేక రకాలైన సదుపాయాలు కల్పిస్తుందని, ఉచిత పాఠ్య పుస్తకాలు,నోట్ పుస్తకాలు,అందిస్తూ మధ్యాన్నం భోజనం తో పాటు రాగిజావ,ఉదయం అల్పాహారం,లాంటి సదుపా యాలు కల్పిస్తుందని మరియు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్యను,అందిస్తుందని,దీనిని ప్రతి ఒక్క తల్లిదండ్రులు వినియోగించుకుని మీ పిల్లలని ప్రభుత్వ పాఠశాలలో చదువుకునేల కృషిచేయాలని కోరారు.అనంతరంపంద్రాగస్టు సందర్భంగా విద్యార్థులకు నిర్వహించే ఆటల పోటీలను ప్రారంభించారు.జరిగే ఈ కార్యక్రమంలోఉప సర్పంచ్ సింగిల్విండో డైరెక్టర్,ఎస్ ఎం సి చైర్మన్ ఉపాద్యా యులు వార్డు సభ్యులు మాజీ,వార్డు సభ్యులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ NIZAMABAD

## ప్రజల భద్రతకు పెద్దపీట

పోతంగల్, ప్రజా జ్యోతి, ఆగస్టు 14:
పోతంగల్ మండలంలోని జల్లాపల్లి ఫారం గ్రామంలో ఇటీవల *చిన్నారులు, పశువులకు పొంచిన ప్రమాదం*. విద్యుత్ ట్రాన్స్



ఫార్మర్లపై ఇటీవల ప్రచురితమైన కథనానికి విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించారు. దిమ్మపై ఉన్న ట్రాన్స్ ఫార్మర్లను చిన్నారులు, పశువులకు అందకుండా సురక్షితమైన ఎత్తులో అమర్చారు. అలాగే పక్కకు వంగిన విద్యుత్ స్తంభాన్ని అదనంగా మరో సపోర్ట్ స్తంభాన్ని ఏర్పాటు చేసి బలోపేతం చేశారు. దీంతో అక్కడ ప్రమాదం తొలగింది. సమస్యను గుర్తించి తక్షణమే చర్యలు చేపట్టిన విద్యుత్ శాఖ ఉన్నత అధికారికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల భద్రతకు పెద్దపీట వేసిన స్థానిక విద్యుత్ శాఖ, అధికారులు ఏఇ, రాజేశ్వర్ లైన్మె న్ జ్ఞానేశ్వర్, ను గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## కృష్ణవేణి పాఠశాలలో మాక్ ఎలక్షన్

బాల్కొండ,(ప్రజా జ్యోతి)ఆగస్టు 14:
బాల్కొండ మండల కేంద్రంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థిని, విద్యార్థులకు మాక్ ఎలక్షన్ ను



నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు నాలుగు గ్రూపులు విభజించి ఓటింగ్ ప్రక్రియ గురించి తెలుసుకోవడం జరిగింది.ఈ ఎన్నికల్లో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులను ఉపాధ్యబృందం అభినందించారు.అనంతరం మధ్యన సమయంలో విద్యార్థుల పురోగతిపై పేరెంట్, ఉపాధ్యాయుల సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థుల పురోగతి కార్డులను తల్లి దండ్రులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు విఘ్నేశ్వర్, ఆకుల లక్ష్మణ్, ప్రిన్సిపాల్ విజయ్ కర్తన్ పాల్గొనారు.

## ప్రతి నెల సివిల్ రైట్స్ డే నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 14 (ప్రజా జ్యోతి):
ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ బాధితులకు సకాలంలో పరిహారం అందించాలి: జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ కామారెడ్డి జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ కేసుల్లో బాధితులకు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం సకాలంలో పరిహారం అందేలా చర్యలు



తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టరేట్‌లో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎస్సీ, ఎస్టీలపై జరిగే దాడులు, అట్రాసిటీస్ కేసుల నమోదు, దర్యాప్తు, బాధితులకు అందుతున్న పరిహారం తదితర అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి నెల సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించి, ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజల హక్కులపై అవగాహన కల్పించడంతో పాటు, వారి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ కేసుల్లో బాధితులకు న్యాయం జరిగేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.
అట్రాసిటీస్ కేసుల్లో బాధితులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన పరిహారం, ఇతర సహాయాలను ఎలాంటి జాప్యం లేకుండా



అందించాలని కలెక్టర్ ఆదేశించారు. కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, బాధితులకు అవసరమైన సహాయ సహకారాలు అందేలా చూడాలని సూచించారు.
సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. విక్టర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి, డిప్యూటీ కలెక్టర్ రవి తేజ, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి చందర్ నాయక్, బాన్సువాడ డీఎస్పీ, ఎల్లారెడ్డి డీఎస్పీ, డీఎస్పీ డీసీఆర్‌బీ కామారెడ్డి, ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి పి. వెంకటేష్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ అధికార, అనధికార సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 24న ఎల్లారెడ్డిలో మెగా జాబ్ మేళా

### జాబ్ మేళా పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే మదన్మోహన్

### 70కి పైగా కంపెనీలు, 5,000 ఉద్యోగాలు

ఎల్లారెడ్డి, ఆగస్టు -14(ప్రజా జ్యోతి ):
నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో మదన్ మోహన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీ సోమవారం ఎల్లారెడ్డిలో మెగా జాబ్ మేళా నిర్వహించనునట్లు ఎమ్మెల్యే మదన్ మోహన అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాబ్ మేళా పోస్టర్‌ను ఎమ్మెల్యే మదన్ మోహన్ కార్యకర్తలతో కలిసి ఆవిష్క రించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ మెగా జాబ్ మేళాను పార్టీలకు అతీతంగా నిర్వహిస్తున్నా మని తెలిపారు. జాబ్ మేళాలో 70కి పైగా ప్రముఖ కంపెనీలు పాల్గొనను




న్నాయని, 5,000కు పైగా ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. గత 10 సంవత్సరాలుగా తన సొంత ఖర్చులతో జాబ్ మేళాలను నిర్వహిస్తూ యువతకు ఉద్యోగాలు ఇప్పిస్తున్నానని ఎమ్మెల్యే చెప్పారు. గతంలో తొలిసారిగా కామారెడ్డిలో టాటా జాబ్ మేళా నిర్వహించినప్పుడు యువత నుంచి విశేష స్పందన వచ్చిందని గుర్తు చేశారు. ఒక ఇంట్లో ఒకరికి ఉద్యోగం వస్తే ఆ కుటుంబం మూడు పూటలా కడుపునిండా భోజనం చేస్తుంది అనే నినాదంతో నిరుద్యోగ యువతకు అండగా నిలుస్తున్నామని మదన్ మోహన్ పేర్కొన్నారు. నియోజకవర్గం లోని ప్రతి నిరుద్యోగ యువతీ యువకుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు.ఆసక్తి ఉన్న అభ్యర్థులు అవసరమైన విద్యార్హతల ధ్రువపత్రాలు,బయోడేటాతో జాబ్ మేళాకు హాజరు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీకి చెందిన 8 మండలాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మండల మరియు గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జననేత హన్మంత్ షిండే జన్మదిన వేడుకలు

### మారేపల్లిలో గ్రామంలో విద్యార్థులకు నోట్‌బుక్కులు, పెన్నుల పంపిణీ

డోంగ్లి ఆగస్టు 14 (ప్రజాజ్యోతి):
జుక్కల్ మాజీ ఎమ్మెల్యే, జననేత హన్మంత్ షిండే జన్మదిన సందర్భంగా కామారెడ్డి జిల్లా డోంగ్లి మండలంలోని మారేపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకుడు జైపాల్, దేవిదాస్



ఆధ్వర్యంలో గ్రామంలోని పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్కులు, పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హన్మంత్ షిండే సేవలను కొనియాడారు. పేద విద్యార్థులకు చదువులో చేయూత అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దేవిదాస్, రాజేందర్, యాదవరావు, నాగేష్ గొండ, అశోక్, మొగ్లాజీ, గంగాధర్, మధుగొండ, హన్మంత్, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

### బాలుర వసతి గృహంలో ఉచిత ఆరోగ్య శిబిరం

కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 14 (ప్రజా జ్యోతి):
ఉప్పల్వాయి బాలుర వసతి గృహంలో డా.ఎం. సురేష్, మెడికల్



ఆఫీసర్, పీహెచ్‌సీ రామారెడ్డి ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు.ఈ ఆరోగ్య శిబిరంలో వసతి గృహంలోని విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించగా, అనారోగ్యంతో ఉన్న సుమారు 21 మంది విద్యార్థులను గుర్తించి, వారికి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి, తగిన చికిత్స మరియు మందులు అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చేతులు శుభ్రంగా కడుక్కునే విధానం, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యకరమైన అలవాట్ల ప్రాముఖ్యత పై అవగాహన కల్పించారు. భోజనం తయారు చేసే వంటగది పరిశుభ్రత, వసతి గృహ పరిసరాల శుభ్రతను కూడా పరిశీలించారు.విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం, పరిశుభ్రతను పాటించడం ఎంతో ముఖ్యమని వైద్య సిబ్బంది సూచించారు. ఈ కార్యక్రమంలో డా. రమ్యశ్రీ, సిహెచ్ఓ జార్జ్, హెల్త్ ఎడ్యుకేటర్ ఏఎన్ఎం చంద్రమకళ, ఆశా కార్యకర్త సవిత, పాల్గొన్నారు.


ప్రజాజ్యోతి


# సంగారెడ్డి SANGAREDDY

## యువత రక్తదానానికి ముందుకు రావాలి

నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఆగస్టు 14: రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడేందుకు యువత ముందుకు రావాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం సుధీర్ ఫ్రెండ్స్ ఫౌండేషన్, మెగా బ్లడ్ క్యాంప్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో నారాయణఖేడ్ ప్రభుత్వ



ఆసుపత్రిలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. రక్తం అవసరమైన సమయంలో దాతలు ముందుకు వచ్చి రక్తదానం చేయడం ఎంతో గొప్ప సేవ అని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములై మరింత మందికి స్ఫూర్తిగా నిలవాలని సూచించారు. రక్తదాన శిబిరాన్ని నిర్వహించిన సుధీర్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ సభ్యులు, మెగా బ్లడ్ క్యాంప్ యూత్ సభ్యులను ఆయన అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బీ. రాజు ముదిరాజ్, మనూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకాష్, గోవింద్ రాథోడ్, ఫౌండేషన్ సభ్యులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## గైరన్ తండా రహదారి నిర్మాణానికి భూమిపూజ

### 70 ఏళ్ల రోడ్డు కలను సాకారం చేస్తున్నాం: ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఆగస్టు 14:
సిర్గాపూర్ మండల పరిధిలోని వాంగ్దల్ గైరన్ తండా (డబ్ల్యూ)కు రహదారి నిర్మాణం కోసం నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, సబ్ కలెక్టర్ ఉమాహారతి శుక్రవారం భూమిపూజ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే ట్రాక్టర్‌పై తండాకు వెళ్లి రహదారి, బ్రిడ్జి నిర్మాణ పనులపై



అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి మాట్లాడుతూ.. గత ఏడాది ఇదే సమయంలో గైరన్ తండాను సందర్శించి రహదారి దుస్థితిని స్వయంగా పరిశీలించానని తెలిపారు. సాంకేతిక కారణాలు, కాంట్రాక్టర్ల వల్ల పనుల్లో జాప్యం జరిగిందని, ఇక ఎలాంటి ఆలస్యం లేకుండా పనులను పూర్తి చేసి వచ్చే ఏడాది నాటికి రహదారి నిర్మాణాన్ని పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. గైరన్ తండాలో విద్యుత్, తాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటా



మని తెలిపారు. గ్రామపంచాయతీ నుంచి రూ.4 వేల డీడీ చెల్లిస్తే తండాకు అవసరమైన 10 విద్యుత్ స్తంభాలతో పాటు విద్యుత్ సామగ్రిని అందించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సందర్భంగా తండావాసులు మాట్లాడుతూ.. తమ తండా అభివృద్ధికి ఎమ్మెల్యే సంజీవరెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యేగా ఉన్న కిష్టారెడ్డి హయాంలోనే తమ తండాకు ఫార్మేషన్ రహదారి ఏర్పాటు చేసి విద్యుత్ సౌకర్యం కల్పించారని గుర్తుచేశారు. అప్పుడు కిష్టారెడ్డి మా తండాకు రోడ్డు, విద్యుత్ సౌకర్యాలు కల్పించారు. ఇప్పుడు ఆయన కుమారుడు ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మా తండాకు పక్కా రహదారి, బ్రిడ్జి నిర్మాణంతో పాటు విద్యుత్, తాగునీటి



సమస్యలను పరిష్కరించేందుకు ముందుకు రావడం ఎంతో సంతోషంగా ఉంది. దశాబ్దాలుగా రహదారి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని, ముఖ్యంగా వర్షాకాలంలో తండాకు రాకపోకలు మరింత కష్టంగా ఉండేవని తెలిపారు. ప్రస్తుతం రహదారి నిర్మాణానికి భూమిపూజ జరగడం తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. 70 సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న రహదారి కల సాకారం చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డికి తండావాసుల తరపున జీవితాంతం రుణపడి ఉంటామని వారు కృతజ్ఞతలు తెలిపారు.

**రోడ్డుకు భూములు ఇచ్చిన రైతులకు సన్మానం:**

రహదారి నిర్మాణం కోసం తమ భూములను అందించిన రైతులను ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి సన్మానించి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధి పనుల కోసం రైతులు సహకరించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిర్గాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు, వాంగ్దల్ గ్రామం, గైరన్ తండా ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు, సర్పంచులు, మహిళలు, యువకులు, గ్రామ పెద్దలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సేవా స్ఫూర్తిని విద్యార్థులు అలవర్చుకోవాలి

### ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఆగస్టు 14: విద్యార్థులు చదువుతో పాటు సమాజ సేవలోనూ చురుకుగా పాల్గొని సేవా స్ఫూర్తిని అలవర్చుకోవాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. శుక్రవారం నారాయణఖేడ్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ 'నాట్ మీ బట్ యూ' అనే నినాదంతో నిర్వహించిన అవగాహన ర్యాలీలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 'నాట్ మీ బట్ యూ' అనే నినాదం ప్రతి విద్యార్థిలో సేవా భావం, సామాజిక బాధ్యతను పెంపొందించేందుకు స్ఫూర్తినిస్తుందని అన్నారు. యువతలో సేవా దృక్పథం పెంపొందితే సమాజంలో అనేక సానుకూల మార్పులు తీసుకురావచ్చని తెలిపారు. ఎన్ఎస్ఎస్ ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ,




నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, సేవా భావం పెంపొందుతాయని పేర్కొన్నారు. పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, రక్తదానం, మాదకద్రవ్యాల నిర్మూలన, ఆరోగ్యం, విద్య వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించడంలో విద్యార్థులు ముందుండాలని సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు నిర్వహించిన ఈ ర్యాలీ ప్రజల్లో సామాజిక బాధ్యతపై అవగాహన పెంచేందుకు దోహదపడుతుందని అన్నారు. 'నేను కాదు నువ్వు' అనే సేవా స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రావెల్లి చిన్నారులకు చేయూత..

### విద్యార్థులకు షూస్, సాక్స్‌ల పంపిణీ

తూప్రాన్ (ప్రజాజ్యోతి) ఆగస్ట్ 14:
తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు రావెల్లి ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు వార్డు కౌన్సిలర్ ఐలేష్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం స్కూల్ షూస్‌తో పాటు 2 జతల సాక్స్‌లను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్





చైర్మన్ బొంది రజిని రవీందర్ గౌడ్ హాజరై విద్యార్థులకు షూస్, సాక్స్‌లు అందజేశారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి వారికి అండగా నిలవడం అభినందనీయమని ఈ సందర్భంగా వారు తెలిపారు.విద్యార్థుల సౌకర్యం, పాఠశాలపై ఆసక్తి, మెరుగైన భవిష్యత్తే లక్ష్యంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సమతా కాశి రెడ్డి, తూప్రాన్ మండల విద్యాధికారి పార్వతి సత్యనారాయణ, వార్డు కౌన్సిలర్లు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విద్యార్థులకు అండగా యువనాయకుడు కౌన్సిలర్ మన్నె స్వామి..

### సొంత నిధులతో స్పోర్ట్స్ యూనిఫామ్‌ల పంపిణీ

తూప్రాన్ (ప్రజాజ్యోతి) ఆగస్టు 14:
తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు అల్లాపూర్ పాఠశాల






విద్యార్థులకు వార్డు కౌన్సిలర్, యువనాయకుడు మన్నె స్వామి తన సొంత నిధులతో స్పోర్ట్స్ యూనిఫామ్‌లను పంపిణీ చేశారు. విద్యార్థుల పట్ల తనకున్న ప్రేమ, బాధ్యతను చాటుకుంటూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన యూనిఫామ్‌ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ బొంది రజిని రవీందర్ గౌడ్, వైస్ చైర్మన్ సమతా కాశి రెడ్డి, ఎంఈఓ సత్యనారాయణ, అన్ని వార్డుల కౌన్సిలర్లు హాజరయ్యారు. కార్యక్రమానికి హాజరైన ప్రజాప్రతినిధులకు అల్లాపూర్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ బొంది రజిని రవీందర్ గౌడ్ మాట్లాడుతూ, విద్యార్థులపై ప్రేమతో తన సొంత నిధులతో స్పోర్ట్స్ యూనిఫామ్‌లు అందించిన కౌన్సిలర్ మన్నె స్వామిని ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు కష్టపడి చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగి అల్లాపూర్ గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని చైర్మన్ బొంది రజిని రవీందర్ గౌడ్ తెలిపారు. విద్యార్థుల ప్రతిభకు ప్రోత్సాహం, క్రీడలకు చేయూత, భవిష్యత్తుకు బలమైన పునాది అనే లక్ష్యంతో మన్నె స్వామి చేపట్టిన ఈ కార్యక్రమంపై గ్రామస్తులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అల్లాపూర్ గ్రామ పెద్దలు, యువకులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థుల యూనిఫామ్ పంపిణీ

కొండపాక ఆగస్టు 14 (ప్రజా జ్యోతి): మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పాఠశాల విద్యార్థులకు మంజూరైన స్కూల్ యూనిఫామ్ లను కుకునూరు పల్లి ఎంఈఓ బచ్చలి సత్తయ్య శుక్రవారం పంపిణీ చేశారు. మండలంలోని అన్ని పాఠశాలలకు విద్యార్థులకు పంపిణీ చేసేలా స్కూల్ డ్రెస్ లను పంపిణీ చేసినట్టు ఆయన పేర్కొన్నాడు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో కొత్తరకం యూనిఫాంలు వచ్చాయని వాటిని స్వాతంత్ర దినోత్సవం రోజు వేసుకోవాలని ఉద్దేశంతో పంపిణీ చేసినట్టు తెలిపారు.




## సర్టిఫికెట్ ల కోసం ఫార్మసీ విద్యార్థుల నిరసన

కొండపాక,ఆగస్టు 14 (ప్రజా జ్యోతి):–
కొండపాక మండలం వెలికట్ట శివారు లోని శ్రీకృప ఫార్మసీ కళాశాల లో శుక్రవారం సర్టిఫికెట్ల కోసం విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు.ఫార్మసీ పూర్తి అయినప్పటికీ ఫీజు చెల్లించలేదనే నెపంతో కళాశాల యాజమాన్యం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తామంతా ప్రభుత్వ కౌన్సిలింగ్ ద్వారానే ఫార్మసీ లో చేరామని రియంబర్స్ మెంట్ రాకుంటే తాము ఏం చేయాలని వాపోయారు.డబ్బులు లేకపోవడం వల్లనే రియంబర్స్ మెంట్ పై చేరామని ఇప్పుడు ఎక్కడి నుంచి తేవడం ఎలా అని తెలిపారు. ఫార్మసీ పూర్తి అయిందని తాము పై చదువుల కోసం దరఖాస్తు చేసుకునే తేదీలు దగ్గరలో ఉన్నాయని సర్టిఫికెట్ లేకుంటే నష్టపోతామని వాపోయారు. పదవ తరగతి నుంచి ఉన్న ఒరిజినల్ సర్టిఫికెట్లన్నీ ఇక్కడే ఉన్నాయని వాటిని వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో కళాశాల చైర్మన్ మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి రియంబర్స్ మెంట్ ఈ నెలలో జడ్జిమెంట్ ఉందని తర్వాత సర్టిఫికెట్ ఇస్తామని తెలిపారు. అలాగే విద్యార్థుల ఫార్మసీ సర్టిఫికెట్ల తప్ప మిగతావన్నీ అందజేస్తామని పేర్కొన్నారు. ఫార్మసీ సర్టిఫికెట్లు కూడా జిరాక్స్ కాపీలు ఇస్తామని తెలిపారు. ఇటు కళాశాల యాజమాన్యం అటు




ప్రభుత్వం మధ్య తాము తీవ్రంగా నష్టపోతున్నామని విద్యార్థులు వాపోయారు. వెంటనే తమ సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## ఖర్గే సభా వేదిక శుద్ధి ప్రజాస్వామ్యానికి మచ్చ

### జిల్లా ప్రధాన కార్యదర్శి గణేష్ పంచమి

దౌల్తాబాద్, ఆగస్టు 14 ( ప్రజా జ్యోతి )
ఉత్తరాఖండ్‌లో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే బహిరంగ సభ నిర్వహించిన అనంతరం సభా వేదికను శుద్ధి చేయడం ప్రజాస్వామ్య విలువలకు, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గణేష్ పంచమి తీవ్రంగా ఖండించారు. ఈ నెల 8న ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని హల్వానీ రామ్‌లీల గ్రౌండ్‌లో ఖర్గే ప్రసంగించిన అనంతరం బీజేపీ అనుబంధ వర్గాలు ఆ ప్రదేశం అపవిత్రమైందంటూ శుద్ధి కార్యక్రమం నిర్వహించడం అత్యంత దురదృష్టకరమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఖర్గే ప్రసంగానికి లక్షలాది మంది ప్రజలు హాజరయ్యారని, ఆయన తన ప్రసంగంలో ఎక్కడా కులం లేదా మతం పేరుతో ఎలాంటి వ్యాఖ్యలు చేయకుండా ప్రజల సమస్యలు, దేశ రాజకీయ పరిస్థితులు, రాజ్యాంగ పరిరక్షణ వంటి అంశాలనే ప్రస్తావించారని తెలిపారు. అలాంటి నాయకుడు ప్రసంగించిన వేదికను శుద్ధి చేయడం ద్వారా ఆయనను



మాత్రమే కాదు, ప్రజాస్వామ్య వ్యవస్థను, రాజ్యాంగ విలువలను అవమానించినట్లేనని విమర్శించారు. ఇలాంటి చర్యలు దేశంలో సామాజిక విద్వేషాలను రెచ్చగొట్టేలా ఉన్నాయని, ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ విభేదాలు ఉండొచ్చుగానీ వ్యక్తులను కించపరిచే చర్యలు ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థనీయం కావని అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హల్ద్వానీ సభా వేదికను శుద్ధి చేసిన వారిపై అంటరానితనం నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని గణేష్ పంచమి ప్రభుత్వాన్ని కోరారు. ఇటువంటి సంఘటనలు దేశ ఐక్యతకు, సామాజిక సామరస్యానికి భంగం కలిగిస్తాయని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## దౌల్తాబాద్ లో దొంగల బీభత్సం

### ఒకే రాత్రి మూడు చోట్ల చోరీకి యత్నం.. భయాందోళనలో ప్రజలు

దౌల్తాబాద్, ఆగస్టు 14 ( ప్రజా జ్యోతి ):
మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లో గురువారం రాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. ఒకే రాత్రి వేర్వేరు ప్రాంతాల్లో చోరీలకు పాల్పడడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన అంగన్‌వాడీ ఆయా జీర్కపల్లి భాగ్య (భాగ్యమ్మ) ఇంట్లోకి దొంగలు ప్రవేశించి సుమారు రూ.10 వేల నగదును అపహరించినట్లు సమాచారం. అలాగే బోడోళ్ల సత్యనారాయణగౌడ్, పద్మిని కిష్టయ్య చిన్న కుమారుడు పద్మిని రజనీకాంత్‌కు చెందిన




స్పెండర్ ప్లస్ ద్విచక్ర వాహనాన్ని కూడా దొంగలు ఎత్తుకెళ్లినట్లు తెలిసింది.అదేవిధంగా స్థానిక శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలోనూ దొంగలు చోరీకి యత్నించారు. ఆలయానికి ఉన్న తాళాలను పగులగొట్టి లోపలికి ప్రవేశించేందుకు ప్రయత్నించినట్లు స్థానికులు తెలిపారు. ఒకే రాత్రి వరుస ఘటనలు చోటుచేసుకోవడంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దొంగతనాలపై పోలీసులు దర్యాప్తు చేపట్టి, నిందితులను త్వరగా గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. రాత్రివేళల్లో పోలీసులు గస్తీని ముమ్మరం చేసి ప్రజలకు భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## అపరిశుభ్రత ఆహార పదార్థాలు తయారు చేసే వారిపై చర్యలు తీసుకోవాలి

### స్వీట్‌హౌస్‌లో అపరిశుభ్రతపై వినియోగదారుల ఆందోళన

దౌల్తాబాద్, ఆగస్టు 14 ( ప్రజా జ్యోతి ) :
అపరిశుభ్రత ఆహార పదార్థాలు తయారు చేసే వారిపై కఠిన




చర్యలు తీసుకోవాలి.మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లోని జై శ్రీ కాబ్రా బాలాజీ స్వీట్‌హౌస్‌లో జిలేబీల తయారీపై వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్వీట్‌హౌస్‌లో ఈగలు కనిపిస్తున్న దృశ్యాలు వెలుగులోకి రావడంతో ఆహార పదార్థాల తయారీ, పరిశుభ్రతపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రతిరోజూ ప్రజలతో రద్దీగా ఉండే స్వీట్‌హౌస్‌లో ఆహార పదార్థాల తయారీ, నిల్వ విషయంలో పరిశుభ్రతా



పరిణామాలు పాటించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు. అపరిశుభ్ర వాతావరణంలో ఆహార పదార్థాలను తయారు చేస్తే ప్రజల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్వీట్‌హౌస్‌ను సంబంధిత ఆహార భద్రత అధికారులు తనిఖీ చేసి, ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రతా పరిణామాలు పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు. నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## గజ్వేల్ మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా హర్ ఘర్ తిరంగా

గజ్వేల్, ఆగష్టు14(ప్రజా జ్యోతి):
దేశభక్తి, జాతీయ సమైక్యత, జాతీయ జెండాపై గౌరవభావాన్ని విద్యార్థుల్లో పెంపొందించే లక్ష్యంతో గజ్వేల్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్లు–I, II ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా 'హర్ ఘర్ తిరంగా–నా తిరంగా, నా గర్వం' అనే అంశంపై పోస్టర్ మేకింగ్ నిర్వహించారు. కాషాయం, తెలుపు, ఆకుపచ్చ రంగులను మాత్రమే ఉపయోగించి విద్యార్థినులు రూపొందించిన చిత్రాలను కళాశాలలో ప్రదర్శించారు. అలాగే 'సెల్ఫీ విత్ తిరంగా' కార్యక్రమంలో విద్యార్థినులు, అధ్యాపకులు జాతీయ జెండాతో ఫొటోలు తీసుకుని, క్యూఆర్ కోడ్ ద్వారా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసి సర్టిఫికెట్లు పొందారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా. పి. సౌజన్య, డా. కె. సరోజ మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా కేవలం జెండా ఎగురవేయడం మాత్రమే కాకుండా దేశం పట్ల బాధ్యత, ఐక్యత, గర్వభావాన్ని చాటే కార్యక్రమమని తెలిపారు. విద్యార్థినులు తమ కుటుంబాలు, సమాజంలోనూ ఈ సందేశాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు.



కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అనిత అబ్రహం మాట్లాడుతూ విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయ సమైక్యత, సామాజిక బాధ్యతను పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాల్లో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## సొసైటీ బలోపేతానికి రైతులందరూ కృషి చేయాలి

### – కాన్గల్ సొసైటీ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి

తొగుట ఆగస్టు 14 (ప్రజాజ్యోతి):
సొసైటీ బలోపేతానికి రైతులందరూ కృషి చేయాలని కాన్గల్ సొసైటీ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి సూచించారు. తొగుట మండలంలోని సొసైటీ కార్యాలయంలో పాలకవర్గంతో సర్వసభ్య సమావేశాన్ని సొసైటీ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సొసైటీ బలోపేతా



నికి రైతులందరూ కృషి చేయాలని, రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తే సొసైటీ మరింత బలోపేతం అవుతుందన్నారు. దీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణాలపై ఈ సమావేశంలో ముఖ్య విషయాలను చర్చించామన్నారు. నష్టాలలో ఉన్న సొసైటీని లాభాల బాటలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్కరు కృషి చేస్తే సొసైటీ మరింత మెరుగుపడుతుందన్నారు. ప్రస్తుత సంవత్సర కాలంలో ఎస్.టి రుణాలు 31 లక్షలతో పాటు ఎల్.టి రుణాలు దాదాపుగా 15 లక్షల రూపాయలు వసూలు చేయడం జరిగిందన్నారు. రైతులకు కావలసిన ఎరువులు సొసైటీ ద్వారా అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కుర్మ యాదగిరి, డైరెక్టర్లు ఎర్రన్న గారి శ్రీనివాస్ రెడ్డి, చెప్యాల నారాయణరెడ్డి, ఎన్నం మహిపాల్ రెడ్డి, చింతమడక శ్రీధర్, అల్వాల కృష్ణ గౌడ్, పాత్కుల ఎల్లయ్య, సీఈఓ గంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి పరామర్శ

తొగుట, ఆగస్టు 14 (ప్రజాజ్యోతి):
తొగుట మండలం లింగంపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ కార్యకర్త కోల్తురు కర్ణాకర్ తండ్రి రాజయ్య ఇటీవల ఆకస్మికంగా మరణించగా విషయం తెలుసుకున్న సొసైటీ చైర్మన్ గారి హరికృష్ణ రెడ్డి



వారి కుటుంబాన్ని పరామర్శించి, వారికి మనోధైర్యాన్ని నింపారు. బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు వారి కుటుంబానికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పరామర్శించిన వారిలో మాజీ మండల పార్టీ tఅధ్యక్షులు చిలువేరి మల్లారెడ్డి, సర్పంచ్ పన్యాల ప్రవీణ్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ ఛైర్మెన్ కుర్మ యాదగిరి, ఉప సర్పంచులు పైర పర్శయ్య, బోయిని శ్రీనివాస్, నాయకులు మంగ నర్సింలు, చందా స్వామి, నేవూరి కర్ణాకర్ రెడ్డి, చింత బైరా రెడ్డి, తదితరులు ఉన్నారు.

## పాఠశాల విద్యార్థుల యూనిఫామ్ పంపిణీ

కొండపాక ఆగస్టు 14 (ప్రజా జ్యోతి):
మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పాఠశాల విద్యార్థులకు మంజూరైన స్కూల్ యూనిఫామ్ లను కుకునూరు పల్లి ఎంఈఓ బచ్చలి సత్తయ్య శుక్రవారం పంపిణీ చేశారు. మండలంలోని అన్ని పాఠశాలలకు విద్యార్థులకు పంపిణీ చేసేలా స్కూల్ డ్రెస్ లను




పంపిణీ చేసినట్టు ఆయన పేర్కొన్నాడు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో కొత్తరకం యూనిఫాంలు వచ్చాయని వాటిని స్వాతంత్ర దినోత్సవం రోజు వేసుకోవాలని ఉద్దేశంతో పంపిణీ చేసినట్టు తెలిపారు.

## కొండపాకలో ప్రతి సోమవారం ప్రజావాణి

కొండపాక, ఆగస్టు 14: (ప్రజా జ్యోతి):– మండల ప్రజల సమస్యల పరిష్కారానికి కొండపాక మండల స్థాయిలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ తెలిపారు. ఈ నెల 17వ తేదీ సోమవారం నుంచి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజావాణి కొనసాగనుంది. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన 23 లైన్ డిపార్ట్‌మెంట్ల అధికారులు పాల్గొని ప్రజల నుంచి వినతులను స్వీకరించనున్నారు. అందిన ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు చేపట్టనున్నారు. ఎంపీడీఓ ప్రజావాణి కార్యక్రమానికి నోడల్ అధికారిగా వ్యవహరించనున్నారు. మండల ప్రజలు ప్రజావాణి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని ఎంపీడీఓ కోరారు.

## స్కిల్ యూనివర్సిటీ వద్దు.. పాలిటెక్నిక్‌నే ముద్దు

### గజ్వేల్‌లో పాలిటెక్నిక్ విద్యార్థుల ఆందోళన

గజ్వేల్, ఆగష్టు14(ప్రజా జ్యోతి):
పాలిటెక్నిక్ కళాశాలలను స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేయవద్దంటూ గజ్వేల్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ఆందోళన చేపట్టారు. "స్కిల్ యూనివర్సిటీ వద్దు.. పాలిటెక్నిక్‌నే ముద్దు" అంటూ ర్యాలీ నిర్వహించి, అనంతరం ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులను స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేస్తే తమ విద్య, భవిష్యత్తు దెబ్బతింటుందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్ణయాన్ని పునఃపరిశీలించి పాలిటెక్నిక్ కళాశాలలను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.కాగా కళాశాల సమయంలోనే విద్యార్థుల ర్యాలీకి కళాశాల అధ్యాపకులు అనుమతి ఇవ్వడం గమనార్హం.



# నడకే నిత్య ఆరోగ్య రహస్యం!

**– తక్కువగా తినడం ఒక్కటే కాదు.. తిన్న శక్తిని సక్రమంగా వినియోగించుకోవాలంటే రోజువారీ నడకే సహజమైన ఔషధం!**

**రాంపల్లి, ఆగస్టు 14 ప్రజాజ్యోతి :** ఆరోగ్యంగా ఉండాలంటే ఖరీదైన వ్యాయామ పరికరాలు, ప్రత్యేకమైన ఆహార నియమాలు లేదా గంటల తరబడి వ్యాయామశాలలో గడపాల్సిన అవసరం లేదని నిపుణులు చెబుతున్నారు. మనతో పాటు నడిచే అత్యంత సులభమైన, సహజమైన వ్యాయామమే నడక. ప్రతిరోజూ క్రమం తప్పకుండా నడవడం ద్వారా శరీరానికి అవసరమైన కదలిక లభించడంతో పాటు శక్తి వినియోగం పెరిగి, బరువు నియంత్రణకు సహాయపడుతుంది.

**తక్కువగా తింటేనే బరువు తగ్గుతామా? :** బరువు తగ్గాలని చాలామంది ఆహారాన్ని గణనీయంగా తగ్గించడంపైనే దృష్టి పెడతారు. కానీ ఆరోగ్యకరమైన బరువు నియంత్రణకు కేవలం తక్కువగా తినడం సరిపోదు. మనం తీసుకునే ఆహారం ద్వారా లభించే శక్తికి, శరీరం వినియోగించే శక్తికి సమతుల్యత అవసరం.

రోజువారీ శారీరక చురుకుదనం పెరిగినప్పుడు శరీరం మరింత శక్తిని వినియోగిస్తుంది. అందువల్ల అవసరమైన పోషకాలు అందేలా సమతుల ఆహారం తీసుకుంటూనే నడకను జీవనశైలిలో భాగం చేసుకోవడం బరువు నియంత్రణకు మరింత ఆరోగ్యకరమైన మార్గం.

అయితే "రోజూ నడిస్తే ఎంత తిన్నా బరువు పెరగం" అనుకోవడం అపోహ. అధిక కేలరీల ఆహారాన్ని నడక ఒక్కటే పూర్తిగా భర్తీ చేయలేదు. ఆరోగ్యకరమైన ఆహారం, తగిన నిద్ర, క్రమబద్ధమైన శారీరక చురుకుదనం---ఈ మూడూ కలిసి పనిచేసినప్పుడే మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయి.

**నడకతో గుండె నుంచి మెదడు వరకు ప్రయోజనాలే..** చురుకైన నడక గుండె స్పందనను పెంచి రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. కండరాల కదలిక ద్వారా శరీరం శక్తిని వినియోగిస్తుంది. క్రమం తప్పకుండా శారీరక చురుకుదనం పాటించడం వల్ల అధిక రక్తపోటు, గుండె జబ్బులు, పక్షవాతం, రెండో రకం మధుమేహం వంటి అనేక ఆరోగ్య సమస్యల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.

అంతేకాదు.. నడక వల్ల నిద్ర నాణ్యత మెరుగుపడవచ్చు. మానసిక ఒత్తిడి తగ్గి ఉల్లాసం పెరగడంతో పాటు మెదడు ఆరోగ్యానికి కూడా మేలు చేకూరవచ్చు.

**రోజుకు కొన్ని అడుగులు.. ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు..** ప్రపంచ ఆరోగ్య సంస్థ పెద్దలు వారానికి కనీసం 150 నుంచి 300 నిమిషాల మితమైన తీవ్రత కలిగిన శారీరక చురుకుదనం చేయాలని సూచిస్తోంది. వేగంగా నడవడం ఇందుకు సరళమైన ఉదాహరణ. ఇప్పటివరకు వ్యాయామానికి అలవాటు లేని వారు ఒక్కసారిగా ఎక్కువ దూరం నడవాల్సిన అవసరం లేదు. మొదట 10--15 నిమిషాలతో ప్రారంభించి, శరీరం అలవాటు పడిన కొద్దీ సమయం, వేగం, దూరాన్ని క్రమంగా పెంచుకోవచ్చు.

**వాహనాలు పెరిగాయి.. మన అడుగులు తగ్గాయి!..** ఒకప్పుడు మన దైనందిన జీవితంలో సహజంగానే నడక ఉండేది. ఇప్పుడు ఇంటి నుంచి కార్యాలయానికి వాహనం, ఒకటి రెండు అంతస్తులకు లిఫ్ట్, సమీపంలోని దుకాణానికి వెళ్లడానికి కూడా వాహనం---ఇలా రోజువారీ జీవితంలో శారీరక కదలిక తగ్గిపోతోంది.

ఫలితంగా తక్కువ శ్రమతో ఎక్కువ శక్తిని తీసుకునే జీవనశైలి పెరుగుతోంది. అందుకే మన జీవనశైలిలో మళ్లీ నడకకు స్థానం కల్పించాల్సిన అవసరం ఉంది.

పళ్లెంలో ఆహారాన్ని పరిమితంగా పెట్టండి.. రోజులో అడుగులను మాత్రం పెంచండి.

బరువు తగ్గడమే లక్ష్యంగా కాకుండా.. ఆరోగ్యమే లక్ష్యంగా!

బరువు తగ్గడానికి మాత్రమే నడక ప్రారంభిస్తే కొంతకాలానికి ఆసక్తి తగ్గే అవకాశం ఉంది. కానీ "నా ఆరోగ్యం కోసం ప్రతిరోజూ నడుస్తాను" అనే సంకల్పంతో ప్రారంభిస్తే అది జీవితకాల ఆరోగ్య అలవాటుగా మారుతుంది.

పిల్లల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ తమ వయస్సు, ఆరోగ్య పరిస్థితి, శారీరక సామర్థ్యానికి అనుగుణంగా నడకను అలవాటు చేసుకోవచ్చు. వృద్ధుల్లో క్రమబద్ధమైన శారీరక చురుకుదనం శరీర సామర్థ్యాన్ని కాపాడుకోవడంలో, చురుకుదనాన్ని కొనసాగించడంలో సహాయపడుతుంది.

అయితే దీర్ఘకాలంగా శారీరక చురుకుదనం లేనివారు లేదా నడిచేటప్పుడు ఛాతీ నొప్పి, తీవ్రమైన శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, తల తిరగడం వంటి అసాధారణ లక్షణాలు కనిపిస్తే వైద్య నిపుణుల సలహా తీసుకోవడం మంచిది.

నేటి నుంచే ఆరోగ్య సంకల్పం
రోజుకు కొంత సమయం.. మన ఆరోగ్యం కోసం.
కొన్ని అడుగులు.. మన భవిష్యత్తు కోసం.
కొన్ని కిలోమీటర్లు.. ఆరోగ్యకరమైన జీవితానికి పెట్టుబడిగా.

నడకకు ఖరీదైన పరికరాలు అవసరం లేదు. ప్రత్యేకమైన శిక్షణ అవసరం లేదు. పెద్ద మొత్తంలో డబ్బు ఖర్చు చేయాల్సిన అవసరం లేదు. మన కాళ్లు కదలాలి.. మన శరీరం చురుకుగా ఉండాలి.. మన జీవనశైలి మారాలి.



"నడక చిన్న అడుగు కావచ్చు.. కానీ ఆరోగ్యమైన జీవితానికి అది వేసే పెద్ద అడుగు."

**ప్రజలకు ఆరోగ్య సందేశం :**

బరువు తగ్గడం కోసం ఆకలితో ఉండకండి. సమతుల ఆహారం తీసుకోండి. క్రమం తప్పకుండా నడవండి. శరీరానికి అవసరమైన శారీరక చురుకుదనాన్ని అందించండి.

డా. గంప ధీరజ్ కుమార్.
ఎం.డి. (జనరల్ మెడిసిన్)

# చెరువుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**– రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**
**– కాముని చెరువులో గుర్రపు డెక్క తొలగించే ప్రక్రియను పరిశీలించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



**రాజేంద్రనగర్, ఆగష్టు 14 (ప్రజా జ్యోతి) :**
చెరువుల పరిరక్షణ ప్రతి ఒక్కరిపై ఉందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని కాముని చెరువులో చేపట్టిన గుర్రపు డెక్క తొలగింపు ప్రక్రియను స్థానిక నాయకులతో కలిసి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రజలందరికీ ఉపయోగపడేలా చెరువులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు. గుర్రపు డెక్క నిర్మూలన ద్వారా నీటి కాలుష్యాన్ని నివారించవచ్చు అన్నారు. అదేవిధంగా చెరువులలో ఎలాంటి చెత్తాచెదారం వేయ కుండా చెరువును కాపాడుకోవాలని అన్నారు. చెరువులో నీళ్లు నిలువ ఉండడం వల్ల చుట్టుపక్కల ప్రాంతాల్లో భూగర్భ జలాలు నిండుగా ఉంటాయన్నారు.
ఈ కార్యక్రమంలో శంషాబాద్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుమన్ రావు, శంషాబాద్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ సుష్మా రెడ్డి, వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ శంషాబాద్ డివిజన్ అధ్యక్షుడు దూడల వెంకటేష్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేందర్ ముదిరాజ్, నాయకులు గణేష్ గుప

# విద్యార్థులకు ఏకరూప దుస్తులు, షూస్ పంపిణీ

- చదువుతో పాటు సంస్కారం అలవర్చుకోవాలి
- ప్రైవేటు విద్య వద్దు.. ప్రభుత్వ విద్యే ముద్దు
- గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ చంద్రకళ
- ప్రధానోపాధ్యాయుడు జొన్నల వినోద్ కుమార్





**తాండూరు, ఆగస్టు 14, ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం కొత్లాపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తులు, షూస్‌ను గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ చంద్రకళ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జొన్నల వినోద్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. విద్యార్థులకు అవసరమైన దుస్తులు, షూస్ అందడంతో వారు ఆనందం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ చంద్రకళ మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుంచే క్రమశిక్షణ, చదువు, సంస్కారం అలవర్చుకోవాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తుకు ప్రభుత్వ పాఠశాలలు ఎంతో కీలకమని, తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల వైపు మొగ్గు చూపకుండా ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లలను చదివించాలని కోరారు. "ప్రైవేటు విద్య వద్దు.. ప్రభుత్వ విద్యే ముద్దు" అనే నినాదంతో ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

ప్రధానోపాధ్యాయుడు జొన్నల వినోద్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, షూస్ తదితర సౌకర్యాలు అందుతున్నాయని తెలిపారు. విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పే విషయాలను శ్రద్ధగా విని క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. అనంతరం విద్యార్థులకు ఏకరూప దుస్తులు, షూస్ పంపిణీ చేసి, వారి విద్యాభివృద్ధికి ఎల్లప్పుడూ సహకరిస్తామని సర్పంచ్, ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజు, విద్యా కమిటీ చైర్మన్ నాగమ్మ, ఉపాధ్యాయులు శారద, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ అథారిటీ ట్రైనింగ్ సెంటర్‌కు ఎంపికైన అక్షర శ్రీకి ఘన సన్మానం

**అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించిన పరిగి బీఆర్ఎస్ నాయకులు**







**పరిగి, ఆగస్టు 14 (ప్రజాజ్యోతి) :** కుల్కచర్ల మండలం చెల్లాపూర్ గ్రామానికి చెందిన, ప్రస్తుతం పరిగి పట్టణంలోని బాలాజీ నగర్‌లో నివాసం ఉంటున్న విశ్వనాథ్ గౌడ్--విద్య దంపతుల కుమార్తె అక్షర శ్రీ ఫెన్సింగ్ క్రీడలో ప్రతిభ కనబర్చి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎస్ఏఐ) ట్రైనింగ్ సెంటర్‌కు ఎంపిక కావడంతో పరిగి పట్టణ బీఆర్ఎస్ నాయకులు ఆమెను ఘనంగా సన్మానించారు. ఇటీవల రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి ఫెన్సింగ్ పోటీలలో వరుస విజయాలు సాధించిన అక్షర శ్రీ ప్రతిష్ఠాత్మకమైన స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ట్రైనింగ్ సెంటర్‌లో శిక్షణకు ఎంపిక కావడం పట్ల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్షర శ్రీ మరిన్ని విజయాలు సాధించి అంతర్జాతీయ స్థాయిలో దేశానికి, రాష్ట్రానికి కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే పరిగి ప్రాంతం నుంచి మరింత మంది క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో రాణించేలా కృషి చేయాలని సూచించారు. అక్షర శ్రీ సాధించిన విజయం యువతకు ఆదర్శంగా నిలుస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్ శివనోళ్ళ భాస్కర్, సందీప్, బలాల తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంఘాల పోరాటానికి ఫలితం..







- నర్సిములు భూమి వివాదంపై ఎస్పీ జోక్యం
- ఎస్పీ హామీలతో ముట్టడి వాయిదా
- దళిత రైతు భూమి వివాదంపై చర్యలకు హామీ
- ఎస్సైపై విచారణ, భూమి సర్వే, కేసు రద్దుపై స్పష్టత

**పరిగి, ఆగస్టు 14 (ప్రజాజ్యోతి):** పూడూర్ మండలం సోమన్‌గుర్తి గ్రామానికి చెందిన దళిత రైతు జైదుపల్లి నర్సిములు భూమి వివాదంలో న్యాయం చేయాలని, చన్‌గోముల్ ఎస్సై భరత్ కుమార్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు చేపట్టిన ఉద్యమానికి జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా స్పందించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ప్రజా సంఘాల నాయకులను చర్చలకు ఆహ్వానించి వారి అభ్యర్థనలు, ఫిర్యాదులను వినిపించారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం. వెంకటయ్య, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య, టీఎస్ఎంహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ వాహబ్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ హక్కుల పోరాట సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్తూరు చంద్రయ్యతో పాటు పలువురు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. సమావేశంలో నాయకులు దళిత రైతు జైదుపల్లి నర్సిములు ఎదుర్కొంటున్న సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. తన భూమిపై ఆక్రమణ జరుగుతోందని బాధితుడు ఫిర్యాదు చేసినప్పటికీ, అతనిపైనే తిరిగి కేసు నమోదు చేయడం, భూమి హద్దులను నిర్ధారించేందుకు ఇప్పటివరకు అధికారిక సర్వే నిర్వహించకపోవడం, అలాగే ఎస్సై భరత్ కుమార్ రెడ్డిపై వచ్చిన ఆరోపణలపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వంటి అంశాలను వివరించారు.

ఈ సందర్భంగా ఎస్సై భరత్ కుమార్ రెడ్డిపై వచ్చిన ఆరోపణలపై ఇప్పటికే విచారణ కొనసాగుతోందని, పూర్తి స్థాయిలో దర్యాప్తు నిర్వహించి ఆరోపణలు నిజమని తేలితే శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తప్పకుండా తీసుకుంటామని ఎస్పీ హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.

అదేవిధంగా, జైదుపల్లి నర్సిములు భూమికి సంబంధించి అధికారిక సర్వేను తక్షణమే పూర్తి చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. సర్వేలో భూమి ఆక్రమణకు గురైనట్లు తేలితే ఏస్ ట్రైర్స్ కంపెనీపై చట్టప్రకారం కేసు నమోదు చేస్తామని అన్నారు. అలాగే బాధితుడి భూమిలో ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రీకాస్ట్ ఫెన్సింగ్‌ను తొలగిస్తామని స్పష్టం చేశారు.


దళిత రైతు జైదుపల్లి నర్సిములుపై నమోదు చేసిన తప్పుడు కేసును రద్దు చేస్తామని ఎస్పీ హామీ ఇచ్చినట్లు ప్రజా సంఘాల నాయకులు వెల్లడించారు. ప్రజా సంఘాలు సమర్పించిన మెమోరాండంలో ప్రస్తావించిన ఇతర అంశాలపై కూడా తగిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ పేర్కొన్నట్లు తెలిపారు.


జిల్లా ఎస్పీ స్వయంగా చర్చలకు పిలిచి ప్రధాన డిమాండ్లపై స్పష్టమైన హామీలు ఇవ్వడంతో ఆగస్టు 17న నిర్వహించాల్సిన జిల్లా ఎస్పీ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు ప్రజా సంఘాల నాయకులు ప్రకటించారు. అయితే ఇది ఉద్యమ విరమణ కాదని, ఎస్పీ ఇచ్చిన హామీల అమలుకు అవకాశం కల్పించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశారు.


ఎస్పీ ఇచ్చిన హామీలు అమలుకాకపోతే భవిష్యత్తులో మరింత ఉధృతంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని నాయకులు తెలిపారు. ఎస్సైపై విచారణ పూర్తి చేసి చర్యలు తీసుకోవడం, నర్సిములుపై కేసు రద్దు చేయడం, భూమి సర్వే పూర్తి చేసి ఆక్రమణ నిర్ధారణ అయితే ఏస్ ట్రైర్స్ కంపెనీపై కేసు నమోదు చేయడం, ఫెన్సింగ్ తొలగించడం వంటి హామీలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.

దళిత రైతు జైదుపల్లి నర్సిములుకు పూర్తి స్థాయిలో న్యాయం జరిగే వరకు బాధితుడి పక్షాన ప్రజా సంఘాల పోరాటం నిరంతరంగా కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు.

# శ్రీ విశ్వకర్మ సేవా సంఘం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం, మాజీ కార్పొరేటర్ ముద్దం







**బోయిన్‌పల్లి, ఆగస్టు 14 (ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్‌పల్లి, హస్మత్‌పేట్ పరిసర ప్రాంతాల విశ్వకర్మ సోదరుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ విశ్వకర్మ పంచదాయి సేవా సంఘం ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ మాట్లాడుతూ.. విశ్వకర్మ సమాజ ఐక్యత, అభివృద్ధి, సంక్షేమం కోసం సేవా సంఘం మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో ముందుకు సాగుతూ విద్య, ఉపాధి, సామాజిక రంగాల్లో అభివృద్ధి సాధించాలని పిలుపునిచ్చారు. సంఘం ఏర్పాటు చేసిన నిర్వాహకులకు వారు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్‌లను ఘనంగా సన్మానించారు.

కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు తరణి శ్రీశైలం, వైస్ ప్రెసిడెంట్లు కూచంగారి మనోచారి, సుజాత, పిడిచెట్టి పండరి, కూకట్‌పల్లి నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షుడు సయ్యద్ ఇజాజ్, డివిజన్ అధ్యక్షుడు ఇర్ఫాన్, సెక్రటరీ హరినాథ్, కర్రె జంగయ్య, మక్కాల నర్సింగ్‌రావుతో పాటు సీనియర్ నాయకులు, కార్యకర్తలు, విశ్వకర్మ సమాజ ప్రతినిధులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ అథారిటీ ట్రైనింగ్ సెంటర్‌కు ఎంపికైన అక్షర శ్రీకి ఘన సన్మానం

**– అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించిన పరిగి బీఆర్ఎస్ నాయకులు**





**పరిగి, ఆగస్టు 14 (ప్రజాజ్యోతి) :** కుల్కచర్ల మండలం చెల్లాపూర్ గ్రామానికి చెందిన, ప్రస్తుతం పరిగి పట్టణంలోని బాలాజీ నగర్‌లో నివాసం ఉంటున్న విశ్వనాథ్ గౌడ్--విద్య దంపతుల కుమార్తె అక్షర శ్రీ ఫెన్సింగ్ క్రీడలో ప్రతిభ కనబర్చి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎస్ఏఐ) ట్రైనింగ్ సెంటర్‌కు ఎంపిక కావడంతో పరిగి పట్టణ బీఆర్ఎస్ నాయకులు ఆమెను ఘనంగా సన్మానించారు.

ఇటీవల రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి ఫెన్సింగ్ పోటీలలో వరుస విజయాలు సాధించిన అక్షర శ్రీ ప్రతిష్ఠాత్మకమైన స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ట్రైనింగ్ సెంటర్‌లో శిక్షణకు ఎంపిక కావడం పట్ల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్షర శ్రీ మరిన్ని విజయాలు సాధించి అంతర్జాతీయ స్థాయిలో దేశానికి, రాష్ట్రానికి కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే పరిగి ప్రాంతం నుంచి మరింత మంది క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో రాణించేలా కృషి చేయాలని సూచించారు. అక్షర శ్రీ సాధించిన విజయం యువతకు ఆదర్శంగా నిలుస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్ శివనోళ్ళ భాస్కర్, సందీప్, బలాల తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ తాండూరు మండల నూతన కమిటి ఏర్పాటు

**– అధ్యక్షుడిగా మేకల అనిల్ మాదిగ ఏకగ్రీవం**
**– వచ్చే నెల 9న చలో వరంగల్‌ను విజయవంతం చేద్దాం**



**తాండూరు ఆగస్టు 14 ప్రజా జ్యోతి :** ఎమ్మార్పీఎస్ నాయకత్వంలో మాదిగలు ఆర్థికంగా రాజకీయంగా బలోపేతం చేసేలా ప్రోత్సహిస్తూ పోరాటాలు చేస్తామని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి గట్టగల్ల ప్రశాంత్ మాదిగ, జిల్లా మాజీ అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ సమక్షంలో శుక్రవారం రోజు పట్టణంలోని సమద్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన ఎమ్మార్పీఎస్ సమీక్ష సమావేశంలో ఎమ్మార్పీఎస్ తాండూరు మండల అధ్యక్షుడుగా మేకల అనిల్ మాదిగను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ నాయకత్వంలో అందరూ సమిష్టిగా పనిచేసి ముందుకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అదేవిధంగా వచ్చే నెల 9న చేపట్టిన చలో వరంగల్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు భారీ ఎత్తున కార్యకర్తలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు జిన్ గుర్తి నర్సింలు, అంబేద్కర్ సంఘం జిల్లా కన్వీనర్ బుడగజంగం వెంకటేష్ , అధికార ప్రతినిధి లంబడి మహేందర్ మాదిగ, ప్రధాన కార్యదర్శిలు స్పార్క్ అశోక్ మాదిగ, ఎం పరుశురాం మాదిగ, ఉప అధ్యక్షుడిలు సిర్ర హనుమంత్ మాదిగ, మెతరీ బాలేషు మాదిగ, కె.వెంకట్ మాదిగ, కోశాధికారి ఎర్ర బాలరాజు మాదిగ, కార్యదర్శిలు ఆమని ఉషనప్ప మాదిగ, పుర్రె రాజు మాదిగ, చెందు మాదిగ, సహాయ కార్యదర్శిలు మంతటి రాజు మాదిగ, బాలు మాదిగ, తదితరులు ఉన్నారు.

## హర్ ఘర్ తిరంగా పాదయాత్ర కార్యక్రమంలో గుండె గణేష్ ముదిరాజ్




**శేరిలింగంపల్లి, ఆగస్టు 14 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మియాపూర్ డివిజన్ అధ్యక్షుడు ఆకు లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో, రంగారెడ్డి డిస్ట్రిక్ట్ కౌన్సిల్ మెంబర్ గుండె గణేష్ ముదిరాజ్. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మియాపూర్ డివిజన్‌లో భారీ పాదయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ప్రభాకర్ యాదవ్, భాస్కర్ రెడ్డి, వసంత్ కుమార్ యాదవ్, ఆర్ నాగేశ్వర్ గౌడ్, కే మనోహర్, కే రాఘవేంద్రరావు, రాజశేఖర్, జిల్లా నాయకులు అనిల్ గౌడ్, విజేందర్ సింగ్, కుమారస్వామి, రత్నకుమార్, శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు ఆకుల మహేష్ ముదిరాజ్, కోటేశ్వరరావు, రాజేష్ గౌడ్, శ్రీను, రాము కార్యకర్తలు, యువ నాయకులు, దేశభక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తి భావాన్ని చాటాలని ప్రజలకు పిలుపునిచ్చారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకుంటూ, జాతీయ జెండా గౌరవాన్ని ప్రతి ఇంటికి చేర్చుదాం -- దేశభక్తిని ప్రతి హృదయంలో నింపుదాం. అని పిలుపునిచ్చారు.

# హెచ్‌పీవీపై అవగాహన.. విద్యార్థులకు వ్యాక్సినేషన్

కొడిమ్యాల,ఆగస్ట్ 14,(ప్రజాజ్యోతి): మండలం నాచుపల్లి గ్రామంలోని పల్లెదవాఖానాలో హెచ్‌పీవీ వ్యాక్సిన్‌పై విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. హెల్త్ సూపర్‌వైజర్ వెంకట నర్సమ్మ హెచ్‌పీవీ వైరస్ వల్ల వచ్చే సమస్యలు, వ్యాక్సిన్ ప్రాధాన్యం, ఆరోగ్య పరిరక్షణలో దాని ఉపయోగాలను





విద్యార్థులకు వివరించారు. వ్యాధుల నివారణకు ముందస్తు టీకాలు ఎంతో కీలకమని సూచించారు. అనంతరం అర్హులైన విద్యార్థులకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ వేశారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం శకుంతల, ఆశా కార్యకర్తలు వర్ష, మమత,హైమావతి పాల్గొన్నారు.

## అదుపుతప్పిన గ్రానైట్ రాయి.. తృటిలో తప్పిన ముప్పు



కొడిమ్యాల,ఆగస్ట్ 14,(ప్రజాజ్యోతి): మండలం పూడూర్ గ్రామ సమీపంలోని కరీంనగర్–జగిత్యాల ప్రధాన రహదారిపై గ్రానైట్ రాయి అదుపుతప్పి పడటంతో విద్యుత్ స్తంభం ధ్వంసమైంది. గ్రానైట్ రాయి రహదారి పక్కకు పడటంతో స్తంభం విరిగిపోయి విద్యుత్ తీగలు కిందకు వేలాడాయి. దీంతో వాహనదారులు అప్రమత్తమయ్యారు. ప్రమాద సమయంలో రహదారిపై వాహనాల రాకపోకలు తక్కువగా ఉండటంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. రహదారి పక్కన రాయి శిథిలాలు, మట్టి పేరుకుపోవడంతో వాహనదారులకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. అధికారులు వెంటనే స్పందించి విరిగిన విద్యుత్ స్తంభాన్ని తొలగించి, రహదారిపై పేరుకుపోయిన శిథిలాలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

## గాంధీభవన్‌లో గంప వేణుగోపాల్‌కు ఘన సన్మానం

మెట్‌పల్లి, ఆగస్టు 14, ప్రజా జ్యోతి: పార్టీ సిద్ధాంతాలను గుండెల్లో నింపుకుని, కాంగ్రెస్ జెండాను భుజాన మోస్తూ కష్టకాలంలోనూ పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తున్న గంప వేణుగోపాల్‌ను టీపీసీసీ



సంఘటన్ సృజన్ అభియాన్ చైర్మన్‌గా నియమించిన సందర్భంగా గాంధీభవన్‌లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మెట్‌పల్లి మండలం వేంపేట్ గ్రామ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ కో–ఆర్డినేటర్ గోరుమంతుల ప్రవీణ్ కుమార్ గంప వేణుగోపాల్‌ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, కాంగ్రెస్ సిద్ధాంతాల ప్రచారానికి గంప వేణుగోపాల్ మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు మ్యాదరి శివాగ్ని, మగ్గిడి నందు, అచ్చంపేట నియోజకవర్గ యువ నాయకుడు వంగనూర్ శివకుమార్, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ కాంగ్రెస్ యువ నాయకుడు మల్లె సునీల్, ఎన్ఆర్ఐ యువ నాయకుడు సూర్య రోహన్ దత్త తదితరులు పాల్గొన్నారు.

## గౌడ యువజన సంఘం ఆర్థిక సహాయం

చొప్పదండి, ఆగస్టు 14 (ప్రజాజ్యోతి): చొప్పదండి పట్టణానికి చెందిన గౌడ కులస్తుడు బత్తిని రవి అనారోగ్యంతో మృతి



చెందారు. శుక్రవారం గౌడ యువజన సంఘం సభ్యులు వారి కుటుంబాన్ని పరామర్శించి 5 వేలు రూపాయిలు ఆర్థిక సహాయం తో పాటు ఎస్ కే పౌల్ట్రీ యజమాని బత్తిని కర్ణాకర్ ఇచ్చిన 25 కిలోల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో పుదరి మధు, బూరుగు నరేష్,బత్తిని ప్రవీణ్, బట్టు నరేష్, బత్తిని ప్రశాంత్, బత్తిని శ్రీను,రాజేందర్ లు పాల్గొన్నారు.

## కాత్యాయని ఆస్పత్రి చే ఉచిత కంటి వైద్య శిబిరం

కోనరావుపేట, ఆగస్టు.14(ప్రజాజ్యోతి): కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో కాత్యాయని ఆసుపత్రిచే ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి కంటి సమస్యలకు సంబంధించిన వైద్య సలహాలు అందించారు. అవసరమైన వారికి తదుపరి చికిత్సపై సూచనలు చేశారు. ఉచిత కంటి వైద్య శిబిరం లో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జిన్నా అనూష అనిల్ కుమార్, ఉప సర్పంచ్ వాసం పెల్లి శ్రీనివాస్, వార్డు సభ్యులు చిధ్రవేణి నరేష్, పాల్గొన్నారు.



# ఎరువుల దుకాణాలపై ఆకస్మిక దాడులు

**'ప్రజాజ్యోతి' కథనానికి స్పందన..**

**స్టాక్, బిల్లులపై క్షుణ్ణంగా తనిఖీలు**

**ఎంఆర్‌పీ కంటే అధిక ధరకు విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరిక**

ఎండపల్లి, ఆగస్ట్ 14, ప్రజాజ్యోతి: ఎరువుల కొనుగోలులో రైతుల నుంచి అదనపు వసూళ్లు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదంటూ 'ప్రజాజ్యోతి'లో వెలువడిన కథనానికి అధికారులు స్పందించారు. రైతులకు ఎరువులు నాణ్యమైనవిగా, నిర్ణీత ధరలకే అందేలా చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ఎండపల్లి మండల కేంద్రంలోని శుక్రవారం రోజున పలు ఎరువుల దుకాణాలపై తహశీల్దార్ ఎద్ల అనిల్‌కుమార్, మండల వ్యవసాయ అధికారి కమ్మల మహేష్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.

**రికార్డులు.నిల్వల పరిశీలన:** అధికారులు దుకాణాల్లో ఉన్న ఎరువుల నిల్వలను ప్రత్యక్షంగా పరిశీలించడంతో పాటు స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్స్,



పాయింట్ ఆఫ్ సేల్ పిఓఎస్ మిషన్లలో నమోదైన వివరాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.రికార్డుల్లో నమోదైన నిల్వలకు, దుకాణాల్లో భౌతికంగా ఉన్న నిల్వలకు మధ్య వ్యత్యాసం ఉందా,రైతులకు విక్రయించిన ఎరువులకు సరైన బిల్లులు జారీ చేస్తున్నారా, పి ఓ ఎస్ ద్వారా విక్రయాలు నమోదు చేస్తున్నారా ,అనే తదితర అంశాలను పరిశీలించారు. ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన ఎంఆర్‌పీ కంటే అధిక ధరలకు విక్రయించడం, రైతుల నుంచి అదనపు మొత్తాలు వసూలు చేయడం, కృత్రిమ కొరత సృష్టించడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని వ్యాపారులు ఎరువుల కొరత ఉందంటూ రైతులను ఇబ్బందులకు గురిచేయడం, నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు జరపడం సహించబోమని అధికారులు స్పష్టం చేశారు.ప్రతి రైతు ఎరువులు కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా బిల్లు లేదా రశీదు ఇవ్వాలని అధికారులు దుకాణ దారులకు స్పష్టం చేశారు.బిల్లు ఇవ్వకుండా విక్రయాలు జరపడం, రికార్డుల్లో తక్కువగా చూపించడం వంటి అక్రమాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు కూడా ఎరువులు కొనుగోలు చేసిన అనంతరం తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని సూచించారు.



ఎరువుల కొనుగోలు సమయంలో అదనపు వసూళ్లపై రైతుల నుంచి ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో అధికారులు చేపట్టిన ఆకస్మిక తనిఖీలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. 'ప్రజాజ్యోతి' కథనంతో అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టడంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే తనిఖీలు ఒక్కరోజుకే పరిమితం కాకుండా మండలంలోని అన్ని ఎరువుల దుకాణాలపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని రైతులు కోరుతున్నారు.

# నిరాధార ఫిర్యాదులు, తప్పుడు ప్రచారాన్ని ఉపేక్షించం

**అధికారులను అప్రతిష్ఠపాలు చేయాలనే ఉద్దేశంతో ఫిర్యాదు**

**ఫిర్యాదుదారుడికి లోకాయుక్త రూ.10 వేల జరిమానా**

**తప్పుడు సమాచారం వ్యాప్తి చేసే వారిపై చట్టప్రకారం చర్యలు**

**పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తీవ్ర హెచ్చరిక**

పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు–14 ప్రజా జ్యోతి: అధికారులపై నిరాధార ఆరోపణలు చేస్తూ తప్పుడు ప్రచారం చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్పష్టం చేశారు. సామాజిక కార్యకర్తగా చెప్పుకునే పెద్దపల్లి మండలం రాఘవపూర్ కు చెందిన బొబ్బిలి సత్యనారాయణ అధికారులను అనవసరంగా అప్రతిష్ఠపాలు చేసే విధంగా లోకాయుక్తలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పెద్దపల్లి రాఘవాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఏల్లమ్మ ఆలయ నిర్మాణానికి సరైన అనుమతులు లేవంటూ బొబ్బిలి సత్యనారాయణ 02.01.2023న లోకాయుక్త కు ఫిర్యాదు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ఫిర్యాదుపై సంబంధిత అధికారులు సమగ్రంగా విచారణ జరిపి, అవసరమైన వివరాలతో కూడిన నివేదికను లోకాయుక్తకు సమర్పించినట్లు



పేర్కొన్నారు. అధికారులు సమర్పించిన నివేదికను పరిశీలించిన అనంతరం, బొబ్బిలి సత్యనారాయణ దాఖలు చేసిన ఫిర్యాదు నిరాధారమైనది, వేధింపులకు ఉద్దేశించినదిగా లోకాయుక్త పేర్కొంటూ 22.12.2025న ఫిర్యాదును కొట్టివేసిందని కలెక్టర్ తెలిపారు. తప్పుడు, నిరాధార ఫిర్యాదు ద్వారా లోకాయుక్త సంస్థ సమయంతో పాటు ప్రభుత్వ అధికారుల విలువైన సమయాన్ని కూడా వృథా చేసినందుకు తెలంగాణ లోకాయుక్త చట్టంలోని సెక్షన్ 13–A కింద రూ.10,000 జరిమానా విధించినట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. లోకాయుక్త ఆదేశాల మేరకు రూ.10,000 జరిమానాను రెవెన్యూ రికవరీ చట్టం కింద బొబ్బిలి సత్యనారాయణ నుంచి వసూలు చేసి ముఖ్యమంత్రి సహాయనిధిలో జమ చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యలపై వాస్తవాధారాలతో ఫిర్యాదులు చేయడాన్ని ప్రభుత్వం స్వాగతిస్తుందని, అయితే వ్యక్తిగత ప్రయోజనాల కోసం లేదా ప్రభుత్వ అధికారులను అప్రతిష్ఠపాలు చేయాలనే ఉద్దేశంతో నిరాధార ఆరోపణలు చేయడం, తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేయడం సరికాదని జిల్లా కలెక్టర్ అన్నారు. అధికారులపై తప్పుడు వార్తలు, నిరాధార ఆరోపణలు వ్యాప్తి చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ఎవరినీ ఉపేక్షించబోమని, అలాంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.

# నర్మాల ప్రాజెక్టును సంరక్షించాలి..

## యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలి: సీపీఐ నాయకుడు చాడ వెంకటరెడ్డి

గంభీరావుపేట, ఆగస్టు 14(ప్రజాజ్యోతి ): గంభీరావుపేట,ముస్తాబాద్ మండలాలకు జీవనాడిగా ఉన్న నర్మాల ప్రాజెక్టును ప్రభుత్వం వెంటనే పునరుద్ధరించాలని సీపీఐ నాయకుడు చాడ వెంకటరెడ్డి శుక్రవారం డిమాండ్ చేశారు.నర్మాల ప్రాజెక్టు దని తెలిపారు. ప్రాజెక్టులో పేరుకుపోయిన పూడికను పూర్తిగా తొలగించి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మరమ్మతులు చేపట్టాలని కోరారు. నర్మాల ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా కూడా అభివృద్ధి చేసే అవకాశాలు ఉన్నాయని, అందుకోసం ప్రభుత్వం







1946 నుంచి 1951 మధ్య నిర్మాణం పూర్తైందని, 70 నుంచి 75 ఏళ్ల కాలంలో ప్రాజెక్టు పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ కాకతీయ పేరుతో చెరువుల పూడికతీత చేపట్టామని ప్రకటించినప్పటికీ, నర్మాల ప్రాజెక్టులో ఇప్పటికీ భారీగా పూడిక పేరుకుపోయిందని విమర్శించారు.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా పరిస్థితిలో మార్పు కనిపించడం లేదని అన్నారు. 2.2 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం ఉన్న ప్రాజెక్టు ప్రస్తుతం పూడిక కారణంగా కేవలం 1.2 టీఎంసీలకే పరిమితమైం రూ.500 కోట్లు కేటాయించి సమగ్ర అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు సంబంధిత అధికారులను కలిసి వినతిపత్రం అందజేస్తామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు 9వ ప్యాకేజీ పనులను కూడా ప్రభుత్వం తక్షణమే పూర్తి చేయాలని చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు.నర్మాల ప్రాజెక్టును కాపాడేందుకు సీపీఐ కంకణం కట్టుకుందని, ప్రాణం ఉన్నంత వరకు ఈ సమస్యపై పోరాటం కొనసాగిస్తామని చాడ వెంకటరెడ్డి స్పష్టం చేశారు.

# భూ వివాదంలో వ్యక్తిపై దాడి చేసిన ఇద్దరు నిందితులు అరెస్టు

కొనరావుపేట, ఆగస్టు.14(ప్రజాజ్యోతి): భూ వివాదం సేపద్యంలో పారతో దాడి చేసిన ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు సిఐ కె రవీందర్, ఎస్సై కె ప్రశాంత్ రెడ్డి, తెలిపారు.కోనరావుపేట మండలం వట్టిమల్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన సామల శ్రీనివాస్, అతని వదిన సామల లచ్చవ్వ, లకు గ్రామానికి చెందిన పెద్ద గొల్ల సత్తయ్యతో, బీరప్ప ఆలయం దగ్గర గల ఎనిమిది గంటల వ్యవసాయ భూమి ఆ భూమికి వెళ్లే దారి విషయంలో కొన్ని రోజులుగా వివాదం జరుగుతుంది. ఈ వివాదంపై ఈనెల 12న గ్రామంలోని కుల సంఘం ఆధ్వర్యంలో పంచాయతీ నిర్వహించగా ఇరుపక్షాల మధ్య వివాదం జరగడంతో సమస్య పరిష్కారం కాలేదు అనంతరం అదేరోజు మధ్యాహ్నం శ్రీనివాస్, మరియు లచ్చవ్వ, వివాదం గల భూమి వద్దకు వెళ్లి సత్తయ్య భూమిలో రాళ్లు హద్దుగా పెట్టారు కొద్దిసేపటికి అక్కడికి సత్తయ్య రాగా తన పొలంలో రాళ్లను పెట్టడాన్ని ప్రశ్నించడంతో వారి ఇరువూరి మధ్య గొడవ జరిగింది. ఈ క్రమంలో శ్రీనివాస్ మరియు లచ్చవ్వలు సత్తయ్య బ్రతికి ఉంటే తమ భూమి సమస్య పరిష్కారం కాదని ఎలాగైనా సత్తయ్యను చంపాలనే ఉద్దేశంతో పథకం ప్రకారం సత్తయ్యను శ్రీనివాస్ తన వెంట తెచ్చుకున్న పారతో తలపై బలంగా కొట్టడంతో సత్తయ్య తలకు రక్తస్రావం జరిగింది ఈ విషయంపై అదే రోజు రాత్రి కొనరావుపేట పోలీస్‌స్టేషన్లో కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా శ్రీనివాస్, లచ్చవ్వ,లను శుక్రవారం రోజు పోలీసులు అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. ఈ కేసు దర్యాప్తులో కృషిచేసిన ఎస్ఐ కే. ప్రశాంత్ రెడ్డిని, మరియు పోలీస్ సిబ్బందిని సిఐ,కే. రవీందర్, అభినందించారు.





# శ్రీరామ నామస్మరణతోనే దేశానికి, ధర్మానికి శ్రీరామ రక్ష

## రామాజీపేట్ సర్పంచ్ బెజ్జంకి మోహన్, ఉపసర్పంచ్ ఇద్దం సుధీర్ రెడ్డి...


రాయికల్, ఆగస్టు 14 (ప్రజా జ్యోతి): రామాజీపేట్‌లో శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి 70వ తిరునక్షత్ర మహోత్సవాల సందర్భంగా



వికాస తరంగిణి ఆధ్వర్యంలో శ్రీరామ హృదయ కలశ యాత్ర–శ్రీరామ పాదయాత్ర ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీనివాస్, వికాస తరంగిణి బాధ్యులు వేల్పుల స్వామి యాదవ్‌లు శ్రీరామ కలశం, చిన్నజీయర్ స్వామివారి చిత్రపటాన్ని సర్పంచ్ బెజ్జంకి మోహన్, ఉపసర్పంచ్ ఇద్దం సుధీర్ రెడ్డి, శ్రీరామాలయ చైర్మన్ కోల రాజు, మాజీ ఎంపీటీసీ, బీజేపీ మండల అధ్యక్షులు ఆకుల మహేష్‌లకు అందజేశారు. అనంతరం శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం నుంచి శ్రీరామాలయం వరకు "జై శ్రీరామ్" నినాదాలతో భక్తిశ్రద్ధలతో పాదయాత్ర నిర్వహించారు. శ్రీరామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరామ నామస్మరణతోనే దేశానికి, ధర్మానికి రక్షణ లభిస్తుందని, సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. లోకకల్యాణం, దేశానికి–ధర్మానికి రక్షణ, ధర్మపాలకుల పరిరక్షణ, ధర్మస్థాపన జరగాలని శ్రీరాముడిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బేతి మల్లారెడ్డి, కందుల రాజేందర్, ప్రెస్ క్లబ్, వికాస తరంగిణి బాధ్యులు గన్నవరం గంగాధర్, ఆకుల సత్యం, బొమ్మకంటి లక్ష్మీనారాయణ, జకిలేటి రాజు, మ్యాకల గంగన్న, తెనుగు ఎర్రన్న, భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో ఘనంగాతిరంగా కార్యక్రమం

వేములవాడ,ఆగస్టు,14:ప్రజాజ్యోతి. భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆధ్వర్యంలో నిర్వహించిన 'తిరంగా' కార్యక్రమం వేములవాడలో ఘనంగా జరిగింది. వేములవాడలోని గౌతమ్ మోడల్ స్కూల్లో విద్యార్థులందరికీ జాతీయ జెండాలను



పంపిణీ చేసి, జాతీయ జెండా గౌరవం, దేశభక్తి, జాతీయ సమైక్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతాపరామ కృష్ణ మాట్లాడుతూ, "దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంది. కుల, మత, జాతి భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ గర్వంగా ఎత్తిపట్టాల్సింది మన భారతదేశ జాతీయ జెండా" అని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ తెలంగాణ ప్రాంతానికి విమోచనం ఆలస్యంగా లభించడం బాధాకరమైన చారిత్రక వాస్తవమని ఆయన గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటాలని పిలుపునిచ్చారు. అంతకుముందు జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ఆధ్వర్యంలో నిర్వహించిన తిరంగా ర్యాలీలో వేములవాడ నుంచి పెద్ద సంఖ్యలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, కౌన్సిలర్,కుమ్మరి. శంకర్, కొండ్లెపు.ముత్యం, వంగల. శీను, మైలారం.శ్రీను, సిరికొండ.శ్రీనివాస్, రేగుల సంతోష్ బాబు, రేగుల.శ్రీకాంత్, మామిళ్ల. లక్ష్మీరాజ్యం, పిన్నింటి. హనుమన్లు, బిల్ల. కృష్ణహరి, గుడిసె.మనోజ్, కటకం.శ్రీనివాస్, వివేక్ రెడ్డి, డాక్టర్ వెంకన్న, నామాల. శేఖర్, పల్లెపు.లక్ష్మణ్, జగన్నాథం, శీను, సాయికృష్ణ, హరీష్,తదితరులు పాల్గొన్నారు. జాతీయ జెండా మన గర్వం – దేశభక్తి మన బాధ్యత అనే సందేశంతో కార్యక్రమం ఉత్సాహ భరిత వాతావరణంలో కొనసాగింది.

# రైతు వేదికలో రైతులకు అవగాహన సదస్సు



**ముదిగొండ ఆగస్టు 14(ప్రజా జ్యోతి)** చిరుమర్రి రైతు వేదిక లో మత్స్య సహకార సంఘ సభ్యులకు మంచి నీటి చేపల వ్యాధులు మరియు వాటి నివారణ, యాజమాన్య పద్ధతులు, వివిధ రకాల రసాయనాలు మరియు వినియోగాలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిధిగా ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ పి. స్వాయిన్( భువనేశ్వర్ శాస్త్రవేత్త) గారు చేపలలో వచ్చే వ్యాధులు ఏ విధంగా గుర్తించాలో వాటికి తాగిన సమయం లో ఏ మందులు వాడాలో, చెరువులో నీటి నాణ్యత గురించి వివరించారు. సైంటిస్ట్ డాక్టర్ సత్యనారాయణ సాహు గారు రసాయనాలు ఉపయోగించటం వల్ల నేల, నీరు పాడవ్వటమే కాకుండా వాతావరణం లో మార్పులు సంభావిస్తాయని, రసాయనాలు వినియోగించ కూడదని, గేదె పేడ, సున్నం వాడాలని చెప్పారు .విజయవాడ ప్రాంతీయ పరిశోదనా సంస్థ ఆఫీసర్ ఇంచార్జ్, సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ రమేష్ రాథోడ్ మాట్లాడుతూ చేపల చెరువుల తాయారీ లో రైతులు పాటించవలసిన పద్ధతులు, చేప పిల్లల పెంపకం గురించి వివరిస్తూ, రైతుల సందేహాలను తెలుసుకుని తగిన పరిస్కారం చూపించటం జరిగింది. చిరుమర్రి ఏఈఓ మౌనిక శాస్త్రవేత్తలు అందిస్తున్న సేవలు అందరూ ఉపయోగించుకోవాలని, ప్రభుత్వం వారి సహకారం తో రైతుల జీవనోపాది మెరుగుపర్చుకోవాలని చూచించారు. ఈ కార్యక్రమం లో సైంటిస్ట్ డాక్టర్ సనిత ససేంద్రిన్, ఆఫీస్ సిబ్బంది, మత్య సహకార సంఘం ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# పీఎం శ్రీ మడ్డపల్లి హైస్కూల్లో మాక్ పార్లమెంట్




**మధిర ప్రజా జ్యోతి** మున్సిపాలిటీ పరిధిలో పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ మడుపల్లిలో శుక్రవారం ప్రధానోపాధ్యాయులు తోట నరసింహారావు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు జి రామచంద్ర రావు శీలం శ్రీదేవి ల పర్యవేక్షణలో మాక్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులే స్పీకర్, పాలకపక్ష పార్టీ మరియు ప్రతిపక్ష పార్టీ సభ్యులుగా తమ తమ పాత్రలను సమర్థవంతంగా పోషిస్తూ మాక్ పార్లమెంటు ఆద్యంతం అద్భుతంగా నిర్వహించారు. ఈ సమావేశంలో స్పీకర్, మొదటిగా ఎడ్యుకేషన్ మినిస్టర్ మరియు ట్రాన్స్పోర్ట్ మినిస్టర్లచే ప్రమాణస్వీకారం చేయించారు. ఉపాధ్యాయులు కూడా పాల్గొని క్వశ్చన్ అవర్ ను మరింత రసవంతంగా రక్తి కట్టించారు. ఈ మాక్ పార్లమెంటులో స్పీకర్ గా ఎం. ప్రభాస్, రూలింగ్ పార్టీ ప్రధానమంత్రి మరియు ఐటీ అండ్ ఫైనాన్స్ మినిస్టర్ గా వీరమణేశ్వర్, ఎడ్యుకేషన్ మినిస్టర్గా పి. వర్షిత, హెల్త్ మినిస్టర్ గా ఎం. శ్రీజ, ఉమెన్ సేఫ్టీ మినిస్టర్గా టి. కుసుమ, ఎన్విరాన్మెంటల్ మినిస్టర్గా డి. పవిత్ర, ట్రాన్స్పోర్ట్ మినిస్టర్గా ఎం. వైష్ణవి, ఇరిగేషన్ మినిస్టర్ గా వి. వినయ్, అగ్రికల్చర్ మినిస్టర్ గా జె. ఆకాష్, డిజాస్టర్ మేనేజ్మెంట్ వై. రిషి అలాగే అపోజిషన్ పార్టీ సభ్యులుగా వై. సునయన, వి. వర్షిత, కే. ఉషారాణి, కె. వినూత్న, కే. శ్రీలక్ష్మి, ఎన్. స్రవంతి, ఎం. సౌమ్య, వై. తరుణ్ పి. వెంకట సాయి పూర్ణచంద్రరావు సి. హెచ్. రామ్ తేజ్ చక్కగా వారి వారి పాత్రలు పోషించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు బహుసా కోటేశ్వరరావు కంచ పోగు ఆదాం గ్రామ పెద్దలు పంగా శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

# టోల్ గేట్ సిగ్నల్ పని చేయక..!

– హారన్ కొట్టినందుకు ఘర్షణకు దిగిన వైనం

– ఇరు వర్గాల వారు తీవ్ర స్థాయిలో పంచాయతీ



**నేలకొండపల్లి, ఆగస్టు 14 ప్రజా జ్యోతి :** టోల్ గేట్ పంచాయతీలకు వేదిక గా మారుతుంది... సిగ్నల్ పని చేయక...జాప్యం కావటంతో వెనక ఉన్న కారు డ్రైవర్ హారన్ కొట్టినందుకు తీవ్ర స్థాయి లో పంచాయతీ జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. మండలం లోని పైనంపల్లి వద్ద ఉన్న టోల్ గేట్ వద్ద శుక్రవారం ఇరువర్గాలు బాహాబాహీ కి పాల్పడ్డారు. ఖమ్మం నుంచి కోదాడ వైపు వెళ్తున్న సమయంలో టోల్ గేట్ వద్ద సిగ్నల్ పని చేయకపోవటంతో గేట్ వద్ద వేచి ఉండాల్సి వచ్చింది. దీంతో కారు లోని యాజమానులు టోల్ గేట్ వారి తో వాగ్వివాదం కు దిగారు. అదే సమయంలో వెనక నుంచి వచ్చిన మరో కారు హారన్ ను కొడుతూ...కారు ఎంత సేపు 'ఉంటారు...ముందుకు పోనీయాలని పదే పదే హారన్ కొడుతున్నారు. ఈ నేపథ్యంలో ముందుగా ఉన్న కారు వారు వచ్చి ఎందుకు అలా హారన్ కొడుతున్నావని...నిలదీశారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య వాదన "తీవ్ర స్థాయికి చేరుకుంది. అసభ్య పదజాలంతో దూషించుకున్నారు. ఒకరి పై ఒకరు మీదకు దూసుకొస్తూ..సవాల్..ప్రతీ సవాల్ లు విసురుకున్నారు, పరిస్థితి ఉద్రిక్తతంగా మారుతున్న తరుణంలో టోల్ గేట్ సిబ్బంది వచ్చి ఇరువర్గాల కు నచ్చచెప్పటంతో పంచాయతీ ముగిసింది. టోల్ గేట్ సిబ్బంది నిర్లక్ష్యం వలన ఇలాంటి పంచాయతీలు నిత్యం జరుగుతున్నాయి. ఇప్పటికైనా జాతీయ రహదారి అథారిటీ అధికారులు తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

### ఓపెన్ హార్ట్ సర్జరీ చేసుకున్న
### ప్రజాజ్యోతి విలేకరి గాడెపల్లి వీరభద్రంను పరామర్శించిన
## బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్ రావు





**కొత్తగూడెం కలెక్టరేట్, ఆగస్టు 14,(ప్రజా జ్యోతి** పాల్వంచలో సీనియర్ జర్నలిస్ట్, ప్రజాజ్యోతి విలేకరి గాడేపల్లి వీరభద్రం ఇటీవల హైదరాబాదులో ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించుకుని పాల్వంచ కు వచ్చిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్రరావు, జిల్లా నాయకులు కిలారు నాగేశ్వరరావు, కనగాల బాలకృష్ణ, 38వ డివిజన్ కార్పొరేటర్ బత్తుల మధుచందు, వై రమణ మూర్తి నాయుడు లు ఆయనను పరామర్శించారు. శుక్రవారం టీచర్స్ కాలనీలోని వీరభద్రం నివాస గృహంలో ఆయనను శస్త్రచికిత్స విషయమై అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు, అదేవిధంగా వీరభద్రం తండ్రి కోటిలింగం హోటల్ కు వనమా కుటుంబానికి, కిలారు నాగేశ్వరరావుకు గత 50 సంవత్సరాలుగా ఉన్న పరిచయాన్ని గుర్తు చేసుకున్నారు, అనంతరం భద్రం కుటుంబ సభ్యులను అన్ని విధాలుగా ఆదుకుంటామని వనమా రాఘవేంద్రరావు, కనగాల బాలకృష్ణ, కార్పొరేటర్ బొత్తుల మధు చందు లు భరోసా ఇచ్చారు, ఈ కార్యక్రమంలో రాఘవ వెంట సంకినేని సోమేశ్వరరావు, తుంగపాటి లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు

# కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌పై స్టే ఎత్తివేయాలి

– బీఆర్ఎస్ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు



**చర్ల, ఆగస్టు 14:(ప్రజా జ్యోతి):** పేదింటి ఆడబిల్లలకు అండగా నిలిచే కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై హైకోర్టు స్టే విధించే పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్లే ఏర్పడిందని చర్ల బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు ఆరోపించారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి సెప్టెంబరు 9లోగా హైకోర్టులో బలమైన కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసి స్టే ఎత్తివేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హైకోర్టులో దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేస్తామని అడ్వొకేట్ జనరల్ హామీ ఇచ్చినప్పటికీ న్యాయస్థానం పలుమార్లు అవకాశం కల్పించినా కౌంటర్ అఫిడవిట్ సమర్పించకపోవడం ప్రభుత్వ బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని అన్నారు. పేద వర్గాలకు ఈ పథకాల ప్రయోజనాలు అందకుండా చేయాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం కోర్టు వ్యవహారాల్లో అలసత్వం ప్రదర్శిస్తోందని ఆరోపించారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు ఆర్థిక సాయంతో పాటు అదనంగా తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని అమలు చేయలేదని తాతారావు విమర్శించారు. కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం 2014 నుంచి అమలు చేసిన ఈ పథకాలు పేద కుటుంబాల్లోని ఆడబిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించాయని గుర్తుచేశారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన లక్షలాది మంది ఆడబిడ్డల వివాహాలకు ఈ పథకాలు అండగా నిలిచాయని ప్రతి ఏడాది సుమారు రూ. 1,400 కోట్ల వరకు బడ్జెట్ కేటాయించి ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న లబ్ధిదారులకు కూడా వెంటనే నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం సెప్టెంబరు 9లోగా హైకోర్టులో సమర్థవంతమైన కౌంటర్ దాఖలు చేయాలని అవసరమైతే చట్టసభల ద్వారా ఈ పథకాలకు ప్రత్యేక చట్టబద్ధత కల్పించి స్టే ఎత్తివేసేలా చర్యలు తీసుకోవాలని దొడ్డి తాతారావు కోరారు.

# ముదిగొండలో చైతన్య ఆగ్రో ఏజెన్సీస్ ప్రారంభం

– రైతులకు ఆధునిక సాగుపై అవగాహన – సదస్సుకు 100 మంది హాజరు



**ముదిగొండ ఆగస్టు 14(ప్రజా జ్యోతి )** రైతులకు నాణ్యమైన వ్యవసాయ ఉత్పాదకాలు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ముదిగొండలో చైతన్య ఆగ్రో ఏజెన్సీస్‌ను ప్రారంభించారు. పునకొల్లు నీరజ, మాజీ మేయర్ ఆధ్వర్యంలో ఏజెన్సీస్ ప్రారంభోత్సవంతో పాటు ఫర్టిలైజర్స్‌పై రైతు సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల నుంచి సుమారు 100 మంది రైతులు హాజరయ్యారు.

**నాణ్యమైన ఎరువుల వినియోగంపై అవగాహన**

రైతులు పంటలకు అవసరమైన ఎరువులను సరైన మోతాదులో వినియోగించడం, నాణ్యమైన వ్యవసాయ ఉత్పాదకాలను ఎంపిక చేసుకోవడం, నేల సారాన్ని పరిరక్షించుకోవడం, పంటల దిగుబడిని పెంచుకోవడం తదితర అంశాలపై సదస్సులో అవగాహన కల్పించారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులను పాటించడం ద్వారా సాగు ఖర్చులు తగ్గించుకుని మెరుగైన దిగుబడులు సాధించే అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు.

**రైతులకు అందుబాటులో సేవలు**

చైతన్య ఆగ్రో ఏజెన్సీస్ ద్వారా రైతులకు అవసరమైన ఎరువులు, వ్యవసాయ ఉత్పాదకాలు అందుబాటులో ఉంచడంతో పాటు పంటల సాగు, ఎరువుల వినియోగం, పంటల సంరక్షణకు సంబంధించి అవసరమైన సూచనలు అందించనున్నట్లు తెలిపారు. రైతులకు నాణ్యమైన ఉత్పత్తులు అందించడమే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రోహిణి ఆగ్రో ఏజెన్సీస్ రాంబ్రహ్మం, శ్రీ వెంకటేశ్వర కమర్షియల్ డిస్ట్రిబ్యూటర్స్ ఆర్. మనోహర్, ఉషశ్రీ నాగేశ్వరరావు, అగ్రి అసోసియేషన్ కృష్ణతులసి చౌదరి, డీలర్లు, అగ్రి ఎంప్లాయిస్, షాప్ యాజమాన్యం, వ్యవసాయ రంగ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని పెన్షన్ల దరఖాస్తు తో పాటు వృద్ధాప్య పెన్షన్‌కు అవకాశం కల్పించాలి

– అన్ని పెన్షన్లుకు ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు ఇస్తున్న డబ్బులకు రెట్టింపు ఇవ్వాలి

– బిఆర్ఎస్ ముదిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్న

– ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఆందోళన అనంతరం వినతి పత్రం అందజేత



**ముదిగొండ ఆగస్టు 14(ప్రజా జ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం కొత్త పెన్షన్లు మంజూరి కొరకు ఏడు రకాల పింఛన్ల దరఖాస్తు తో పాటు వృద్ధాప్య పెన్షన్ కు కూడా దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఉదయం ముదిగొండ బస్టాండ్ సెంటర్ నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రదర్శన మరియు అనంతరం ధర్నా నిర్వహించారు వృద్ధాప్యంతో పాటు మిగతా పెన్షన్లుకు కూడా ఇచ్చే దానికంటే రెట్టింపు ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వ హామీని నిలబెట్టుకోవాలని కార్యకర్తల నినాదాలు చేశారు ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయం తరపున జూనియర్ అసిస్టెంట్ సు హ న కు వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా మండల తాసిల్దారు రవికుమార్ కూడా హాజరై ఒంటరి మహిళ దరఖాస్తు చేసుకునే క్రమంలో విధివిధానాలు వివరించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ శ్రీ సామినేని హరిప్రసాద్ రైతు సమన్వయ సమితి మాజీ కోఆర్డినేటర్ పోట్ల వెంకటప్రసాద్ మాజి మండల అధ్యక్ష కార్యదర్శులు వాచేపల్లి లక్ష్మారెడ్డి గడ్డం వెంకట్ గౌడు సీనియర్ నాయకులు బంకా మల్లయ్య మండల సమన్వయ కమిటీ సభ్యులు బత్తుల వెంకట్రావు నాయకత్వం వహించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు మాజీ ప్రజా ప్రతినిధులు పచ్చ సీతారామయ్య కనగాల వెంకటేశ్వర్లు ఏలూరి రమేష్ మరికంటి లాలయ్య ఆనందరావు రాజు మాలోజి గోవిందు ఎండి ఖాసీం బాబు వడ్డెల్లి కిరణ్ తాటికొండ ఉపేందర్ సామినేని నాగేశ్వరరావు షేక్ ఖాజా పొనుకుల కోటేష్ యాదవ్ కోటి అనంత రాములు బంక విజయ్ బివెంకటేష్ పయ్యావుల వెంకటేశ్వరరావు కొత్తపల్లి పద్మ నాగార్జున చెరుకుపల్లి బిక్షం పడిశాల భద్రయ్య మల్లేపల్లి శంకర్ బొడ్డు రాజీవ్ ఎం సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 39 నూతన విద్యుత్ సబ్ స్టేషన్‌లు మంజూరు

– నియోజకవర్గానికి ఒకటి చొప్పున 132 బై 33 విద్యుత్ సబ్ స్టేషన్‌లు ప్రతిపాధనలు

– జిల్లాలో 3 ఈవీ చార్జింగ్ స్టేషన్‌లకు దరఖాస్తులు జిల్లా – విద్యుత్ శాఖ సూపరిండెంట్ ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాసచారీ




**నేలకొండపల్లి, ఆగస్టు 14 ప్రజా జ్యోతి :** జిల్లాలో ఎలాంటి అంతరాయలు లేకుండా నిరంతరం విద్యుత్ ను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా విద్యుత్ శాఖ ఎస్.ఈ. ఇనుగుర్తి శ్రీనివాసచారీ పేర్కోన్నారు. మండలం లోని నాచేపల్లి నూతనంగా మంజూరైన విద్యుత్ సబ్స్టేషన్ కు అవసరమైన స్థలం ను శుక్రవారం పరిశీలించారు. అనంతరం ఓ ప్రవేట్ చెరువు విద్యుత్ కేపాసిటి పెంపు కోసం చేసుకున్న దరఖాస్తు ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...జిల్లాలో వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ ను సరఫరా చేయటమే సంస్థ లక్ష్యమని పేర్కోన్నారు. అందులో భాగంగాను కొత్తగా 39 విద్యుత్ సబ్ స్టేషన్ లను మంజూరు చేసినట్లు తెలిపారు. వాటిలో ప్రస్తుతం 9 నిర్మాణ పనులు శర వేగంగా సాగుతున్నట్లు తెలిపారు. అతి కొద్ది కాలంలోనే జిల్లా కు మొత్తం 41 విద్యుత్ సబ్ స్టేషన్ లు మంజూరు చేసినట్లు తెలిపారు. వాటిలో మూడు సబస్టేషన్ లలో ఇప్పటికే విద్యుత్ సరఫరా జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా మార్చి 20 నాటికి అన్ని సబ్స్టేషన్ల నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. జిల్లాలో కొత్తగా విద్యుత్ ఈవీ చార్జింగ్ స్టేషన్ల కు దరఖాస్తులు చేసుకున్నట్లు తెలిపారు. వాటి స్థలం ను పరిశీలించి తగిన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. 132 బై 33 విద్యుత్ సబ్ స్టేషన్ లను ప్రతీ నియోజకవర్గంలో ఒకటి చొప్పున మంజూరు చేయాలని ప్రతిపాధనలు పంపినట్లు తెలిపారు. వాటిలో ఎర్రుపాలెం లో టెండర్ ప్రక్రియ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ డీఈఈ (ఆపరేషన్) చింతమళ్ల నాగేశ్వరరావు, ఏడీఈ (కమర్షియల్) నాగమల్లేశ్వరరావు, ఏడీఈ (ఆపరేషన్) వెంకట్, నేలకొండపల్లి ఏఈ గుద్దెటి రవి తదితరులు పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాల ఎన్‌పీఏ రుణ ఖాతాలను తగ్గించాలి

– బ్యాంకర్లు, స్వయం సహాయక సంఘాల సిబ్బంది సమన్వయంతో పనిచేయాలి

– స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన








**కొత్తగూడెం కలెక్టరేట్ ,ఆగస్టు 14,(ప్రజా జ్యోతి)** స్వయం సహాయక సంఘాల ఎన్ పి ఏ రుణ ఖాతాలను తగ్గించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన అన్నారు, శుక్రవారం ఐడీఓసీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాలు, బ్యాంకర్ల జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని స్వయం సహాయక సంఘాలకు సంబంధించిన బ్యాంకు రుణాలు, రుణ బకాయిలు, ఎన్‌పీఏ ఖాతాలపై మండలాలు, సంఘాల వారీగా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా డైరెక్టర్ వై.ఎన్. రెడ్డి జిల్లాలోని అన్ని బ్యాంకు శాఖల్లో స్వయం సహాయక సంఘాలకు సంబంధించిన బ్యాంకు రుణాల ఎన్‌పీఏ ఖాతాల వివరాలను అడిగి తెలుసుకున్నారు, మండలాల వారీగా, సంఘాల వారీగా ఎన్‌పీఏ పరిస్థితిని పరిశీలించి, ఎన్‌పీఏను తగ్గించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఏపీఎంలు, బ్యాంకు శాఖల నిర్వాహకులకు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన మాట్లాడుతూ, ఏపీఎంలు, బ్యాంకు శాఖల నిర్వాహకులు సమన్వయంతో పనిచేసి స్వయం సహాయక సంఘాల ఎన్‌పీఏను తగ్గించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. మండలాలు, సంఘాల వారీగా రుణ ఖాతాలను పరిశీలించి, బకాయిల వసూళ్లకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సెప్టెంబర్ నెలాఖరు నాటికి ఎన్‌పీఏను పూర్తిస్థాయిలో తగ్గించేలా ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.స్వయం సహాయక సంఘాలు తీసుకున్న బ్యాంకు రుణాలను సకాలంలో చెల్లించేలా సంఘాల సభ్యులకు అవగాహన కల్పించాలని, రుణాల చెల్లింపులను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. రుణ బకాయిలు ఉన్న సంఘాలను గుర్తించి, ఆయా సంఘాల ప్రతినిధులతో ప్రత్యేకంగా మాట్లాడి రుణాల చెల్లింపునకు కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. అవసరమైన చోట బ్యాంకర్లు, ఏపీఎంలు కలిసి సంఘాల సభ్యులకు రుణ చెల్లింపుల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని సూచించారు.స్వయం సహాయక సంఘాల ఆర్థిక స్థిరత్వాన్ని బలోపేతం చేయడంలో బ్యాంకు రుణాల సకాలంలో చెల్లింపు కీలకమని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. సంఘాలు రుణాలను సక్రమంగా వినియోగించుకొని, నిర్ణీత కాల వ్యవధిలో వాయిదాలను చెల్లించేలా ప్రోత్సహించాలని అన్నారు. ఎన్‌పీఏ తగ్గింపుతో పాటు భవిష్యత్తులో స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు రుణాలు సులభంగా అందేలా నమ్మకాన్ని పెంపొందించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు.బ్యాంకర్లు, స్వయం సహాయక సంఘాల సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేసి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని, ప్రతి మండలంలో ఎన్‌పీఏ తగ్గింపుపై నిరంతరం సమీక్ష నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎల్‌డీఎం రామిరెడ్డి, పీఎం (బీఎల్) వీరమల్లు, పీఈ (బీఎల్) వెంకట్, అదనపు డీఆర్‌డీఓ నీలేష్, డీపీఎంలు, ఏపీఎం (బీఎల్), అన్ని బ్యాంకుల బ్రాంచ్ మేనేజర్లు, ఏపీఎంలు, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోనే ఆత్మగౌరవం, గుర్తింపు

మొదటిపేజీ తరువాయి..

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, మరోవైపు ఇందిరాగాంధీ, పీవీ నరసింహారావు, జ్యోతిబా ఫూలే విగ్రహాలను ఆవిష్కరించుకోవడం గర్వకారణమని రేవంత్ పేర్కొన్నారు. నెక్లెస్ రోడ్ చౌరస్తా ఇప్పుడు అద్భుతంగా మారిందని చెప్పారు. ఇంతకాలం తర్వాత కూడా ఫూలేను ఆదర్శ పురుషుడిగా గుర్తిస్తున్నామంటే ఆయన ఆలోచనల గొప్పతనం అర్థమవుతోందని సీఎం అన్నారు. తమ ప్రభుత్వం జ్యోతిబా ఫూలే ఆలోచనలను కొనసాగిస్తోందని తెలిపారు. కుల నిర్మూలన, సామాజిక చైతన్యం సాధించాలంటే అందరూ కలిసి చదువుకోవడం, జీవించడం అవసరమన్నారు. అందుకే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను తీసుకొస్తున్నామని చెప్పారు. విద్యా వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేస్తున్నామని, నర్సరీ నుంచి విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్‌తో పాటు అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. వారి స్ఫూర్తితో విద్యలో రాణించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను పారదర్శకంగా అమలు చేస్తామని, ముందుగానే నిధులు అందించే విధానాన్ని తీసుకొస్తున్నామని చెప్పారు.ఫీజులు చెల్లించలేదనే కారణంతో విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఏ కళాశాలా అడ్డుకోలేని విధంగా చర్యలు చేపడుతున్నామని రేవంత్ అన్నారు. సర్టిఫికెట్ ఒక్కటే ఉద్యోగానికి సరిపోదని ఆయన స్పష్టం చేశారు. నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యతో పాటు నైపుణ్యాలను నేర్పించాల్సిన అవసరం ఉందన్నారు. స్కిల్స్ ఉంటేనే ఉపాధి అవకాశాలు పెరుగుతాయని చెప్పారు. జర్మనీ, జపాన్ వంటి దేశాల్లో నర్సింగ్ రంగంలో మంచి ఉద్యోగావకాశాలు ఉన్నాయని, విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలు పెంచుకోవాలని సూచించారు. 2024లో టాటా సంస్థతో కలిసి 119 నియోజకవర్గాల్లో ఏటీసీలను ఏర్పాటు చేశామని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆయా కేంద్రాల్లో చేరిన విద్యార్థులకు నెలకు రూ.2 వేల స్టైఫండ్ ఇస్తున్నామని చెప్పారు. విద్యతో పాటు సాంకేతిక నైపుణ్యాలను అందిస్తున్నామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పోటీ ప్రపంచంలో విద్యార్థులు రాణించాలంటే కేవలం మార్కులు, డిగ్రీలు సరిపోవని, నైపుణ్యాలూ అవసరమని అన్నారు. గ్రూప్-1 నియామకాల్లో బీసీలకు పెద్ద సంఖ్యలో అవకాశాలు లభించాయని తెలిపారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని వెల్లడించారు. క్రీడల్లో ప్రతిభ చూపి పతకాలు సాధించిన వారికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తున్నామని చెప్పారు. సిరాజ్, నిఖజ్, దీప్తి వంటి క్రీడాకారులకు ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు గురించి ఎంత బాధ్యతగా ఆలోచిస్తారో, తానూ అంతే బాధ్యతగా ఆలోచిస్తానని రేవంత్‌రెడ్డి అన్నారు. క్రీడల్లో రాణించి పతకాలు తీసుకొస్తే నగదు నజరానాలతో పాటు ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత తనదేనని చెప్పారు. సామాజిక చైతన్యంతో తమ ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటోందని సీఎం తెలిపారు. మాదిగలు దశాబ్దాలుగా పోరాడుతున్న ఎస్సీ వర్గీకరణ సమస్యను పరిష్కరించామని చెప్పారు. దేశంలో బీసీ జనగణన చేపట్టడానికి ఎవరూ ధైర్యం చేయలేదని, బ్రిటిష్ పాలన తర్వాత తొలిసారిగా బీసీల లెక్క తేల్చామని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఏడాదిలోనే కులగణన పూర్తి చేశామని తెలిపారు. కులగణనలో కొందరు మాజీ ముఖ్యమంత్రులు, మాజీ మంత్రులు పాల్గొనకుండా వ్యతిరేకించారని ఆరోపించారు. బలహీన వర్గాలకు ఉద్యోగాలు, అవకాశాలు కల్పించాలంటే వారి జనాభా లెక్కలు తెలియాలని, అందుకే కులగణన చేపట్టామని సీఎం వివరించారు. ప్రతి సమస్యను పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వం ప్రజలను గొర్రెలు, బర్రెలు పెంచుకోవాలని, చెప్పులు కుట్టుకోవాలని, చేపలు పట్టుకోవాలని చెప్పిందని రేవంత్‌రెడ్డి విమర్శించారు. బీసీలు చదువుకుని ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు, మంత్రులు, ఎమ్మెల్యేలు కావద్దా? అని ప్రశ్నించారు. 'చదువు ఒక్కటే తలరాతలను మారుస్తుంది. చదువు ఒక్కటే పరిష్కారం.. అదే మార్గం' అని సీఎం అన్నారు. తెలంగాణను ప్రపంచ పటంలో నిలపడానికి విద్యే మార్గమని పేర్కొన్నారు. జ్యోతిబా ఫూలే స్ఫూర్తితో విద్యార్థులు భవిష్యత్తులో చట్టసభల్లోకి రావాలని, డాక్టర్లు, ఇంజినీర్లు కావాలని ఆకాంక్షించారు. నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించే బాధ్యత తనదేనన్నారు. 'మీ బంగారు భవిష్యత్తు కోసం రోజుకు 18 గంటలు పనిచేస్తా. ఇంత మంచి అవకాశం మళ్లీ రాదు. ఈ ప్రభుత్వాన్ని కొనసాగించాలని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. అందుకే ప్రజాపాలనలో మహాత్మా జ్యోతిబా ఫులే విధానాలను కొనసాగిస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అన్ని వర్గాలు ఒకే చోట చదువు, జీవించడం ద్వారా కులవ్యవస్థ నిర్మూలన సాధ్యమవుతుందన్నారు. ఏటా రూ.2,400 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను ముందే జమ చేస్తున్నాం. ఈ ఏడాది నుంచే దీన్ని అమల్లోకి తెచ్చాం. కళాశాలల్లో ప్రవేశాలు పొందాక ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేస్తే నెల రోజుల్లో ఫీజు జమ అవుతుందన్నారు.





# గోదావరి పుష్కర పనుల్లో అలసత్వం తగదు

హైదరాబాద్,ఆగస్టు14(ప్రజాజ్యోతి): 'గోదావరి పుష్కరాలు-2027' నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని, ఎట్టి పరిస్థితుల్లోనూ సెప్టెంబర్ మొదటి వారంలో పనులను ప్రారంభ మయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశించారు. ఆ మేరకు టెండర్ ప్రక్రియను ఆగస్టు చివరి నాటికి పూర్తి చేయాలని స్పష్టం చేశారు. డా.బీ.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ఆయన అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన 'గోదావరి పుష్కరాలు 2027' కేబినేట్ సబ్ కమిటీ సమావేశంలో మంత్రులు కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా...కమిటీ సభ్యులు శాఖలవారీగా సన్నద్ధత, ఏర్పాట్ల పురోగతిని ప్రత్యేకంగా సమీక్షించి అధికారులకు దిశానిర్దేశర చేశారు. అనంతరం కేబినేట్ సబ్ కమిటీ ఛైర్మన్ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... గోదావరి పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.వేయి కోట్లు కేటాయించిందన్నారు. భక్తుల రద్దీ అధికంగా ఉండే టైర్-1 ప్రాంతాలకు ప్రత్యేకంగా స్పెషల్ ఆఫీసర్లను నియమించాలని ఆదేశించారు. అలాగే ముఖ్యమైన ప్రాంతాల్లో... ప్రత్యేకంగా కమాండ్ కంట్రోల్ సెంటర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. నిర్దేశిత గడువులోగా పనులు పూర్తయ్యేలా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు తీసుకోవాలని స్పష్టం చేశారు. అలా అని... నాణ్యతలో రాజీ పడొద్దని, పనుల పురోగతిని పర్యవేక్షించేందుకు సంబంధిత అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించాలని స్పష్టం చేశారు. వర్క్ ప్రోగ్రెస్ ను రోజువారీగా తెలుసుకునేలా ప్రత్యేక డ్యాష్‌బోర్డును అందుబాటులోకి తేవాలని దేవాదాయ శాఖ అధికారులకు సూచించారు. అన్ని శాఖలు సమష్ఠిగా పని చేస్తేనే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పుష్కరాలు విజయవంతం అవుతాయన్నారు. శాఖల మధ్య సమన్వయం లోపం తలెత్తకుండా సంబంధిత ఉన్నతాధికారులు ప్రత్యేకంగా చొరవ తీసుకోవాలన్నారు.



పుష్కరాలకు వచ్చే భక్తులకు రవాణా పరంగా ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రతి రోడ్డును అనుసంధానించాలన్నారు. ఎక్కడైనా రోడ్ల కనెక్టివిటీ మిస్ అయితే వెంటనే గుర్తించి, లోకల్ ఫండ్స్ నుంచి పనులు చేపట్టాలన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర జిల్లా ఉన్నతాధికారులు, పండితులను పుష్కర ఏర్పాట్లలో తప్పనిసరిగా భాగస్వామ్యం చేయాలన్నారు. భక్తులకు సేవలు అందించేందుకు ముందుకొచ్చే స్వచ్ఛంద, ప్రైవేట్ సంస్థలను ముందుగానే గుర్తించాలని మంత్రి శ్రీధర్ బాబు సూచించారు. కేబినేట్ సబ్ కమిటీ సభ్యుల సలహాలు, సూచనలను తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకుని... అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. పుష్కర ఏర్పాట్లలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.


















# ఇన్వెస్ట్ తెలంగాణ

మొదటిపేజీ తరువాయి..

వివరాలను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరోమంత్రి అడ్లూరి లక్ష్మణ్‌తో కలసి మీడియాకు వివరించారు. ఎంపి రఘురామిరెడ్డి కూడా మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ముఖ్యంగా హైదరాబాద్, గ్రేటర్ పరిధిలోని సిటిజన్స్ అర్బన్ రీస్ట్రక్చరింగ్ అండ్ ఎకానమీ ప్రాజెక్ట్ పరిధిలో నిర్మించతలపెట్టిన ఇందిరమ్మ ఇళ్లకు భూకేటాయింపులు చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అర్హులైన పేద, మధ్యతరగతి వర్గాలకు సొంతింటి కలను నెరవేర్చేందుకు స్థలాల కేటాయింపు పక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించింది. ఇకపోతే గ్లోబల్ సదస్సు నిర్వహణకు ప్రత్యేక కమిటీలను కేబినెట్ ఏర్పాటు చేయనుంది. గత ఏడాది కంటే ఘనంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఈసారి 'ఇన్వెస్ట్ తెలంగాణ' థీమ్‌తో ఈ సదస్సు నిర్వహించనుంది. ఫ్యూచర్ సిటీ ప్లాన్‌ను ప్రజలకు వివరించనుంది. తెలంగాణలో డిఫెన్స్, ఏరో స్పేస్, ఫార్మాతో పాటు వివిధ రంగాల్లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ప్రపంచానికి చాటిచెప్పేలా సదస్సు నిర్వహించనుంది. వివిధ రంగాల్లో తెలంగాణ స్టార్టప్, పరిశ్రమలు సాధించిన విజయాలు.. వివిధ రంగాల కొత్త ఆవిష్కరణల ప్రదర్శన ఏర్పాటు చేయాలని ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర సచివాలయంలో మూడు గంటలపాటు జరిగిన ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. గత ఏడాది కంటే ఘనంగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0 నిర్వహించాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించారు. స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. క్యూర్ పరిధిలోని ఆటోలను ఈవీలుగా మార్చేందుకు ప్రత్యేక పథకం అమలు చేయనున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయించినట్లు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. దీనికి సంబంధించి అన్ని జిల్లాల్లో ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. గతంలో రాష్ట్రంలో 2.81కోట్ల మంది రేషన్‌కార్డు లబ్దిదారులుండగా.. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొత్తగా 62 లక్షల రేషన్ కార్డులను జారీ చేసిందని తెలిపారు. దీంతో ఆ సంఖ్య 3.42 కోట్లకు చేరిందన్నారు. ఈ ఏడాది డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో గ్లోబల్ సమ్మిట్ నిర్వహించాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో సబ్ కమిటీతో పాటు సదస్సు నిర్వహణకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలని మంత్రివర్గం నిర్ణయించినట్లు చెప్పారు. గత ఏడాది తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌ను ఆవిష్కరించినట్లే.. ఈసారి 'ఇన్వెస్ట్ తెలంగాణ' థీమ్‌తో సదస్సు నిర్వహణకు ఆమోదం తెలిపిందన్నారు. ఈ సందర్భంగా ఫ్యూచర్ సిటీ ప్లాన్ ఆవిష్కరించన్నట్లు చెప్పారు. ప్రధానంగా రాష్ట్రంలో డిఫెన్స్, ఏరో స్పేస్, ఫార్మా రంగాల్లో పరిశ్రమలు, పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాలను ప్రపంచానికి చాటిచెప్పేలా ఈసారి సదస్సు జరుగుతుందన్నారు. వివిధ రంగాల్లో ఇప్పటికే తెలంగాణ స్టార్టప్‌లు, పరిశ్రమలు సాధించిన విజయాలు.. వివిధ రంగాల కొత్త ఆవిష్కరణలకు సంబంధించి ఎగ్జిబిషన్, స్టాళ్లను ఏర్పాటు చేయాలని క్యాబినెట్ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి చెప్పారు. వానాకాలం పంటకు సంబంధించి ఏడు రకాల సన్న ధాన్యం సాగును ప్రోత్సహించి, వాటి సాగును పెంచేందుకు రైతులకు అవగాహన కల్పించాలని క్యాబినెట్ నిర్ణయించింది. రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీ భవనాలు, రైతు వేదికల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ ఏడాది నుంచి ఈ ఏడు రకాల సన్నాలకే రూ.500 బోనస్ చెల్లించాలని మంత్రివర్గం తీర్మానించింది. రాష్ట్రంలోని ఐటీఐలు, ఏటీసీలు, పాలిటెక్నిక్ కాలేజీలను యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురావడానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ప్రస్తుతం ఐటీఐలు, ఏటీసీలు, పాలిటెక్నిక్ కళాశాలలు సాంకేతిక విద్యా శాఖ పరిధిలో ఉన్నాయి. వీటిని తెలంగాణ ఎడ్యుకేషన్ యాక్ట్ నుంచి తొలగించి యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలో చేర్చేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఆదిలాబాద్, నిర్మల్, ముథోల్, బోథ్, సిర్పూర్, గజ్వేల్, దుబ్బాక నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి క్యాబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్రంలో తొలివిడతగా 113 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూల్ కాంప్లెక్స్‌లు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈరోజు కొత్తగా ఆమోదించిన 7 స్కూళ్లతో కలిపి ఇప్పటివరకు 86 స్కూల్ కాంప్లెక్స్‌లకు అనుమతులు మంజూరయ్యాయి. మిగిలిన నియోజక వర్గాల్లోనూ వీలైనంత త్వరగా స్థల సేకరణ చేసి నిర్మాణాలు చేపట్టాలని మంత్రివర్గం నిర్ణయించింది. కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్) పరిధిలో కాలుష్యాన్ని నియంత్రించి హైదరాబాద్‌ను గ్రీన్ సిటీగా మార్చేందుకు రాష్ట్ర మంత్రివర్గం మరో కీలక నిర్ణయం తీసుకుంది. క్యూర్ పరిధిలో నగరంలో ప్రస్తుతం 18,766 పెట్రోల్, డీజిల్ ఆటోలున్నాయి. వీటిని విద్యుత్తు వాహనాలుగా మార్చేందుకు రూ.200 కోట్లతో ప్రత్యేక పథకం అమలుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ పథకం కింద అర్హులైన ఆటో డ్రైవర్లకు ఒక్కో వాహనానికి గరిష్ఠంగా రూ.1.50లక్షల సబ్సిడీ అందించాలని క్యాబినెట్ నిర్ణయించింది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967